VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

701079

Dep of n and
Public Relation, Hyd A. P.

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 203

విశాలాంధ్ర

సంపుటి 11] విజయవాడ • 10 జనవరి 1962 బుధవారం • [సంచిక 276

అరెస్టయిన కర్షకసంఘ వలంటీర్ల విడుదల, కేసుల ఉపసంహరణ

తిరువనంతపురం, జనవరి 9

కేరళ కర్షకసంఘ సత్యాగ్రహ సందర్భంలో అరెస్టయిన వలంటీర్లందరినీ విడుదల చేస్తూ కేరళ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. వారిపై ఉన్న కేసులను కూడా ఉపసంహరించింది.

మీకిష్టమైన నూనెలోనానబెట్టుడు
కాష్మీర్-కుసుమం
కేశములను పెరిగించును అకాలనెరసువారించును.
చరుమ ఉపద్రవములకు
సౌంటలక్స్
మలామ్
చరుమ అపాయములకు
“క్లోరిడ్” శ్రేష్టమైన ఊదువత్తులు సువాసనలు ఉపయోగించుట శ్రేష్టము
సంజక గూడు పండ్లపొడి & అపూర్వ ఔషధములు ••
సోల్ ఏజంట్లు: యునైటెడ్ ట్రేడర్స్, మద్రాసు. [హైదరాబాద్, విజయవాడ]
మా స్టాకిస్టులుగా వుండుటకు మీకిష్టమేనా

“నా హత్యకై కుట్రచేసింది డచ్చి సామ్రాజ్యవాదుల ఏజంట్లే”

పత్రికాగోష్ఠిలో ఇండొనీషియా అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో వెల్లడి

ఈ కుట్ర సందర్భంలో మకస్సార్‌లో కొంతమంది అరెస్టు

జకార్తా, జనవరి 9

తనపై నిన్నజరిగిన హత్యా నేరానికి డచ్చి సామ్రాజ్యవాదుల ఏజంట్లే కారణమని ఇండొనీషియా అధ్యక్షుడు సోకర్నో నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తు పూర్తికాగానే పూర్తి వివరాలు ప్రకటిస్తానని కూడా ఆయన తెలియ జేశారు.

“ఈ చర్య డచ్చిఏజంటులు జరిపినదే అన్న భోగట్టా, రక్షకోద్యోగులు జరిపిన తనిఖీ ఫలితంగా లభించింది. దర్యాప్తు పూర్తికాగానే సంపూర్ణమైన ప్రకటన వెలువడుతుంది” అని ఆయన అన్నారు.

సోకర్నోపై జరిగిన ఈ హత్యా ప్రయత్నం సందర్భంలో మకస్సార్‌లో కొంతమంది అరెస్టు అయారు.

పశ్చిమ ఇరియన్ విముక్తి పోరాటానికి ప్రజలనుఉత్తేజితులనుచేస్తూ సెలిబెస్ దీవిలో జరిపినతన పర్యటనను ముగించుకొని సోకర్నో ఈ వేళ జకార్తా తిరిగి వచ్చారు.

ఇండొనీషియా సైన్యానికి ఉత్తరువులు

ఏ క్షణంలోనైనా రంగంలోకి దిగే సూచన

జకార్తా, జనవరి 8

డచ్చివారి ఆక్రమణలోనున్న పశ్చిమ ఇరియన్‌చుట్టూ ఉన్న దీవుల్లోని సైన్యం ఏ క్షణంలోనైనా రంగంలోకి దిగడానికి సిద్ధంగా ఉండాలని ఇండొనీషియా ప్రభుత్వం ఉత్తరువులు పంపినట్లు జకార్తా రేడియో నేడు తెలియ జేసింది

పడాంగ్‌లోవున్న నౌకాదళాలు సముద్రం దిక్కుగా తుపాకీ కాల్పులను అభ్యాసంకోసం సాగిస్తున్నాయని కూడా రేడియో ప్రకటించింది విదేశీ ఓడలు తీరానికి 12 మైళ్ళలోపున సంచరించకూడదని హెచ్చరించారు. విదేశీ ఓడలు వాటి చిహ్నాలను స్పష్టంగా ఎగురవేయాలని, లేకపోతే కాల్పులకు గురికావలసి వస్తుందని తెలియజేశారు.

గత సంవత్సరం సెలిబస్ దీవులలో తిరుగుబాటుదారులను అణచివేసి ఖ్యాతిగడించిన బ్రిగేడియర్ జనరల్ రుక్మతో, పశ్చిమ ఇరియన్‌ను డచ్చివారినుండి లాగుకొనే సామర్థ్యం ఇండొనీషియా సైనిక బలగాలకు ఉందని ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

జనరల్ రుక్మతో పాకిస్తాన్‌లో ఇండొనీషియా రాయబారిగా ఉంటున్నారు. అధ్యక్షుడు సుకర్నో ప్రత్యేక ఉత్తర్వులపై ఆయన నిన్ననే ఇక్కడకు వచ్చారు పశ్చిమ ఇరియన్‌పై తీసుకొనబోయే సైనికచర్యలకు ఆయన ప్రధాన బాధ్యుడుగా నియమించబడవచ్చునని అనుకొంటున్నారు.

సుకర్నోపై హత్యా ప్రయత్నం విఫలం

ఇండొనీషియాఅధ్యక్షునికారుపై చేతిబాంబువిసిరిన ఫలితంగాముగ్గురిమృతి, 28 మందికి గాయాలు

జకార్తా, జనవరి 8

ఇండొనీషియా అధ్యక్షుడు సుకర్నోపై తూర్పు ఇండొనీషియాలో మకస్సార్‌వద్ద నిన్న జరిగిన హత్యాప్రయత్నం విఫలమైందని ఇండొనీషియా వార్తాసంస్థ అంటారా నేడు ప్రకటించింది సుకర్నో కారుపై విసిరిన చేతిబాంబు ప్రేలినందున ఒక శిశువుతో సహా ముగ్గురు మరణించారు. మరో 28 మంది గాయపడ్డారు

సుకర్నో క్షేమంగానే ఉన్నారు. ఒక సమావేశ స్థలానికి సుకర్నో కారులో వెడుతుండగా ఈ ఘటన జరిగింది ఒక గుర్తు తెలియని వ్యక్తి విసిరిన చేతిబాంబు కారుకు వంద గజాలవెనుక ప్రేలింది.

గాయాలుతగిలినందున ఒకశిశువుతో సహా ముగ్గురుమరణించారు గాయపడిన వారిలో 14 మంది పిల్లలు, 10 మంది పౌరులు, ముగ్గురు పోలీసులు, ఒక సైనికుడు ఉన్నారు.

పశ్చిమ ఇరియన్ విముక్తి ఉద్యమం గూర్చి ప్రసంగించడానికై సుకర్నో వెడుతూ ఉండగా ఈ హత్యా ప్రయత్నం జరిగింది. ఈ సమస్యపై ప్రజాచైతన్యాన్ని భగ్నంచేయడానికి ఈ యత్నం జరిగిందని స్థానిక సైనిక కమాండర్ అన్నారు. హత్యా ప్రయత్నం సందర్భంలో అనేకమంది వ్యక్తులు అరెస్టుఅయినట్లుకూడా అధికారులు ప్రకటించారు.

1957 లో ఒకసారి, 1960 లో ఒకసారి సుకర్నోను హత్యచేయడానికి ప్రయత్నాలు జరిగాయి. రెండుసార్లూ సుకర్నో తప్పించుకున్నారు

అష్టగ్రహ కూటమి వలన దుష్ఫలితాలు

నమ్మవలదని ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

అల్లాహాబాద్, జనవరి 8

వచ్చే నెలలో మకరరాశిలో ఏర్పడనున్న అష్టగ్రహ కూటమి ప్రభావం తనపై ఏమీ వుండబోదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ తెలియజేశారు

అల్లాహాబాద్ జిల్లాలోని ఫూల్పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల సభలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ అష్టగ్రహ కూటమివలన కలిగే నష్టాన్ని గురించి కొంతమంది జ్యోతిష్కులు చెపుతూన్న విషయాలను గురించి ప్రస్తావించి యిలా అన్నారు. “ఈ జ్యోస్యాలను గురించి ప్రజలు భయాందోళనలు పడవలసిన అవసరంలేదు వాటిని మీరు నమ్మవలదు మన భవిష్యత్తును బాగు చేయడంగాని, నాశనం చేయడంగాని ఈ గ్రహాలచేతుల్లో ఏమీలేదు మన భవిష్యత్తుకు మనమే అధినాథులం”


కాంగ్రెసు తప్ప ఏదీ మరొకపార్టీ సుస్థిరప్రభుత్వాన్ని తేవు.
నెల్లూరులో మొరార్జి
శ్రీకృష్ణపురి కాంగ్రెసు మహాసభ

కష్టజీవుల రాజ్యంకోసం కమ్యూనిస్టుపార్టీకే మీ వోటు

దర్శి నియోజకవర్గ ఎన్నికల సభలో శ్రీ బసవపున్నయ్యగారి ఉద్బోధ

(విశాలాంధ్ర విలేకరి) దర్శి, జనవరి 8

స్వతంత్రపార్టీ అభ్యర్థిని గెలిపించినా, కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించినా అది పెట్టుబడిదారుల, భూస్వాముల పరిపాలనకే దారితీస్తుంది కష్టపడే కూలి రైతులైన మీరు, మీ కష్టజీవులరాజ్యం కావాలంటే మీ వోటు కమ్యూనిస్టుపార్టీకే వేయాలని రాష్ట్రకమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీమాకినేని బసవపున్నయ్యగారు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

దర్శి నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీనుసుం కాశిరెడ్డిని బలపరుస్తూ స్థానిక కమ్యూనిస్టు పార్టీ ఏర్పరచిన పెద్ద బహిరంగసభలో శ్రీ బసవపున్నయ్యగారు మాట్లాడుతూ, స్వతంత్ర, కాంగ్రెసు పార్టీల పోటీ లాలూచీ కుస్తీ అని వ్యాఖ్యానించారు

స్వతంత్రపార్టీ రాజకీయాలను నిశితంగా విమర్శిస్తూ యిలా అన్నారు:

“1952 ఎన్నికల్లో రంగాజీ కాంగ్రెసు దుర్గంధంకొడుతుందని వేరే పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు.

1955 లో, కాంగ్రెసు దుర్గంధం కొడుతూందని అన్న రంగాజీ మళ్ళీ అది సుగంధం కొడుతూందని అందులో చేరారు

రెండేళ్ళు ఊరుకొని అది దుర్గంధం కొడుతుందని మళ్ళీ బయటకువచ్చారు

ఇప్పుడు ఈ ఎన్నికల్లో మళ్ళీ ఇటు కమ్యూనిస్టులమీద, అటు కాంగ్రెసు మీద ధ్వజం ఎత్తారు. గత ఎన్నికల అనుభవాలు ఆయన ఒకసారి గుర్తుంచుకొంటే మంచిది.

ప్రజలను మోసం చేయటానికైనా కాంగ్రెసు భూసంస్కరణలు అంటూంటే అసలు భూసంస్కరణలే వద్దట! పెట్టుబడిదారుల లాభాలకు కంట్రోళ్ళు పనికిరావట! అమెరికాతో యింకా యెక్కువగా స్నేహం చేయాలట! గోవాను విముక్తి చేయటం సరికాదట! ఇదీ రంగాపార్టీ అయిన స్వతంత్రపార్టీ రాజకీయాలు

మాజీ [illegible], మాజీ గవర్నర్లు, ఓడిపోయిన కాంగ్రెసువాళ్ళు మంత్రి పదవులు దొరకని వారు అంతా చేరారు స్వతంత్రపార్టీలో.

నూటికి 80 మందిగావున్న పేద వాళ్ళు ఈపార్టీకి ఎన్నడూ వోటు యివ్వరు.

కాంగ్రెసుపోయి, స్వతంత్రపార్టీ అధికారంలోకి రావటం అంటే గొర్రెలు తినేవాడు పోయి, బర్రెలు తినేవాడు రావటం వన్నమాట.

అదే నియోజకవర్గంలోని మారెళ్ళ గ్రామంలో జరిగిన బహిరంగసభలో మరుసటి దినం రాత్రి మాట్లాడుతూ “ఇదివరకు చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చినట్లు మళ్ళీ మీ వద్దకువచ్చి కొత్త వాగ్దానాలు చేస్తున్నారట. ఈ వాగ్దానాలను నమ్ముకపోతేమంటే మీరు ఇలాగే కూలీలుగానే వుంటారు. అసలు కమ్యూనిస్టుపార్టీ దేశంలో ఒక పెద్దపార్టీగా తయారై ప్రజలతరఫున నిలబడి పోరాడుతోంది. కాబట్టే, కాంగ్రెసుపార్టీ ఈ పాటివాగ్దానాలైనా చేస్తోంది. కమ్యూనిస్టుపార్టీయే లేకపోతే, వోటర్లను కాంగ్రెసువారు గొర్రెలతో తోలుకువెళ్ళేవారు”ని హెచ్చరించారు.

“పదిరూపాయలిస్తే మీ దరిద్రం తీరిపోదు ఒకడికి ఒక ఉద్యోగం ఇస్తే మీ జీవితం సాగిపోదు మనకు కావాల్సింది చిన్నచిన్న తిరిపాలుకానేకాదు మీకు ఇవ్వాళ్ళ కమ్యూనిస్టుపార్టీకి వోటువేస్తున్నది మీ రాజ్యానికోసం. ఆ విధంగా రైతుకూలీరాజ్యం ఏర్పడాలంటే కమ్యూనిస్టుపార్టీకి వోటిచ్చి గెల్పించ”మని విజ్ఞప్తిచేశారు.

నేపాల్ జైలులో రాజకీయఖైదీల నిరాహార దీక్ష

పాట్నా, జనవరి 9

రద్దుచేయబడిన నేపాల్ పార్లమెంటు దిగువసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ మహేంద్ర నారాయణనిధితోసహా దాదాపు యాభైమంది రాజకీయ ఖైదీలు నేపాల్‌లోని జాలేశ్వర్ జైలులో నిరాహారదీక్షను సాగించుతున్నట్లు యిక్కడికి వార్త చేరింది.

ఆ జైలులో రాజకీయ ఖైదీలను ప్రభుత్వం సరిగా చూడటంలేదని నిరసనగా ఈ దీక్షను ప్రారంభించినట్లు నేపాలీ కాంగ్రెసు మహోట్టారిశాఖ టెలిగ్రామ్‌ద్వారా ఇక్కడికి వార్తను పంపించింది.

నిరాహారదీక్షను కొనసాగించుతున్న వారిలో నేపాల్ పార్లమెంటుసభ్యుడు శ్రీ బి పి. ఉపాధ్యాయ కూడా వున్నారు.

నిరాహారదీక్షను సాగించుతున్న వారంతా నేపాలీ కాంగ్రెసువారే

త్రాగడానికి, స్నానానికి తగినంత మంచినీటిని సరఫరా చేయాలనీ, పరిశుభ్రమైన భోజనం సప్లై చేయాలనీ, చదువుకోవడానికి, వ్రాసుకోడానికి తగిన సౌకర్యాలను కలిగించాలని రాజకీయ ఖైదీలు కోరుతున్నారు.

అమెరికా రాయబారిపై డచ్చి ఫిర్యాదు

వాషింగ్టన్, జనవరి 8

ఇండొనీషియాలోని అమెరికా రాయబారి హోవర్డ్ జోన్స్, మకస్సార్‌లో ఒక విద్యార్థి సభలో అందరితో కలిసి తానూ ‘మెర్డెకా’ (స్వాతంత్ర్యం- ఇండొనీషియాజాతీయ నినాదం) నినాదం ఇచ్చారని డచ్చి ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది.

ఆ సభలో సోకర్నో ప్రసంగిస్తూ, పశ్చిమ ఇరియన్ విముక్తిని గురించి ప్రస్తావించగానే విద్యార్థులంతా ‘మెర్డెకా’ అన్న నినాదాన్ని ఘోషించారనీ, వారితోకలిసి అమెరికా రాయబారికూడా నినాదం ఇచ్చారనీ, డచ్చివారు ఫిర్యాదు చేశారు ఆ రాయబారి అలాచేసినట్లు తమకేమీ వర్తమానం రాలేదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి లింకన్ వైట్ నేడొక పత్రికా గోష్ఠిలో అన్నారు.

కమ్యూనిస్టుపార్టీకి ఆర్.ఎస్.పి.సహకారం

కేరళలో కమ్యూనిస్టు అభ్యర్థులను బలపరచాలని కార్యవర్గ నిర్ణయం

తిరువనంతపురం, జనవరి 8

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కేరళ కమ్యూనిస్టు అభ్యర్థులను బలపరచాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నిర్ణయించుకొన్నది.

క్విలన్ లోక్‌సభ నియోజకవర్గానికి రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యన్. శ్రీకంఠన్ నాయర్‌ను నియమించాలని నేడిక్కడ సమావేశమైన పార్టీ కార్యవర్గం నిర్ణయించింది

కమ్యూనిస్టుపార్టీగాని, తమ పార్టీగాని పోటీ చేయని నియోజకవర్గాల్లో స్వతంత్రులను బలపరచాలనికూడా కార్యవర్గం నిర్ణయించుకొన్నది

కమ్యూనిస్టుపార్టీని బలపరచే విషయంపైన కేరళ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్‌ను నిన్న శ్రీకంఠన్ నాయర్ కలుసుకొని మాట్లాడారు.

క్విలన్ స్థానానికి తన అభ్యర్థిని కమ్యూనిస్టు పార్టీ ఇంతవరకూ ప్రకటించలేదు.

వచ్చే ఎన్నికల్లో మొత్తం 18 లోక్‌సభా స్థానాల్లో సగానికి పైగా పాలకవర్గ పార్టీలైన కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీలు గెలుచుకోలేకపోతే ప్రస్తుత శాసనసభను రద్దు చేయవలసిన నైతిక బాధ్యత ఆ పార్టీలపైన ఉంటుందని కార్యవర్గం విడుదలచేసిన పత్రం పేర్కొన్నది. అప్పుడు శాసనసభను రద్దుచేయడానికి పాలకవర్గపార్టీలు సిద్ధపడకపోతే రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆందోళనలేవదీస్తుందని ఆ పత్రం స్పష్టం చేసింది

జాండ్రపేట కాంగ్రెస్ కోశాధికారి రాజీనామా

చీరాల, జనవరి 8

చీరాల నియోజకవర్గం జాండ్రపేట మండల కాంగ్రెస్ కోశాధికారి శ్రీ రాం సత్యనారాయణస్వామిగారు కాంగ్రెస్‌లో తనకుగల ప్రాథమిక సభ్యత్వంతోసహా, యావత్తు బాధ్యతలకు రాజీనామా ఇచ్చారు

నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలే తన రాజీనామాకు కారణమైనట్లు తెలిపారు.

అదౌలా - షోంబే ఒప్పందానికి ఆమోదం

ఎలిజబెత్‌విల్లీ, జనవరి 8

కిటోనాలో ఇటీవల కాంగో కేంద్ర ప్రభుత్వ ప్రధాని సిరిల్ అదౌలాకూ, షోంబేకూ జరిగిన ఎనిమిది అంశాల ఒప్పందాన్ని కాటంగా శాసనసభ విదేశాంగ వ్యవహారాల కమిటీ నేడు సూత్ర ప్రాయంగా ఆమోదించిందని తెలుస్తోంది.

ఇప్పుడీ ఒడంబడికను శాసనసభ రాజకీయ సంఘం పరిశీలిస్తున్నదని శాసన సభాధ్యక్షుడు ఛార్లెస్ ముటక తెలిపారు

కాటంగాలో ఐరాసకు పూర్తి స్వేచ్ఛనిచ్చే ఎనిమిదవ అంశాన్ని కొంత మార్చాలని, ఈ రాజకీయ కమిటీ ఒక సూచన చేసినట్లు తెలుస్తోంది.

లాత్ఫీ స్థానంలో ఆరబ్ రిపబ్లిక్ కొత్త ప్రతినిధి

కైరో, జనవరి 8

ఐరాస కార్యదర్శి యూథాంట్ ప్రధాన సలహాదారులలో ఒకనిగా నియమింపబడిన ఉమార్ లౌత్ఫీ స్థానంలో అరబ్ రిపబ్లిక్ ఐరాస ప్రతినిధిగా బ్రిగేడియర్ మహమూద్ రియాద్ నియమింపబడినట్లు యిక్కడ ప్రకటించారు. రియాద్ అధ్యక్షుడు నాజర్‌కు రాజకీయ సలహాదారుడుగా వున్నారు

గ్రామోద్యోగుల సమ్మె గురించి తెలియదట!

ఉపముఖ్యమంత్రి రంగారెడ్డి ప్రకటన

హైద్రాబాద్, జనవరి 8

గ్రామోద్యోగుల విషయంలో ఉన్నిథన్ కమిటీ చేసిన సిఫారసులను అప్పుడు అమలు జేయడమా, లేక ఎన్నికల అనంతరం ఏర్పడే కొత్త మంత్రివర్గానికి వదలడమా? అనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తూందని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి నేడు పత్రికలవారికి తెలియజేశారు ఉన్నిథన్ కమిటీ సిఫారసులను వెల్లడించడానికి ఆయన ఒప్పుకోలేదు

ఈ కమిటీ సిఫారసులను అమలు జేయడానికి చాలా డబ్బు అవుతుందని మాత్రం చెప్పారు.

గ్రామోద్యోగులు సహాయ నిరాకరణ చేస్తున్నట్లు ప్రభుత్వానికి ఎట్టి సమాచారమూ అందలేదని శ్రీ రంగారెడ్డి అన్నారు. పైపెచ్చు ప్రభుత్వం యిచ్చిన హామీలకు సహాయం దృష్ట్యా కొంతమంది గ్రామోద్యోగుల ప్రతినిధులు సంతృప్తి వెలిబుచ్చారని కూడా అన్నారు.

వారసత్వహక్కు సమస్య

గ్రామోద్యోగుల వారసత్వ హక్కు రాజ్యాంగచట్టానికి విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు యిచ్చిందనీ, ఈ హక్కును భద్రపరచడానికి రాజ్యాంగ చట్టాన్ని సవరించే సమస్య లేదని శ్రీ రంగారెడ్డి అన్నారు

తెలంగాణాలోని గ్రామోద్యోగులకు, ఆంధ్ర జిల్లాల్లోని గ్రామోద్యోగులకు తేడా ఉందనీ, ఆంధ్ర ప్రాంతంలో గ్రామోద్యోగుల పని “సర్వీసు” క్రిందకులెక్కవస్తే తెలంగాణాలో పాక్షికమైన సర్వీసుగానేవున్నదనీ అన్నారు. ఒకవేళ గ్రామోద్యోగి స్థానే మరొకరిని నియమించినట్లయితే తెలంగాణాలో గ్రామోద్యోగులకు మూడవ వంతు వేతనం యివ్వబడుతుందనీ అన్నారు.

గ్రామోద్యోగులకు వారసత్వం హక్కు తీసివేస్తే వారికి నష్టపరిహారం

(మిగతా 2 వ పేజీ 7 వ కాలంలో)

అమెరికా, చీనా, భారతదేశం, పొగాకును పండించుట, వాడుట మరియు ఎగుమతి చేయుటలో ప్రముఖ దేశాలు ఈ వారు, ప్రపంచమందు పొగాకు పండించే పెద్ద దేశంలో అమెరికా, చీనాదేశాల తరువాత భారతదేశం మూడవదిగా పరిగణింప బడుచున్నది వడుసుచేయబడిన వర్జీనియా పొగాకు ఎగుమతులవల్ల 1959 లో భారతదేశం విదేశ మారకపు హెచ్చు మూలంగా 16 కోట్ల రూపాయలకంటె కొంచెం హెచ్చుఆదాయము గడించినది.

పొగాకు గాథ...7

Pan
Panama
20
CIGARETTES
GOLDEN TOBACCO COMPANY PRIVATE LTD

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

బొంబాయి-57
భారతదేశమందు
ఇట్టి పరిశ్రమల్లో
గొప్ప జాతీయ సంస్థ

GT 707 TEL

స్త్రీజీవితం

అబ్బ. అబ్బ. గయ్యాళిభార్య [illegible]
[illegible]
[illegible] సుఖం వుండదు
భార్యగామారిన భర్త. [illegible]
చూడండి.

విశ్వశాంతి వారి స్త్రీజీవితం
12-1-62 న ఆంధ్రదేశమంతటా విడుదల

ప్లవనామ సంవత్సర
పుష్య శుద్ధ పంచమి రా 3-41
శతభిషం సా, 4-16

విశాలాంధ్ర

బుధవారం 10-1-1962

పశ్చిమ ఇరియన్

సుకర్నోపై మరొకసారి హత్యాప్రయత్నం జరిగింది గత ఐదేళ్ళలో ఆయన్ను హత్యచేయడానికి జరిగిన ప్రయత్నాలలో ఇది మూడవది ఈ ప్రయత్నం కూడా విఫలం కాగా డాక్టర్ సుకర్నో సురక్షితంగా బైటపడ్డారు ఈ ప్రయత్నం డచ్చి వాళ్ళ ఏజెంట్లవల జరిగినట్లు పరిశోధనలో తేలిందని ఇండొనీషియా అధ్యక్షుడు ప్రకటించారు అవసానకాలం దాపురించిన వానికి అనేక విపరీత బుద్ధులు కలుగుతాయి డచ్చి సామ్రాజ్యవాదుల చేతుల్లో ఇంకా మిగిలి ఉన్నది పశ్చిమ ఇరియన్ దీవి దాన్నుండి వాళ్ళను తరిమివేయడానికి సుకర్నో సర్వ సన్నాహాలూ చేస్తున్నారు, ఆ సమయంలోనే ఆయనపై హత్యాప్రయత్నం జరపటం కుట్రతో కూడినపని అనేందుకు సందేహంలేదు

సామ్రాజ్యవాద మహాగ్రహాలు ఇంకా అక్కడక్కడ కొన్ని దేశాలనూ ప్రాంతాలనూ పట్టుకొని వేళ్ళాడుతున్నాయి అందులో ఒకటి పశ్చిమ ఇరియన్ ప్రాంతం

మొత్తం మూడు వేలకు పైగా వున్న ఇండొనీషియా దీవుల్లో పశ్చిమఇరియన్ ఒకటి అందులో పది లక్షల వరకూ జన సంఖ్య వుంది 1949 ఆగస్టు నుండి ఇండొనీషియాకూ డచ్చి వాళ్లకూ మధ్య యీ సమస్యపై రాయబారాలు కొనసాగాయి ఈ ఉభయపక్షాల మధ్య జరిగిన రెండు ఒడంబడికలలో డచ్చి వాళ్ల ఆక్రమణలో వున్న ఇండొనీషియా దీవులన్నీ ఒక దేశంలోవేనన్న వాదాలు ప్రతిపాదించబడి వున్నాయి కాని ఆ వ్యవస్థనీ, ఒడంబడికలనూ ఖాతరు చేయకుండా డచ్చి సామ్రాజ్యవాదులు తర్వాత పేచీలకు పూనుకున్నారు

పశ్చిమ ఇరియన్‌లో వున్నవారు వేరొక జాతివారనీ, అదినుండీ ఆ ప్రాంతం తమకు చెందిందేననీ అర్థంలేని వాదనలు తెచ్చారు. ఒక దేశంలో అనేక జాతులూ, భాషలూ, దీవులూ వుండటం చారిత్రక పరిణామాలకు కొత్త ఏమీగాదు అయినా ఏదో విధమైన కుంటిసాకుతో కాలయాపన చేయడానికి డచ్చి సామ్రాజ్యవాదులు యీ వాదనలు తెస్తున్నారు

దీర్ఘకాలంగా డచ్చిసామ్రాజ్యవాదుల కుట్రలతో విసుగెత్తిపోయిన ఇండొనీషియా ప్రభుత్వం ఇక మంచిమాటలతో వీళ్ళకు బుద్ధిరాదని గమనించి తన దీవిని విముక్తి చేసుకునేందుకై సైనిక సన్నాహాలు చేస్తోంది

మనదైన గోవాను విముక్తి చేసుకుంటే, ఆ సంఘటనకు ముందూ వెనకాతా అదేపనిగా మొరిగిన సామ్రాజ్యవాదరాజ్యాలే అప్పుడు యీ ఇరియన్ విముక్తి సమస్యను గురించికూడా అదే విధంగా మొరుగుతున్నాయి కాని యీ అరుపులను తాను ఖాతరు చేయనుపొమ్మని డాక్టర్ సుకర్నో ఖండితంగా చెప్పారు,

"మేము తీసుకునే చర్య ప్రపంచంలో ఉద్రిక్తతను లేవనెత్తితే దాన్నిమేము లక్ష్యంచేసేది లేదు," అని తామే ప్రపంచం అనుకునే సామ్రాజ్యవాదులను సుకర్నో హెచ్చరించారు హాలెండు జనసంఖ్య 1 కోటి కాగా ఇండొనేషియా 9 కోట్ల 60 లక్షల మంది కలిగి శక్తివంతమైన జాతిగా రూపొందింది 200 కోట్ల జన సంఖ్యగల కమ్యూనిస్టురాజ్యాలూ ఆఫ్రో - ఆసియా రాజ్యాలూ దీనికి అండగా వున్నాయి"ని కూడా ఆయన సింహగర్జన చేశారు

తాము వలస రాజ్యాధిపత్యాన్ని చలాయిస్తూ విముక్తికై పోరాడే ఉద్యమాలనూ, సైనిక చర్యలనూ దౌర్జన్యకాండగా చిత్రించడం సామ్రాజ్యవాదులకు అలవాటు అటువంటి వాదనలకు గడ్డిపోచ విలువకూడా సుకర్నో ఇవ్వలేదు అయితే రాయబారాలకు తాము సిద్ధంగాలేమనీ ఆయన చెప్పలేదు "అవును, సంప్రదింపులు జరపడానికి మేము సిద్ధమే కాని అవి ఉత్తుత్త సంప్రతింపులైతే లాభంలేదు పశ్చిమ ఇరియన్‌ను మాకు అప్పగించే విషయమై జరగవలసిందే ఆ సంప్రతింపులు విస్కీ బ్రాందీలు తాగుతూ పెరుగూ వెన్నలను గురించి కబుర్లు చెప్పుకునేందుకు మేము కూర్చోదలచలేదు," అని ఇండొనేషియా అధ్యక్షుడు తమ వైఖరిని ప్రకటించారు

ఇందుకు ప్రపంచం నలుమూలలనుండీ ప్రజలు తమ హర్షామోదాలు తెలుపుతున్నారు సామ్రాజ్యవాదులబూకరింపులనూ కుయుక్తులనూ ఇక ఏమాత్రం సాగనీయకుండా ఎక్కడికక్కడ స్వాతంత్ర్య రాజ్యాలు ఉచితమైన చర్యలు తీసుకోవడం ద్వారానే వలస రాజ్యాధిపత్యాన్ని పూర్తిగా అంతమొందించగలం

గోవా విముక్తివలెనే పశ్చిమఇరియన్‌కూడా విముక్తి పొందడం తథ్యం అవిధంగా ఒక్కొక్క చోటనుండి సామ్రాజ్యవాదులను తరిమికొట్టటం దేశదేశాల సర్వంసహాధికారాల రక్షణకూ, విశ్వశాంతికి అవసరం

గోవా విముక్తికి కేరళ కేథలిక్‌ల హర్షం

కొట్టాయమ్, జనవరి 9

పోర్చుగీస్ వలస పాలననుండి గోవా విముక్తి అయినందుకు అఖిల కేరళ కేథలిక్ కాంగ్రెస్ తన "మహానందాన్ని సంతృప్తి"ని వెల్లడించింది.

గత ఆదివారంనాడు జరిగిన కేథలిక్ కాంగ్రెసు ప్రతినిధుల సమావేశంలో గోవా సమస్యపై ఒక తీర్మానాన్ని చేస్తూ సకాలంలో గోవా విముక్తికి సైనిక చర్యలను తీసుకొన్నందుకు భారత ప్రభుత్వాన్ని అభినందించారు

కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించేందుకై ప్రధాని నెహ్రూ జనవరి 14వ తేదీన గోరఖ్‌పూర్ చేరుకుంటారు.

'800 అజంజాహి కార్మికుల్ని తొలగిస్తే మంత్రి ఏం చేశారు?'

కొర్విగ్రామ ఎన్నికల బహిరంగ సభలో శ్రీ సర్వదేవభట్ల రామనాథంగారి ప్రశ్న

వరంగల్లు, జనవరి 7

"అజంజాహి మిల్లులో 800 మంది కార్మికులను పనినుండి తొలగిస్తుంటే కార్మికమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి యేమిచేశారు? ఆయన వ్యవసాయమంత్రి అయి వ్యవసాయాభివృద్ధి కొరకు రైతులకేమి సహాయం చేశారు?" అని కమ్యూనిస్టు నాయకులు శ్రీ సర్వదేవభట్ల రామనాథంగారు నిన్న వరంగల్లు జిల్లా కొర్వి గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ప్రశ్నించారు

సభకుముందు ఊరేగింపు జరిగింది అందంగా అలంకరించిన బండిపై జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ టీకల సత్యనారాయణరావు, శ్రీ సర్వదేవభట్ల రామనాథంగార్లను, శ్రీ జన్నా రెడ్డి మదన్‌మోహన్ రెడ్డి, శ్రీ జన్నా రెడ్డి జనార్దన రెడ్డి (అభ్యర్థి) గార్లను ఊరేగించారు దాదాపు 4 ఎడ్ల జతలుకట్టారు ఊరేగింపులో వేయిమంది ప్రజలు వున్నారు బహిరంగసభకు (వ్యవసాయ మంత్రి సోదరుడు) శ్రీ నూకల నరసింహారెడ్డి గారు అధ్యక్షత వహించారు సభకు 4 వేలమంది వచ్చారు

శ్రీ టీకల సత్యనారాయణరావు, శ్రీ కొండపల్లి గోపాలరావు, శ్రీ జన్నా రెడ్డి మదన్‌మోహన్ రెడ్డి, శ్రీ జనార్దనరెడ్డి గార్లు మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో కాంగ్రెసువారికి కొంతమంది పోలీసు ఆఫీసర్లు తోడై, కమ్యూనిస్టు ప్రచారాన్ని దెబ్బకొట్ట జూస్తున్నారని, ప్రజలు లొంగిపోకుండా ప్రశాంతంగా వుండాలని కోరారు

శ్రీ కొండపల్లి లక్ష్మణరావు, శ్రీ పులి సంజీవరెడ్డి, శ్రీ ప్రభాకర్ గార్లు కూడా ఉపన్యసించారు అధ్యక్షుని వందన సమర్పణతో సభ ముగిసింది [illegible] దళంవారు సాంస్కృతిక ప్రదర్శన [illegible] గుంటూరు దళంవారిచే పల్నాటియుద్ధం బుర్రకథ చెప్పబడింది

డోర్నకల్లు నియోజకవర్గ కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం ఈ నెల 6వ తేదీన కొర్విగ్రామంలోనే జరిగింది 86 గ్రామాలనుండి 86 మంది కార్యకర్తలు హాజరైనారు శ్రీ [illegible] గారు సమావేశానికి అధ్యక్షత వహించారు శ్రీ టీకల సత్యనారాయణ రావుగారు ఉపన్యసిస్తూ కమ్యూనిస్టు కార్యకర్తలు ఉత్సాహ నిబ్బరంతో ఎన్నికల కృషి సాగిస్తున్నందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు భవిష్యత్తు కార్యక్రమం గురించి కార్యకర్తలకు సూచనలు చేశారు

శ్రీ యం. వెంకటమల్లుగారు (డోర్నకల్లు నియోజకవర్గ యెన్నికల కమిటీ కన్వీనరు) గత నెలరోజులనుండి జరిగిన పనిని సమీక్షించారు వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలలో 10 మంది వారి ప్రాంతాల పరిస్థితులు, వారు సాగిస్తున్న కృషి గురించి మాట్లాడారు

కోటవురట్ల బ్లాకులో ఎన్నికల ప్రచారం

కోటవురట్ల, జనవరి 9

విశాఖ జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలోని కోటవురట్ల బ్లాకులో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మందే పిచ్చయ్య, కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ గోళ్ళ నారాయణరావు, శ్రీ పచ్చిపులుసు వీర్రాజు, శ్రీ నల్లా అప్పారావు రెడ్డి గార్లు పందూరు, కైలాసపట్నం, కోటవురట్ల, కొడవలిపూడి, వెంకటాపురం గ్రామాలువెళ్ళి అక్కడ జరిగిన పలు గ్రామ సమావేశాల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు

ప్రతి గ్రామంలోను ప్రజలు కమ్యూనిస్టు నాయకుల్ని ఆప్యాయతతో ఆదరించి కమ్యూనిస్టుపార్టీని గెలిపించడానికి తమ సంసిద్ధతను తెలియజేశారు. గత సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పడిన యీ గ్రామాల్లో కమ్యూనిస్టుపార్టీ అంటే అభిమానం పెరిగింది

ప్రతిగ్రామంలోను బహిరంగసభలు పెట్టమని, బుర్రకథలు ఏర్పాటు చేయమని ప్రజలు కోరుతున్నారు

తారాసింగ్ - అశోక మెహతాల చర్చలు

ఎన్నికల ఎత్తుగడలపై

అమృతసర్, జనవరి 8

అకాలిదళ్ నాయకుడు మాస్టర్ తారాసింగ్, ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతాలు నేడు మాస్టర్ తారాసింగ్ ఇంట్లో 45 నిముషాలపాటు సంప్రతింపులు జరుపుకొన్నారు.

[illegible] సంభాషణలు జరిగేచోటలేరు కాంగ్రెసును ఓడించే లక్ష్యంతోనైన, ఎన్నికల్లో అనుసరించవలసిన ఎత్తుగడలను గురించి ఇద్దరు నాయకులు సంభాషణలు జరిపినట్లు తెలుస్తున్నది

పంజాబ్ రాష్ట్రంలో హిందీ భాష మాట్లాడే ప్రాంతంలోని ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థులను అకాలీదళం హృదయపూర్వకంగా బలపరుస్తుందని ఆ తర్వాత పత్రికా విలేకరులతో మాస్టర్ తారాసింగ్ తెలియజేశారు



ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గ సభ్యులు 'విశాలాంధ్ర' దినపత్రిక నూతన అచ్చు యంత్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మంత్రి శ్రీ చంద్రమౌళి అధికార దుర్వినియోగం

ఎన్నికల ప్రచారంకోసం ఉపాధ్యాయుల బదిలీలు

(విశాలాంధ్ర విలేకరి)

కొల్లూరు, జనవరి 9

దేవాదాయశాఖమంత్రి శ్రీ చంద్రమౌళి వేమూరు నియోజకవర్గంలో, ముఖ్యంగా పల్లెలలోవున్న కమ్యూనిస్టుపార్టీ బలాన్ని దెబ్బగొట్టాలని ప్రయత్నం చేస్తున్నారు తమ విజయం కొరకు ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగపరుస్తున్నారు పల్లెలలోవున్న పాదరీలను, ఉపాధ్యాయులను పిలిపించి తమ వద్దకు రప్పించుకొని హరిజనవాడలలో కాంగ్రెసు ప్రచారం చేయమని నిర్బంధిస్తున్నారు.

[illegible] జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పేదూరు నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ శ్రీ షేక్ గాలిబ్‌సాహెబుగారలు దగ్గర ఉంటున్నారు మీకు కావలసిన సాధనసంపత్తిని సమకూరుస్తామని, ఆర్థిక సహాయం చేస్తామని ఆశ పెట్టుతున్నారు కొంతమందిని ఎన్నికలు అయ్యేవరకు సిక్ లీవ్ పెట్టి ఎన్నికలలో తాము చెప్పిన చోట్ల ప్రచారం చేయమనీ, అందుకుగాను మెడికల్ సర్టిఫికేట్లు తామే యిప్పిస్తామనీ, సెలవు పెట్టినందువల్ల తగ్గిన అర్థజీతం బదులు పూర్తిజీతం తామే యిస్తామనీ చెపుతున్నారు కొంతమంది ఉపాధ్యాయులను బదిలీచేసి ఎన్నికల ప్రచారం చేయమంటున్నారు వారిలో కొంతమందిని బదిలీచేస్తామని భయపెట్టి మరికొంతమందిని వారికి అనుకూలమైన చోట్లకు బదిలీ చేసినందుకు తమకు ప్రచారం చేసి పెట్టమంటున్నారు తెనాలిలో ఉపాధ్యాయులను పిలిపించి మాట్లాడిన పిదప ('విశాలాంధ్ర' 8వ తేదీలో వార్త పడింది) మోపర్రులోనూ, [illegible]లోనూ ఉపాధ్యాయులను రప్పించుకొని సమావేశాలు జరిపారు మరల తెనాలిలో వారి అనుయాయులు ఇంకొక సమావేశం జరిపారు. తమ [illegible]లో జరిపిన సమావేశం నామకహా మతసంబంధమైన సమావేశమైనా అది పూర్తిగా ఎన్నికలకోరకు చేసిన సమావేశమే

ఈ నెల 8వ తేదీ "విశాలాంధ్ర" విలేకరి తెలియజేసినట్లుగానే కొల్లూరు లాంధరన్ ఫీల్డు లేబర్ కొఆపరేటివ్ సొసైటీ పాలకవర్గాన్ని ఎందుకు తొలగించకూడదో సంజాయిషీ ఇవ్వమని జాయింటురిజిష్ట్రారు నోటీసు జారీచేశారు.

మంత్రి చంద్రమౌళి గారు డిసెంబరు 25వ కొల్లూరు ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చినప్పుడు ఆ రాత్రి పూట సొసైటీలో మైనారిటీకి చెందిన కొంతమంది సొసైటీనిగాని దాని పాలకవర్గాన్నిగాని రద్దుచేస్తేనే మావోట్లను కాంగ్రెసుకు యిస్తామని చెప్పారనీ, అందుకుమంత్రి ఏదోవిధంగా సొసైటీనిగాని, పాలకవర్గాన్నిగానీ రద్దుచేయించు కొనగలనని హామీ యిచ్చారనీ వారి అనుచరులు చాటుకుంటూ చెప్పుకుంటున్నారు ఈ విధంగా సొసైటీని దెబ్బతీస్తే పల్లెలో కొద్దిగానైనా తమకు వోట్లు వస్తాయనే నమ్మకంతో మంత్రి అధికారులపై వత్తిడితెచ్చి పై నోటీసు జారీచేయించారని తెలుస్తోంది.

రైతు వాలంటీర్ల విడుదల సమస్య

నేడు నిర్ణయంజరుగుతుందని కేరళమంత్రి

తిరువనంతపురం, జనవరి 8

రైతుల కోర్కెల సాధనకై కేరళ కర్షకసంఘం ఇటీవల సాగించిన ఉద్యమ సందర్భంలో అరెస్టు చేయబడ్డ వారిని విడుదలచేసే అంశంపై ప్రభుత్వం రేపోక నిర్ణయం తీసుకోటుందని రాష్ట్ర హోంమంత్రి శ్రీ పి టి చాకో ఇక్కడ తెలియజేశారు

తన ఆందోళనను ఉపసంహరించుకొంటున్నట్లు కర్షకసంఘం నిన్న ప్రకటించినవిషయం పాఠకులకు విదితమే

ఉపసంహరించుకొంటున్నట్లు కర్షకసంఘంచేసిన తీర్మానంప్రతి తనకు అందిందనీ, దాన్ని తాను పరిశీలించుతున్నాననీ శ్రీ చాకో అన్నారు

కొట్టియూర్ రైతుల సమస్య

కేరళ ప్రభుత్వ వైఖరిపై వడక్కన్ విమర్శ

త్రిచూర్, జనవరి 8

కొట్టియూర్ రైతుల సమస్యపట్ల నాయర్ సర్వీసుసంఘం వైఖరి సహాయకారిగా ఉన్నదనీ, కేరళ ప్రభుత్వ వైఖరి రైతుల్లో నమ్మకం కలిగించేదిగా లేదనీ ఫాదర్ వడక్కన్ ఇక్కడ అన్నారు

నాయర్ సంఘనాయకుడు శ్రీ ఎం పి చెరియన్, మరికొందరితో తాను కొట్టియూర్ రైతులసమస్యపై మాట్లాడానని చెప్పారు

అడవి భూముల్లోని కలప తదితర [illegible] రైతులు పట్టుపట్టకపోతే ఆ భూములపైన [illegible] తాముపట్టుబట్టబోమని శ్రీ చెరియన్ తనతో చెప్పారని వడక్కన్ తెలియజేశారు.

ఈ సమస్యపైన నాయర్ సంఘ వైఖరి తప్పనిసరిగా కొంత [illegible] ఉన్నదని వడక్కన్ వ్యక్తపరచారు

అడవి భూముల్లోని రైతుల సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు సూచించడానికై ఒక లాండ్ కమిషన్ను వేయాలన్న మలబార్ కర్షకసంఘ కోర్కెపైన ప్రభుత్వం ఎలాంటి హామీ ఇవ్వలేదని వడక్కన్ చెప్పారు. కేరళ హోంమంత్రి శ్రీ పి టి చాకోతో నిన్న వడక్కన్ సంప్రతింపులు జరిపారు.

అడవి భూములనుండి బేదఖల్ చేయబడ్డ సాగుదార్లకు నష్టపరిహారం, పునరావాస సౌకర్యాలు కల్పించే విషయంపట్ల కూడా ప్రభుత్వ వైఖరి స్పష్టంగా లేదని వడక్కన్ తెలియజేశారు.

రైతుల ప్రధాన కోర్కెలన్నింటినీ ప్రభుత్వం అంగీకరించేంతవరకు మలబార్ కర్షకసంఘం మరింత ఉధృతంగా ఆందోళనసాగిస్తుందని వడక్కన్ స్పష్టపరిచారు.

ఉద్యమం కొనసాగింపు

(1వ పేజీ 8వ కాలం తరువాయి)

[illegible] విషయం దృష్ట్యా ఆలోచించవలసి ఉంటుందని అన్నారు.

గ్రామోద్యోగుల చర్య కొనసాగింపు

రాష్ట్ర సంఘంవారి ఆదేశం వచ్చేవరకూ గ్రామోద్యోగుల సహాయ నిరాకరణోద్యమాన్ని అమలుచేయక కొనసాగించాలని తూర్పు గోదావరిజిల్లా ప్రత్తిపాడు తాలూకా రఘువులపూడి ఫిర్కా గ్రామోద్యోగుల అత్యవసర మహాసభలో తీర్మానించారు

సహాయ నిరాకరణోద్యమాన్ని జయప్రదం చేయడానికి ఫిర్కాలో ప్రచారంచేసి, విరాళాలు, [illegible] వసూలు చేయడానికి ఐదుగురితో సారథ్య సంఘాన్ని ఎన్నుకొన్నారు.

ఈ మహాసభ జనవరి 6వ తేదీ రఘువులపూడి గ్రామ చావడిలో, శ్రీ చిట్టా ప్రగడ రామలింగేశ్వరుడుగారి అధ్యక్షతను జరిగింది. తాలూకా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] వెంకట చలపతిరావుగారు సభను ప్రారంభించారు సభలో పెద్దాపురం హెడ్ కరణం శ్రీ తటవర్తి కామరాజు గారు పాల్గొన్నారు.

ఫిర్కా సంఘ కార్యదర్శి శ్రీ చిట్టా ప్రగడ వీర్రాజు గారి వందన సమర్పణతో సభ ముగిసింది

అనకాపల్లి తాలూకాలో చర్య కొనసాగింపు

అనకాపల్లి, జనవరి 8

అనకాపల్లి తాలూకా గ్రామోద్యోగులందరూ ఈ నెల ఒకటో తేదీనుండి రాష్ట్రసంఘాదేశానుసారం సహాయ నిరాకరణలో పాల్గొంటున్నారు. ఈనెలలో బట్వాడా చేయవలసిన 1961 డిసెంబరు నెలతాలూకు జీతం బిల్లుకూడా ప్యాసుచేయించుకోలేదు సహాయ నిరాకరణోద్యమ నిధికిగాను [illegible] పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ మందపాటి రామచంద్రరాజుగారు రు 116లు ఇచ్చారు

విజయనగరం తాలూకాలో

విజయనగరం, జనవరి 8

విజయనగరం తాలూకా గ్రామోద్యోగులందరూ రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న సహాయనిరాకరణ చర్యలో పాల్గొంటున్నారు ఈ సహాయ నిరాకరణ చర్యను భగ్నం చేయాలని ప్రభుత్వం ఎంతప్రయత్నించినప్పటికీ రాష్ట్ర సంఘ పిలుపునందుకొని ఈ తాలూకా అంతటా ఉద్యోగులు ఈ చర్యను సాగించుతున్నారు.

బొబ్బిలి తాలూకా

బొబ్బిలి, జనవరి 8

బొబ్బిలి తాలూకా గ్రామోద్యోగుల సంఘం ఈనెల 7వ తేదీన ఏర్పరచబడింది. బొబ్బిలి కళామందిరంలో జరిగిన సమావేశంలో శ్రీ సి హెచ్ శ్రీరాములు నాయుడుగారిని అధ్యక్షులుగాను, శ్రీ ఎస్ సూర్యచంద్రరావును ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఎస్ సూర్యనారాయణను కార్యదర్శిగాను, శ్రీ పి రామినాయుడును సహాయ కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు గ్రామోద్యోగుల సహాయ నిరాకరణోద్యమం సాగుతోంది.

నేపాల్ రాజు అమానుష పరిపాలన వల్ల దేశంలో సైనిక తిరుగుబాట్లు వస్తున్నాయని నేపాల్ కాంగ్రెసు అధ్యక్షుడు సుబర్ణ షంషేర్ అన్నారు

అజయ ఘోష్ పర్యటన

ఆంధ్రలో జనవరి 24 నుండి 27 వరకూ

న్యూఢిల్లీ, జనవరి 9

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ ఆంధ్ర ప్రదేశ్‌లో జనవరి 24 నుండి 27వరకూ పర్యటించుతారు.

ఎన్నికల ప్రచార సందర్భంలో వివిధ రాష్ట్రాలలో ఆయన ఈ క్రింది విధంగా పర్యటించుతారు.

జనవరి 6, 7, 8 తేదీల్లో బీహార్, 11, 12 తేదీల్లో పంజాబు, జనవరి 15, 16, 17, 18, తేదీల్లో తమిళ్ నాడ్, 20, 21, 22 కర్ణాటక, జనవరి 24, 25, 26, 27 తేదీల్లో ఆంధ్ర ప్రదేశ్, జనవరి 29, 30, 31 తేదీల్లో కేరళ

నెల్లూరు జిల్లాలో శ్రీ సుందరయ్యగారి కార్యక్రమం

నెల్లూరు, జనవరి 9

కమ్యూనిస్టు నాయకులు శ్రీ సుందరయ్యగారు నెల్లూరుజిల్లాలో ఈ క్రింది కార్యక్రమం ప్రకారం పర్యటిస్తారు

జనవరి 10-సాయంత్రం 6 గం లకు పార్లపల్లి, రాత్రి-కందవరం జనవరి 11-ఉదయం 9 గం లకు ఇరకపల్లి, మధ్యాహ్నం-[illegible]. సాయంత్రం [illegible], రాత్రి - బుచ్చిరెడ్డిపాలెం. జనవరి 12 ఉదయం - [illegible], 10 గం [illegible], 12 గం లకు పల్లిపాడు, సాయంత్రం 6 గం లకు తేగుంటపాడు, రాత్రి-[illegible]

* * *

గుంటూరుజిల్లా సంతనూతలపాడు నియోజకవర్గంలోని మేదరమెట్ల గ్రామంలో జనవరి 15వ రాత్రి 8 గంటలకు జరిగే బహిరంగసభలో శ్రీ సుందరయ్యగారు ఉపన్యసిస్తారు.

తూ. గో. జిల్లా కమ్యూనిస్టు ఆఫీసుకు ఫోన్

రాజమండ్రి, జనవరి 8

తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి ఆఫీసుకు నూతనంగా ఫోను ఏర్పాటు చేయబడింది రాజమండ్రి నియోజకవర్గ ఎన్నికల ఆఫీసు కూడా ఇక్కడనే ఏర్పాటయింది ఫోను నెం 887

మతం పేరుతో వోట్లను కోరేవారు

వారి మోసాలనునమ్మవలదని శ్రీ నెహ్రూ హెచ్చరిక

అలహాబాద్, జనవరి 8

తమ ముఖాలకు పెద్దపెద్ద బొట్లు పెట్టుకొని ధర్మం-మతం అనే పేర్లతో వచ్చి వోట్లను అభ్యర్థించువారినీ, వారి విషయంలో ఒకకంట కనిపెట్టి వుండాలని ప్రధాని నెహ్రూ ఇక్కడ హెచ్చరిక చేశారు

కేవలం కాషాయ వస్త్రాలను ధరించి నొసటను తిలకం పెట్టుకొన్నంత మాత్రాన ఎవ్వరూ సాధువులూ కాలేరు, మతప్రవక్తలూ కాలేరు ఉన్నత ఆశయాలు, [illegible] కలిగినవారినే సాధువులని పిలవడానికి వీలవుతుంది

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పోర్లమెంటరీనియోజకవర్గంలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ పైవిధంగా చెప్పారు.

ఆదాయం పన్ను మినహాయింపు

కేంద్రప్రభుత్వ యోచన

కలకత్తా, జనవరి 8

ఎగుమతులను ప్రోత్సహించేందుకై ఎగుమతులద్వారా సంపాదించిన ఆదాయంపై పన్నును మినహాయించాలని భారతప్రభుత్వం ఆలోచించుతున్నదని కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె సి రెడ్డి ఇక్కడ వెల్లడించారు.

భారత వాణిజ్యమండలి కలకత్తా శాఖా సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కె సి రెడ్డి ఇలాగాఅన్నారు

"భారత ఎగుమతులు పెంపొందించడానికి వ్యాపారస్థులు, పారిశ్రామికవేత్తలు ప్రయత్నం చేయాలి. మూడో ప్రణాళిక విజయం చాలవరకు ఎగుమతుల విధానం పైనే ఆధారపడి ఉంటుంది.

వ్యాపారస్థులంతా తమ వ్యక్తిగత లాభాలకోరకే పనిచేయక దేశ ప్రయోజనాలకోరకు కృషిచేయాలి

ఎగుమతుల పెంపుదలకై నిర్బంధాలు ప్రయోగించడానికి ప్రభుత్వం వెనుకాడుతున్నది అయితే అందుకు పూర్తి ప్రోత్సాహాన్ని ప్రభుత్వం కలుగచేస్తుంది. ఎగుమతుల ప్రోత్సాహానికై రవాణా ఖర్చులను తగ్గించాలని ఇదివరకే ప్రభుత్వం నిర్ణయించుకొన్నది. కొన్ని వస్తువుల ఎగుమతుల ద్వారా సంపాదించుకొన్న ఆదాయంపైన పన్నును మినహాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

వ్యాఖ్యలు విమర్శలు

నెరవేరని వాగ్దానాలు చేయడం నేరంకాదా?

వోటర్లు స్వేచ్ఛగా తమ కిష్టమైన అభ్యర్థికి వోటువేసే పరిస్థితులు ఏర్పడటం, ఎన్నికల ప్రక్రియ నిర్వహణ [illegible] ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని, వోటర్లకు ప్రలోభం కల్పించటం పూర్తిగా అరికట్టటం.

కాగా, గత 14 ఏండ్లుగా ఏకచ్ఛత్రాధిపత్యం సాగించిన కాంగ్రెసుపార్టీ లోగడ అనేక దుష్టసాంప్రదాయాలను ప్రవేశపెట్టింది త్వరలో జరగనున్న ఎన్నికలలోనూ తిరిగి అదేధోరణి కొనసాగించ [illegible]

కనుకనే మద్రాసులో జరిగిన తమిళనాడు వోటర్ల మహాసభ ఈ ధోరణులను తీవ్రంగా నిరసించింది.

డబ్బుఆశచూపి వోటర్లను కొనటం గతంలో 1955 ఎన్నికలలో ఆంధ్రలోని పేదప్రజలను, గ్రామాలలోని భూస్వామ్య శక్తులు అనేక రకాలైన ఒత్తిళ్ళను ఉపయోగించారు పనులలో ఉన్న వారిని పనులనుండి తొలగిస్తామని బెదిరించటం, దొడ్లల్లో పెట్టి నిర్బంధాలు ప్రయోగించటం మొదలైన అమానుష చర్యలనేకం జరిపారు అధికారపార్టీ అయిన కాంగ్రెసు పార్టీ గెలుపుకే వారిలాంటి అకృత్యాలు జరిపారు

ఇన్ని పాట్లు పడితేతప్ప ఆనాడు కాంగ్రెసు గెలవలేక పోయింది.

ఈ ఎన్నికలలో అలాంటి అమానుషాలు జరగకుండా ప్రజాస్వామ్యవాదు లందరూ శ్రద్ధవహించడం ఎంతో అవసరం.

నిజానికి డబ్బుపెట్టి వోట్లు కొనడం అతిపెద్ద [illegible] అధికారంలో ఉన్న కాంగ్రెసుపార్టీ తరచు ఇంతకంటె చాటుమాటు పద్ధతు లవలంబిస్తున్నది

ఎన్నికల సమయాలలో కొత్త కొత్త ప్రాజెక్టులకు హడావిడిగా ప్రారంభోత్సవాలు చేయడం, కొత్త కొత్త వాగ్దానాలు చేయటం నిజానికి డబ్బుపెట్టి వోట్లు కొనటంతో సమానమైన నేరం ఇటీవల పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి పులిచింతల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు తుంగభద్ర ఎగువకాల్వ పథకం రెండోదశ కూడా పూర్తి అయితే కాని, ఈ ప్రాజెక్టు అసలు సాధ్యమే కాదు ఎగువకాల్వ రెండవ దశకే గతిలేకపోవడం రెండోదశ ఇప్పట్లో వస్తుందని ఎలా అనుకోవటం?

ఇదంతా తెలిసి కూడా నెరవేరని ప్రాజెక్టులకునిరుపయోగమైన శంకుస్థాపనలు చేయడంలో అర్థమేమిటి?

శాసనసభా వేదికపై మంత్రులు చేసే వాగ్దానాలలోను నూటికి 90 శాతం అమలు జరగటంలేదు అసలా వాగ్దానాలుచేసిన మంత్రులకే అవి గుర్తుండటంలేదు మామూలు సమయాలలో, శాసన సభావేదికపై ఇచ్చేవాగ్దానాలకే గతిలేకపోతే, ఇక ఎన్నికల సమయాలలో బహిరంగ సభలలో చేసే వాగ్దానాలకు విలువేమిటి?

ప్రజలకు ఈ పూర్వాపరాలు తెలియవచ్చాయి, ఏదో ఆశలుకల్పిస్తే కనీసం ఎన్నికలరోజంతవరకైనా ప్రజలు వాటిని నమ్మకపోతారా అనే ధోరణితో మంత్రులు ప్రజలకు వాగ్దాన వర్షం [illegible] చేస్తూనే ఉన్నారు.

వేమూరు నియోజకవర్గంలో హరిజనులకు ఇండ్లస్థలాలిప్పిస్తామని దేవాదాయమంత్రిఇటీవలచేస్తున్న వాగ్దానాలూ, బెదిరింపులు ఈ కోవకు చెందినవే.

నిజానికిలాంటి ప్రలోభ కార్యక్రమాలకు తావు కలిగిస్తుందనే ఉద్దేశంతోనే ఎన్నికల సమయంలో కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా ఇచ్చి ఆపద్ధర్మ ప్రభుత్వమేర్పరచాలనే సూచనలు [illegible] చేయబడింది

కాని ఎన్నికలవాగ్దానాలే తమగెలుపునకు ప్రధాన సాధన మనుకుంటున్న కాంగ్రెసు మంత్రివర్గం ఇందుకెలా ఒప్పుకుంటుంది!

* * *

కుల, మత, ప్రాంతీయ విభేదాలను ఎన్నికల కుపయోగించుకోరాదని లోగడ ఢిల్లీలోజరిగిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం అంగీకరించింది పెక్కురాష్ట్రాలలో జరిగిన అఖిలపక్షసభలు సైతం ఈ సూత్రాన్ని ఆమోదించాయి కాని, ఆంధ్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈసూత్రాన్ని ఖాతరు చేయకపోగా ఇందుకు పూర్తిగా విరుద్ధంగా ప్రవర్తిస్తున్నది

తెలంగాణా ప్రాంత ప్రభుత్వ ఆఫీసులలో పనిచేస్తున్న కొన్ని వేలమంది ఆంధ్ర ప్రాంతీయ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు లోగడ ప్రభుత్వం ప్రకటించింది ఆ తర్వాత ఇది తొలగించటం కాదు, ఆంధ్రప్రాంతానికి బదిలీ చేయటమేనని ప్రభుత్వం మరొక ప్రకటన చేసింది

షెడ్యూల్డు తరగతులకు కేటాయించబడిన ఉద్యోగాలకు తగిన అభ్యర్థులు లభించకపోతే రెండేండ్ల వరకు ఆ ఖాళీలను ప్రభుత్వం అలాగే ఉంచుతుందని రాజప్రకటన ఒకటివెలువడ్డది.

ఎన్నికల సమయంలో ఏవో కొన్ని తరగతులవారికి కొన్ని ప్రత్యేక సౌకర్యాలను కలిగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించటం కుల, మత, ప్రాంతీయ విభేదాలను ఉపయోగించుకోవాలని యత్నించడం కాదా?

* * *

కాంగ్రెసు పార్టీ అవలంబిస్తున్న ఈ అపసవ్యపద్ధతులకు, ఆ పార్టీ అవలంబిస్తున్న విధానాలకు అవినాభావ సంబంధమున్నది

రెండు ప్రణాళికల ఫలితంగా దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు పెరిగినవే కాని తగ్గలేదు పేదలు మరింత పేదలౌతున్నారు ధరలు మిన్నుముట్టుతున్నాయి పన్నుల భారం పెరిగింది ఆహార సమస్య పరిష్కారం కాలేదు. అవినీతి, లంచగొండితనం, అధికార దుర్వినియోగం అడుగడుగునా ప్రత్యక్షమౌతున్నవి

ఇక ప్రజలకు కాంగ్రెసు ఏమి చెప్పగలదు? తన విధానాలను ఎలా సమర్థించుకోగలదు?

కనుకనే ఎన్నికల వాగ్దానాలు, ప్రలోభాలు, బెదిరింపులు, కుల, మత ప్రాంతీయ విభేదాల వినియోగం, వోట్లు కొనడం - మొదలైన పద్ధతులకు తలపడుతున్నది

కాంగ్రెసు నాయకులు గుర్తించని అంశం ఒకే ఒకటి ఉంది.

గత పదేండ్లగా ప్రజలు ఎంతో చైతన్యవంతులయ్యారు కాంగ్రెసు పాలన దుష్ఫలితాలు అనుభవించారు గతఎన్నికల అనుభవమూ గ్రహించారు

ఈ ప్రజా చైతన్యమే, కాంగ్రెసు నాయకుల కుటిలయత్నాలు అన్నిటినీ ధ్వంసంచేసి, కాంగ్రెసు అభ్యర్థుల నోడించి, ప్రజాతంత్ర ప్రతిపక్షాల అభ్యర్థులను గెలిపించగలదు

ఢిల్లీలో ప్రథమ అఖిల భారత మేయర్ల సభ

న్యూఢిల్లీ, జనవరి 8

బొంబాయి మేయరు శ్రీ వి బి వోర్లికర్ అధ్యక్షతన ఇక్కడ కార్పొరేషన్ భవనంలో ప్రథమ అఖిల భారత మేయర్ల సంఘ సమావేశం జరిగింది.

గృహవసతి, ప్రాథమికవిద్య, కార్పొరేషన్ల ఆర్థిక వనరులు మున్నగువవి సంఘం ప్రధానంగా చర్చించింది కలకత్తా, బెంగుళూరు, హైద్రాబాద్, పూనా, మద్రాసు, తిరువనంతపురం, పాట్నాలతో సహా 20 కార్పొరేషన్లు ఇందులో పాల్గొన్నాయి.

ఈ సమావేశాన్ని ఢిల్లీ చీఫ్ కమిషనర్ శ్రీ భగవాన్ సహాయ్ ప్రారంభించారు భారతదేశంలో పట్టణాలు అపరిమితంగా పెరిగాయనీ, వివిధ కార్పొరేషన్లు సంపాదించిన అనుభవాన్ని, విజ్ఞతను సమన్వయపరచుకుంటే చాలా అత్యవసరంగా పరిష్కరించవలసిన అనేక ప్రజా సమస్యలను పరిష్కరించడం తేలిక వుతుందనీ అన్నారు

ప్రజారోగ్యం, పౌర పారిశుద్ధ్యం, పారిజనులు మున్నగుసమస్యలను పరిష్కరించడం ప్రజలకు శిక్షణాజ్ఞానాన్ని పెంపొందిస్తే సులభమవుతుందని చెప్పారు.

నిజమైన స్వేచ్ఛ ప్రభుత్వానికి ప్రజాతంత్రయుతమైన, స్వయం పరిపాలన కలవిగా కార్పొరేషన్లు రూపొందడానికి అన్ని కార్పొరేషన్లమధ్య సహకారం కావాలని అధ్యక్షత వహించిన శ్రీ వోర్లికర్ విజ్ఞప్తి చేశారు.

ఈ సంఘ కార్యకలాపాలను వివరిస్తూ ఇది సదస్సులా, మహాసభలా జరుగుతుందనీ, కార్పొరేషన్ల పనితీరును మెరుగుపరచడంలో సూచన లివ్వడం కోసం అంతర్జాతీయ మహాసభలలో పాల్గొంటుందనీ చెప్పారు

అంతకుముందు ఇందులో పాల్గొనే సభ్యులకు స్వాగతం పలుకుతూ, కార్పొరేషన్ ఆర్థికవనరులను పెంచడం కోసం ఫైర్ ఇన్సూరెన్సు ఈ స్థానిక సంస్థల వశం చేయాలని ఢిల్లీ మేయరు శ్రీ శ్యామ్‌నాథ్ చెప్పారు.

ప్రత్యేకంగా ఢిల్లీ సమస్యను పేర్కొని యీనగరంలోగత 20ఏండ్లలోజనాభా తొమ్మిది లక్షల నుండి 27 లక్షలకు పెరిగిందని, అత్యవసరమయిన గృహనిర్మాణ పరికరాల విషయంలో భారత ప్రభుత్వం హెచ్చు ప్రాధాన్యంఇవ్వాలని కోరారు.

మధ్యప్రదేశ్‌లో 400 మంది కాంగ్రెసు వాదుల రాజీనామా

భోపాల్, జనవరి 8

వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నియమించిన తీరుకు నిరసనగా మధ్యప్రదేశ్‌లో 400 మంది కాంగ్రెసువాదులు రాజీనామా చేశారు. వీరిలో ఒక శాసనసభ్యుడు, ఒక జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు, ఒక మాజీ శాసనసభ్యుడు వున్నారు. ఈ మాజీ శాసనసభ్యుడు తాను రాష్ట్ర విద్యామంత్రితో పోటీ చేయదలచానని ప్రకటించాడు రాజీనామా చేసినవారిని ఆరేళ్ళపాటు పార్టీ నుంచి 'బహిష్కరించ' గలమని ప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధి నేడు అన్నారు

అద్దంకి నియోజక వర్గానికి కమ్యూనిస్టు అభ్యర్థి

విజయవాడ, జనవరి 8

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా అద్దంకి శాసనసభ నియోజకవర్గానికి శ్రీ పాటిబండ్ల రంగనాయకులుగారిని కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యాలయం ఒక ప్రకటన చేసింది

కలకత్తా విశ్వవిద్యాలయం

ఉపాధ్యక్షులు లేనందువల్ల ఆందోళన

కలకత్తా, జనవరి 7

కలకత్తా విశ్వవిద్యాలయానికి ప్రస్తుతం ఉపాధ్యక్షులు లేనందువల్ల ఉత్పన్నమైన పరిస్థితులు ఇక్కడ విద్యావేత్తల్లోనూ, విద్యార్థుల్లోనూ ఆందోళనను కలిగిస్తున్నాయి.

ముగ్గురితో కూడిన పానెల్‌ను విశ్వవిద్యాలయ సిండికేట్ ఛాన్సలర్‌కు సమర్పించితే వారిలో ఒకరిని ఛాన్సలర్ నియమించుతారు గత డిసెంబరు 26 వ తేదీన సిండికేట్ సమావేశం జరిగినప్పటికీ ఒక నిర్ణయానికి ఆ సమావేశం రాలేకపోయింది

ఉపాధ్యక్షుడు లేనందువల్ల అనేక అత్యవసర సమస్యలు అపరిష్కృతంగా నిలిచిపోయివున్నాయి. వాటిలోజనవరి నెల్లో సాధారణంగా జరగవలసిన స్నాతకోత్సవం ఒకటి.

ఆక్రమిత కాశ్మీర్‌పై దాడి జరగవచ్చుని బ్రిటిష్ పత్రిక వ్యాఖ్య

లీడ్స్, జనవరి 8

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌పై తగిన సమయం వచ్చిందని భావించగానే భారతదేశం దాడి చేస్తుందనే "భయాన్ని" యార్క్‌షైర్‌పోస్ట్ అనే బ్రిటిషు మితవాద పత్రిక నేడు వెలిబుచ్చింది.

కాశ్మీర్‌లో సైనిక సంఘర్షణ తేలికగా విస్తరిస్తుందని ఆ పత్రిక అభిప్రాయం వెలిబుచ్చింది.

ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:

"పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దుపై భారత సేనలు మోహరించబడ్డాయన్న పాకిస్తానీ వార్తలను న్యూఢిల్లీలోని అధికారులు నిన్న ఖండించారు కాని పాకిస్తాను భయపడడంలో ఆశ్చర్యం లేదు.

పోర్చుగీసు గోవాను 'విముక్తి' చేసిన భారతసేనలు, టాంకులు, బాంబులు ప్రమాదకర సైగనే భావించాలి. పాకిస్తాన్‌కు చెందిన కాశ్మీర్ "విముక్తి" ప్రయత్నం సంభవమే ఇది నిస్సందేహంగా శ్రీ నెహ్రూ పక్కలోబల్లెం వలె ఉంది. ఆయన ఓర్మికూడా నశించి ఉండవచ్చు.

రాజకీయంగా, సైనికంగా తగినసమయం వచ్చిందని భావించగానే భారతదేశం దాడి (ఆక్రమితకాశ్మీర్‌పై) చేస్తుందని భయపడడానికి అన్ని కారణాలు ఉన్నాయి కాని కాశ్మీర్‌పై భారతదేశం దాడిచేయడం పశ్చిమ రాజ్యాలకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది పాకిస్తాను కామన్వెల్తు సభ్యరాజ్యం కాక, ఆగ్నేయాసియా సంధి సంస్థలోను, మధ్య ఆసియా సంధి సంస్థలోనుసభ్యురాలు ఇవిగాక ఇతర రక్షణసంధులలో కూడా పాకిస్తాన్‌కు సభ్యత్వముంది" అని ఆ పత్రిక వ్రాసింది

ఆంధ్రప్రదేశ్ పశువైద్యుల, అసిస్టెంట్ సర్జన్ల మహాసభ

పశుసంవర్ధకమంత్రిచే ప్రారంభోత్సవం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జనవరి 8

ఆంధ్రప్రదేశ్ పశువైద్యుల, అసిస్టెంటు సర్జన్ల అసోసియేషన్ మహాసభలకు పశు సంవర్ధకశాఖ మంత్రి శ్రీ యం. నరసింగరావుగారు నేటి ఉదయం ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

బియ్యం మిల్లుల యజమానుల సంఘ భవనంలో జరిగిన యీ సభలకు పశువైద్యుల సంఘ అధ్యక్షులు శ్రీ అహమ్మద్ హుస్సేన్‌గారు అధ్యక్షత వహించారు.

• పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరక్టరు శ్రీ సి. కృష్ణారావుగారుసందేశాలను చదివారు.

ఆహ్వాన సంఘఅధ్యక్షులు శ్రీ డి. సంజీవిరెడ్డిగారు అతిథులకు స్వాగతం చెప్పి, ఈ శాఖలో పనిచేసేవారికి తగిన సౌకర్యాలు, హోదా లేకపోవటం చాలాఆందోళన కల్గిస్తోందన్నారు.

ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగులతో సమానంగా చూడటంలేదనీ, 1958లో జరిగిన వేతన నిర్ణయంలో ఇతర శాఖలలోని ఉద్యోగులకంటే తక్కువస్కేలు నిర్ణయించారనీ ఇది అన్యాయమనీఅన్నారు.

పశువైద్య కళాశాలలో పని చేసే అధ్యాపకులకు కూడా తక్కువజీతాలు నిర్ణయించారని తెలియజేశారు.

పశు సంవర్ధకశాఖలో పాలసరఫరా శాఖ ఒక భాగమనీ, దీనిని విడదీయరాదనీ కోరారు. వ్యవసాయ శాఖలో మాదిరిగా, పశుపోషణ, పాల ఉత్పత్తి సాంకేతికజ్ఞానం, అభ్యాసం, పశువ్యాధుల నిరోధకం మొదలైనవన్నీ ఒకే శాఖ క్రింద వుండేటట్లు చూడాలన్నారు.

"పశు సంపద" పత్రికను తిరిగి ప్రచురించేందుకు పూనుకోవాలన్నారు.

అధ్యక్షులు శ్రీ హుస్సేన్‌గారు తమ అధ్యక్షోపన్యాసంలో ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు పోస్టు గ్రాడ్యుయేట్సు కోర్సును ఆంధ్రప్రదేశ్‌లో వెంటనే ప్రారంభించాలని కోరారు

హైదరాబాదులో కేంద్ర పరిశోధనా సంస్థను స్థాపించి, రాష్ట్రంలో వైద్యుల పరిశోధనకు ఎక్కువగా సహాయం చేయాలన్నారు ఈ సంస్థలో కేంద్ర పశు సంవర్ధక, పశువైద్య పరిశోధనలు చేయుటానికి వీలుండాలన్నారు.

బి. ఎ ఎస్, బి యం. యస్ సర్వీసుల వలెనే వెటర్నరీలో కూడా బి వి యస్. సర్వీసును ఏర్పాటు చేయాలన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినందుకు తమ సంతోషాన్ని తెలియజేశారు

పశుసంవర్ధక అసిస్టెంటు సర్జన్ల సర్వీసు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్ ఎస్. కృష్ణమూర్తిగారుస్వాగత పత్రం సమర్పించారు

మంత్రి శ్రీ నరసింగరావుగారు ప్రసంగిస్తూ, పశువైద్యుల సమస్యలను గురించి ప్రభుత్వం సానుభూతితో ఆలోచిస్తుందన్నారు. ఈ శాఖలో పనిచేసేవారికి విశ్వాసం కల్గించటానికి ప్రయత్నం చేయాలన్నారు.

జీతాలనుబట్టిగాక, సేవను బట్టి గౌరవం వుండాలన్నారు. వైద్యుల మధ్య తారతమ్యం చూడకూడదన్నారు.

జాతీయ ఐక్యతకు తోడ్పడండి

ముస్లింలకు ముస్లిం నాయకుని విజ్ఞప్తి

కాన్పూరు, జనవరి 7

ముస్లింలంతా విచ్ఛిన్నకర ధోరణులకు దూరంగా నిలబడి జాతీయ, భావసమైక్యతలను పెంపొందింపచేయడానికి హృదయపూర్వకంగా కృషి చేయవలసిందిగా జమాయత్ - ఉల్ - ఉలేమా నాయకుడు మౌలానా హిఫ్జుల్ రెహమాన్ నేడు విజ్ఞప్తిచేశారు

జమాయత్-ఉల్-ఉలేమా కాన్పూరు శాఖ మహాసభలో ప్రసంగిస్తూ రెహమాన్ ఇంకా ఇలా అన్నారు

"జాతీయ సమైక్యతను సాధించడం నేడు అత్యంతావసరమైంది. అందుకొరకు కృషిచేయడమే ప్రతి భారతీయుని కర్తవ్యం.

మతానికి స్థానమున్నది. అయితే అది జాతీయ లక్ష్యాలకు అడ్డు రాకూడదు. జాతీయ సమైక్యత అనేది ప్రధానంగా సాంఘిక సమస్యగాని రాజకీయ సమస్య కాదు.

తాము తక్కువ అనే మనస్తత్వం ముస్లింలు వదలిపెట్టాలి. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, లౌకిక నీతి ముస్లింలకు రక్షణ కంటిది

మైనారిటీవర్గాల శ్రేయస్సును కాంక్షించే బాధ్యత మెజారిటీ వర్గాలకున్నది అలాగే మైనారిటీవర్గాలకుకూడ కొన్ని బాధ్యతలున్నాయి."

శ్రీ యస్ యం బెనర్జీ మాట్లాడుతూ, రాజకీయాలతో మతాన్ని ముడిపెట్టాలనుకున్నప్పుడల్లా విచ్ఛిన్నకరశక్తులు పుంజుకొంటాయని అన్నారు. మతకలహం వచ్చినప్పుడల్లా బాధపడింది పేదవర్గాలేననీ, ధనికులు ఎలాంటి బాధలు అనుభవించలేదనీ కూడా శ్రీ బెనర్జీ చెప్పారు.

శ్రీ గోపాలరెడ్డి స్వస్థత

మద్రాసు, జనవరి 8

మద్రాసు జనరల్ ఆస్పత్రిలో చేరిన కేంద్ర గృహవసతుల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఆరోగ్యం నేడు కొంత మెరుగైందని తెలుస్తున్నది వీరిని నేడు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె కామరాజ్ పరామర్శించివచ్చారు

సిలోన్ రేడియో సిబ్బంది బర్తరఫ్

కొలంబో, జనవరి 8

జనవరి 4న సెలవుపెట్టకుండా గైరుహాజరైనందుకు సిలోన్ రేడియో సాంకేతిక ఉద్యోగులు సుమారు వంద మందికి బర్తరఫ్ నోటీసులు అందజేశారు.

ఆరోజున సాంకేతిక సిబ్బంది అకస్మాత్తుగా సమ్మె చేయుడంవలన ప్రసార కార్యక్రమానికి మూడు గంటలపాటు అంతరాయం కలిగింది ఆ తరువాత, విధ్వంసక చర్యలు జరపారనే ఆరోపణపై 8 మంది సాంకేతిక సహాయోద్యోగులను అరెస్టు చేశారు

పశ్చిమ ఇరియన్‌పై ఐరాసకు ఫిర్యాదు

ఆస్ట్రేలియా ఆలోచన

కాన్‌బెర్రా, జనవరి 8

పశ్చిమ ఇరియన్‌పై ఇండొనీషియా, హాలెండు సంఘర్షణను దిగకుండా నివారించడానికి ఐరాసు జోక్యం తీసుకోవాలని ఆస్ట్రేలియా అడుగవచ్చునని "మెల్బోర్న్ హెరాల్డు" అనే పత్రిక వ్రాసింది.

పశ్చిమ ఇరియన్ సంక్షోభంపై చర్చించడానికి ఆస్ట్రేలియా మంత్రివర్గం గురువారంనాడు సమావేశమవుతుందని ప్రధాని మెంజీస్ నేడు ప్రకటించారు. మంత్రివర్గ సమావేశం అనుకున్నదానికంటె ఒకవారంరోజులు ముందుగా సమావేశమవుతున్నది.

దక్షిణ వియత్నాంకు విదేశీ సేనలు

కమ్యూనిస్టు గెరిల్లాలపై యుద్ధానికి అమెరికా, థాయిలెండు, దక్షిణకొరియా, కొమింటాంగ్ మురాలు సేనలు పంపడానికి సంసిద్ధత

వాషింగ్టన్, జనవరి 8

కమ్యూనిస్టు గెరిల్లాలపై యుద్ధం జరపడానికి సేనలను పంపిస్తామని అమెరికా, థాయిలెండు, దక్షిణ కొరియా, కొమింటాంగు ముఠాలు దక్షిణ వియత్నాం అధ్యక్షుడు డీన్‌దియంకు సంసిద్ధతను తెలియజేశాయని డీన్‌దియం సోదరుడు, రోమన్ కేథలిక్ మతగురువు అయిన డీన్‌థుక్ నేడు వెల్లడించారు

రెండుమాసాల క్రిందటనే అమెరికా సేనలను పంపిస్తానని తన సోదరుడికి తెలియజేసిందని ఆయన చెప్పారు. కాని వియత్నామీయులే పోరాడాలని డీన్‌దియం భావించినందున అమెరికా ప్రతిపాదనను ఆమోదించడానికి వెనుకాడారని తెలియజేశారు. అమెరికా సేనల సహాయాన్ని ఆమోదించాలా లేదా అనే విషయమై డీన్‌దియం ఇంకా అంతిమనిర్ణయం చేయవలసి ఉన్నదని డీన్‌థుక్ తెలియజేశారు.

దక్షిణవియత్నాం పోరాటంలో అమెరికా "ఇంజనీరు" మృతి

సైగాన్, జనవరి 8

సైగాన్‌కు 20 కిలోమీటర్ల దూరంలో కమ్యూనిస్టు గెరిల్లాలు మాటువేసి దాడిచేసిన సందర్భంలో తీవ్రంగా గాయపడిన ఒక అమెరికా "ఇంజనీరు" మరణించాడని అధికార వర్గాలు నేడు తెలియజేశాయి. ఒక విమానాశ్రయ నిర్మాణంలో ఈ "ఇంజనీరు" పనిచేస్తున్నాడట గెరిల్లాలపై దక్షిణ వియత్నాం ప్రభుత్వం జరుపుతున్న యుద్ధానికి అమెరికా సైనిక సహాయం ఇస్తున్న విషయం పాఠకులకు విదితమే.

సమస్య పరిష్కృతికి ఫిలిప్పైన్స్ యత్నం

మనీలా, జనవరి 8

పశ్చిమ ఇరియన్ సమస్య శాంతియుతంగా పరిష్కారానికి తోడ్పడేందుకు ఇండొనీషియా, హాలెండులతో ఫిలిప్పైన్స్ సంప్రదిస్తుందని ఫిలిప్పైన్స్ ఉపాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ పెలాయెజ్ నేడు అన్నారు. కాని ఈ దశలో తాము మధ్యవర్తిత్వం మాత్రం జరపబోమని ఆయన అన్నారు.

దక్షిణ మండలంపై యం. సి. సి. గెలుపు

బెంగుళూరు, జనవరి 8

యం. సి సి జట్టు నేడు ఆట చివరి రోజున దక్షిణ మండల జట్టును 87 పరుగులతో ఓడించింది.

స్కోరు వివరాలు.

యం సి సి మొదటి ఇన్నింగ్సు 198, రెండవ ఇన్నింగ్సు రెండు వికెట్లకు డిక్లేర్ చేయగా 192.

దక్షిణమండలం. మొదటిఇన్నింగ్సు 182, రెండవఇన్నింగ్సు 216 (నజరత్ 65, జగన్నాథ్ 52, మిల్ఖాసింగ్ 88)

విజయవాడ లయన్స్ క్లబ్ చే శిశువైద్యశాల నిర్వహణ

విజయవాడ, జనవరి 8

విజయవాడ లయన్స్‌క్లబ్ నిర్వహించే "శిశువైద్యశాల"ను స్థానిక స్వపరిపాలనాశాఖా మంత్రి శ్రీ యం. నరసింగరావుగారు నేటి సాయంత్రం యిక్కడ ప్రారంభోత్సవం చేశారు

స్థానిక లయన్స్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ యస్. కృష్ణమోహన్‌గారు అతిథులకు స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ నరసింగరావుగారు క్లబ్ చేస్తున్న కృషిని కొనియాడారు. బీద పిల్లలకు ఉచితంగా మందులు యివ్వటంతో వైద్యశాలను ప్రారంభించారు.

కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ యస్. యస్. చారిగారు వందన సమర్పణ చేశారు

ఈ వైద్యశాల ప్రస్తుతం రెండు రోజులపాటు నడుస్తుంది. సరస్వతీ సినిమాహాలు ప్రక్కనవున్న గుజరాతీ మండలి భవనంలో 9, 10 తేదీలలో సాయంత్రం రెండుగంటలనుండిఅయిదు గంటల వరకు 5 సంవత్సరాల లోపు బీద పిల్లలను పరీక్షచేసి, ఉచితముగా మందులు యిస్తారు.

ఈ సందర్భంలో స్థానిక అనాథ శరణాలయంలోని పిల్లలకు లయన్స్‌క్లబ్ తరఫున దుస్తులను బహూకరించారు

అంతకుముందు అల్పాహార విందు చేశారు (వి వి)

తాను పోటీచేస్తున్న అలహాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో పర్యటించి ప్రధాని నెహ్రూ ఢిల్లీకి చేరుకున్నారు.

జర్మనీ సమస్యపై ప్రత్యక్షంగా సంభాషణలు

ప. జర్మనీకి రష్యా సూచన

బాన్, జనవరి 8

జర్మనీ సమస్యపై ప్రత్యక్షంగా ఉభయదేశాలు సంభాషణలు జరపాలని పశ్చిమజర్మనీకి సోవియట్ యూనియన్ సూచించినట్లు నేడిక్కడ అధికారయుతంగా ప్రకటించారు

మాస్కోలోని పశ్చిమ జర్మనీ రాయబారికి గత నెల అందజేయబడిన ఒక మెమొరాండంలో సోవియటు యూనియను ఈ సూచన చేసింది.

జర్మనీ ఏకీకరణలో పశ్చిమ జర్మనీ మిత్రదేశాలకు ఆసక్తిలేదని ఈ మెమొరాండంలో సోవియటు యూనియను తెలియజేసింది

20 పేజీలుగల ఈ మెమొరాండంలోని కొన్ని వివరాలను పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ముఖ్య ప్రతినిధి పత్రికా గోష్ఠిలో వెల్లడించాడు ఇదొక అనధికార పత్రమని, దౌత్యపద్ధతులప్రకారం దానికి జవాబివ్వవలసిన అగత్యంలేదని ఆ ప్రతినిధి చెప్పాడు

ఒకవేళ పశ్చిమజర్మనీ జవాబివ్వదలచుకుంటే, అది మిత్రదేశాలతో చర్చించిన మీదటనే జరుగుతుందని ఆయన తెలియజేశాడు మెమొరాండంలోని విషయాలు మిత్రదేశాలకు ఇదివరకే వెల్లడించినట్లు చెప్పాడు.

పశ్చిమదేశాల మైత్రిని బలహీనపరచడానికి ఈ మెమొరాండం ఒక ఎత్తని ఆయన చిత్రించాడు. దానిలో వాడిన భాష కటువుగా లేదని, ఈ మధ్య పశ్చిమదేశాలకు వ్రాసిన లేఖలలో ఉన్నట్లు పశ్చిమ జర్మనీ సైనికతత్వంపై దాడులు లేవని ఆయన అన్నాడు

కువైత్ సాయం

కువైత్, జనవరి 8

ఇతర అరబ్ దేశాలకు ఆర్థిక సహాయం చేయడానికి తమ ప్రభుత్వం నిధిని ఏర్పాటు చేస్తున్నదని కువైత్ ఆర్థికమంత్రి అల్ సబ్బా నేడు ప్రకటించారు అరబ్బు సోదరులపట్ల తాను బాధ్యతలను నిర్వర్తించడానికి ఈనిధి ఏర్పాటైందని ఆయన అన్నారు. ఈ నిధికి ప్రారంభంలో సుమారు 65 లక్షల పెట్టుబడి ఉంటుంది.

అలహాబాద్‌లో నెహ్రూ ఎన్నికల ప్రచారం

స్వంత నియోజకవర్గంలో

అల్లాహాబాద్, జనవరి 8

ప్రధాని నెహ్రూ నేడు దేశ వ్యవహారాలమంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి పోటీచేస్తున్న పార్లమెంటరీ నియోజకవర్గంలోనూ, తన నియోజకవర్గంలోనూ ఎన్నికల ప్రచారం చేస్తూ నాలుగు సభల్లో ప్రసంగించారు.

దేశాన్ని పునర్నిర్మించే చారిత్రాత్మక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కాంగ్రెసుకే వోటు చేయాలని ఆయన కోరారు.

ఆయనతోపాటు శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రికూడా పర్యటించుచున్నారు ప్రజాసోషలిస్టుపార్టీ, జనసంఘంవారు మతం పేరుతో చేస్తున్న ప్రచారానికి మోసపోవలదని ఆయన వోటర్లకు హెచ్చరిక చేశారు.

ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ "భారత్" అంటే భారతీయ ప్రజలనే అర్థంగాని, దేశంలోని నదులు, కొండలూ కాదని రైతులు తెలుసుకోవాలని అన్నారు.

దేశం త్వరితగతిని అభివృద్ధి చెందాలంటే ప్రతిఒక్క బాలిక, బాలుడు స్కూలుకు వెళ్లాలనీ, తెలివిగలవారు ఉన్నతవిద్యను కూడా అభ్యసించాలనీ ఆయనకోరారు.

స్త్రీలుకూడా హెచ్చుగా చదువుకొన్నప్పుడే దేశాన్ని బాగుచేయడానికి వీలవుతుందన్నారు.

స్వార్థపరవర్గాలు మతం పేరుతో చేసే ఎన్నికల ప్రచారానికి మోసపోవద్దనీ, హిందూ, ఇస్లాం, క్రైస్తవ, తదితర మతాలూ భారతదేశానికి సంబంధించినవేననీ, ఒకరిమతాన్ని మరొకరు గౌరవించుకోవాలని ఆయన హితవు చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లోని సభల్లో మాట్లాడి రాత్రికి ఆయన ప్రొద్దుపోయిన తరువాత అల్హాబాద్‌కు చేరుకొన్నారు రేపుదయం విమానంలో ఆయన ఢిల్లీకి వెళ్ళిపోతారు

రైల్వేల్లో పొదుపునకు 630 సూచనలు

రైల్వే పనివారినుండి

న్యూఢిల్లీ, జనవరి 7

రైల్వే సామగ్రి ఉత్పత్తిలో పొదుపు గురించి, సామర్థ్యాన్ని పెంచడంగురించి 1960-61 లో దేశంలోని వివిధ ప్రాంతాల రైల్వే కార్మికులు 630 సూచనలు అందజేశారు ఇందులో 85 సూచనలు ఆమోదించబడినాయి ఇందువలన ఏటా రు. 68 వేలు ఆదా అవుతుంది అంతేగాక పనిగంటలు కూడా తగ్గుతాయి. వెల్డర్లు, ఫిట్టర్లు, మెకానిక్కులు మొదలైనవారితో సహా వివిధ తరగతుల పనివారు ఈ సూచనలు పంపారు. ఈ సూచనలు పంపినవారికి బహుమతులు, జీతాల పెంపకం, అభినందన ఉత్తరాలు లభించాయి.

రాజమండ్రిలో కమ్యూనిస్టు అభ్యర్థికి కార్మికులతోడ్పాటు

రు. 3000 లకు పైగా విరాళం వాగ్దానం

రాజమండ్రి, జనవరి 4

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరిగారి విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని కొందరు అభిమానులు, సానుభూతిపరులు కలిసి ఒక కారు కొని ఇచ్చారు. ఈ ఎన్నికలలో కారుకు అయ్యే పెట్రోలుఖర్చు గైరా ఖర్చులకు భూరి విరాళం వాగ్దానం చేశారు.

స్థానిక కార్మిక సంఘాలలో ప్రధానంగా జట్టుకార్మికసంఘం రు 1016 లు, రిక్షావర్కర్సుయూనియన్ రు 1016లు అల్యూమినియం వర్కర్సు కో - ఆపరేటివ్ ఫ్యాక్టరీ కార్మికులు - స్టాఫ్ కలిసి రు 516 లు, ఇతర కంపెనీలలో పనిచేసే అల్యూమినియం కార్మికులు రు 500 లు ఇస్తామని వాగ్దానం చేశారు. ఏరలో జట్లకార్మిక సంఘం రు 825 లు సంఘ కోశాధికారిద్వారా ఇచ్చారు

ఈ సందర్భంలో పై కార్మిక సంఘాల సమావేశాలు- వారివారి ఆఫీసులలో జరిగాయి 'విశాలాంధ్ర' సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ప్రభాకరచౌదరి, జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదపాటి వెంకట్రావు, పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ జె. యస్ బాలాజీదాస్‌గార్లు పాల్గొన్నారు. శ్రీ రాజగోపాలరావుగారు నేటి రాజకీయ పరిస్థితులను వివరించారు.

స్థానిక టౌన్‌హాలులో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరిగారి అధ్యక్షతన ఎన్నికల ప్రచార ప్రారంభోత్సవ సభ జరిగింది. శ్రీ జె ఎస్ బాలాదాస్‌గారు స్వాగతం చెప్పారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు కాంగ్రెస్ పరిపాలనలో పన్నుల భారం, నిరుద్యోగం, లంచగొండితనం రోజురోజుకు ఎలా పెరిగిపోతున్నదీ వివరించారు.

250 సైకిళ్లతో ప్రచారయాత్ర

సామర్లకోట, జనవరి 8

సామర్లకోట నియోజకవర్గ కమ్యూనిస్టు ఎన్నికలకమిటీ యాజమాన్యాన నిన్న ఉదయం 8 గంటలనుండి రాత్రి 9 గంటలవరకూ సామర్లకోట, పిఠాపురం శాసనసభల నియోజకవర్గాలలో సైకిల్ ర్యాలీద్వారా ప్రచారం జరిగింది

ఈ యాత్ర సామర్లకోటలో 150 సైకిళ్ళతో ప్రారంభమై క్రమంగా 250 సైకిళ్ళవరకూ పెరిగింది. సైకిల్ ర్యాలీ ప్రచార యాత్ర సామర్లకోట శాసనసభ నియోజకవర్గంలోని సామర్లకోట, ఉండూరు, గొంచెల, అచ్చంపేట, వెంకటాపురం, గోర్స, పండూరు, కొమరగిరి, తిమ్మాపురం, కొత్తపల్లి, ఉప్పాడ, కొండెవరం, నవకొండెవరం గ్రామాల్లోనూ, పిఠాపురం శాసనసభా నియోజకవర్గంలోని, పిఠాపురం మునిసిపల్ ప్రాంతం, కుమారపురం, జల్లూరు, ఫకీరుద్దీన్ పాలెంలమీదుగా జయప్రదంగా సాగింది

"శ్రీ పుండవల్లి నారాయణమూర్తి, డాక్టరు చెలికాని రామారావులకే మీ వోట్లు" అనే నినాదాలు ఇచ్చారు యాత్రాదళంవారికి శ్రీ రావు వెంకట జగ్గారావు (మాజీ శాసనసభ్యులు) భోజనసదుపాయాలు ఏర్పాటుచేశారు

కులం నుండి వెలివేయడాన్ని నిషేధిస్తూ బొంబాయి ప్రభుత్వం చేసిన చట్టం చెల్లనేరదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది

నెల్లూరువిద్యార్థులపై బాష్పవాయువు

విద్యార్థుల ప్రదర్శన ఫలితంగా జి. టి. ఎక్స్‌ప్రెస్ నిలిపివేత : సమ్మెకొనసాగింపు

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, జనవరి 9

వెంకటేశ్వర యూనివర్శిటీ అధికారులు తమ కోర్కెలను అంగీకరించనందున నిన్న యిక్కడ వి. ఆర్ కాలేజి విద్యార్థులు సంపూర్ణంగాసమ్మెచేశారు విద్యార్థులు జట్లు జట్లుగా నెల్లూరు రైల్వేస్టేషన్‌వద్ద రైలుపట్టాల కడ్డంగా పైఠాయించినందున మద్రాసు - ఢిల్లీ జి టి. ఎక్స్‌ప్రెస్ రెండు గంటలసేపు నిలిచిపోయింది పోలీసులు విద్యార్థులపై బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీఛార్జి చేశారు అటుపిమ్మట 35 మంది విద్యార్థులను పోలీసులు నిర్బంధించి తరువాత విడుదల చేశారు రైల్వేస్టేషనువద్ద జరిగిన సంఘటనలో కొంతమంది పోలీసులు ఒకవిద్యార్థి గాయపడినట్లు పి. టి. ఐ. వార్తాసంస్థ తెలుపుతూంది

పోలీసుల చర్యను నిరసిస్తూ విద్యార్థులు పెద్ద ఊరేగింపు జరిపారు. సమ్మె నేడుకూడా సాగుతోంది.

రోజుకు రెండు పరీక్షలుండరాదనీ, ప్రీ యూనివర్శిటీలోనున్న హ్యూమనిటీస్ ఎచీవ్‌మెంటుస్, మూడేళ్ల డిగ్రీకోర్సులోని జనరల్ ఎడ్యుకేషన్‌లను పాఠ్యాంశాలనుండి ఎత్తివేయాలనీ, విద్యాబోధన తెలుగులోనే ఉండాలనీ ఉత్తీర్ణులైనవారిని గ్రేడులవారీగా విభజించడానికి బదులు మునుపటి పద్ధతినే అవలంబించాలనీ కోరుతూ దాదాపు నెలరోజులనుండి శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ అనుబంధ కాలేజీల విద్యార్థులు సమ్మెచేస్తున్న విషయం పాఠకులకు విదితమే

విద్యార్థుల ప్రదర్శనల ఫలితంగా రైళ్ళు నిలిచిపోయిన ఉదంతం ఈవారములో ఇది రెండవసారి. జనవరి 5 వ తేదీన బెంగుళూరు సికింద్రాబాద్ రైలు అనంతపురంలో విద్యార్థుల ప్రదర్శనల ఫలితంగా కొంతసేపు నిలిచిపోయింది

కేరళలో లోక్ సభకు పి. యస్. పి. అభ్యర్థులు

తిరువనంతపురం, జనవరి 8

అవిభక్త మద్రాసు రాష్ట్రంలో మాజీ మంత్రి శ్రీ కె ఆర్ కిరణ్‌ను తన అభ్యర్థిగా కాసర్‌గోడ్ లోక్‌సభ నియోజకవర్గానికి నిలబెట్టామని ప్రజాసోషలిస్టు పార్టీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

అంబలపూజి నియోజకవర్గానికి మరారికులంకు చెందిన శ్రీ వేలీ జాన్ నిలుచుంటారన్నారు.

శ్రీ పట్టం కృష్ణపిళ్లైను, డా॥ కె బి మీనన్‌ను ఇదివరకే వరుసగా తిరువనంతపురం, బడగర నియోజక వర్గాలకు నిలబెట్టారు.

కాంగ్రెసు- పి ఎస్.పి.ల ఒప్పందం క్రింద పి. ఎస్ పి నాలుగు నియోజకవర్గాలలోను, తక్కినవాటిల్లో కాంగ్రెసుఅభ్యర్థులనువుంచుతున్నారు

పంజాబ్ బస్ ప్రమాదంలో 8 మంది మరణం

అంబాలా, జనవరి 8

నేడు ప్రాతఃకాలం ఢిల్లీకి సుమారు 50 మైళ్ళ దూరాన గ్రాండ్‌ట్రంక్ రోడ్ మీద అమృతసర్ పోయే పంజాబు రోడ్‌వేస్ బస్సును రెండులారీలు ఢీకొన్నందున 8 మంది అక్కడికక్కడే మరణించారు, మరొక ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ చనిపోయిన వారిలో నలుగురు ప్రయాణీకులనీ, మిగతా నలుగురిలో ఒకలారీ ఓనరు, డ్రైవరు, క్లీనరు వున్నారనీ ఇక్కడికి సమాచారమందింది. లారీ తుత్తునియ లైనట్టు తెలిసింది.

హాలెండులో రైలు ప్రమాదం

87 మంది మృతి, 50 మందికి గాయాలు

హాలెండు (ఓర్డన్), జనవరి 8

దట్టంగావ్యాపించిన పొగమంచులో నేటి ఉదయం యెదురు బొదురుగా వస్తున్న రెండు రైళ్ళు ఢీకొన్నందున 87 మంది చనిపోయారనీ, 50 మంది గాయపడ్డారని లెక్కించినట్లు రైల్వే అధికారులు తెలియజేశారు. రెండు రైళ్ళలోనూ మొత్తం 500 మంది ప్రయాణీకులు ఉన్నారు

ఉట్రెక్ట్‌నుండి రోటర్‌డాం కు వెడుతూన్న రైలు, రోటర్‌డాంనుంచి ఆంస్టర్‌డాంకు వెడుతున్న రైలును గుద్దుకొని కట్టపైనుంచి క్రిందికి పడిపోయింది.

ఇండొనీషియాపై ఇండియా గెలుపు

అహమ్మదాబాద్, జనవరి 8

ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ హాకీ పోటీలలో ఇండొనీషియాను భారతదేశం నేడు 11 గోలులతో ఓడించింది. ఇండొనీషియా ఒక్క గోలుకూడా చేయలేదు.

భారత జట్టు ఆట ప్రథమార్థంలో 7 గోలులు, ద్వితీయార్థంలో తతిమ్మా గోలులు చేసింది.

పశ్చిమ ఇరియన్ సమస్యపై హాలెండ్ రాయబారి ప్రకటన

మెల్‌బోరన్, జనవరి 8

పశ్చిమ ఇరియన్ విముక్తికి తగ్గ సైనికబలం ఇండొనీషియాకు వుండవచ్చుగాని అది దానికి చిక్కు వ్యవహారమే కాగలదని ఆస్ట్రేలియాలోని నెదర్లెండ్సు రాయబారి డాక్టరు శ్రీ బూన్ ఇక్కడ నేటిరాత్రి అన్నారు

పశ్చిమ ఇరియన్‌లోని డచ్చివారి సంఖ్యకన్నా సైనికంగా ఇండొనీషియాకే పైచేయి అని ఆయన ఆరోపించాడు అవసరమైతే అక్కడినుండి యీ యూరోపియన్లను తరలించడానికి యేర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు పశ్చిమ ఇరియన్ విషయంలో హాలెండుకు బయటివారి సహాయమేమీ లేదని ఆయన అన్నారు. పశ్చిమ ఇరియనుకు ఏదైనా సంభవిస్తే అది తమకన్న ఆస్ట్రేలియాకు ప్రధాన సమస్య కాగలదన్నారు ఇప్పటికన్నా అయిదు సంవత్సరాల క్రితమైతే ఆస్ట్రేలియా ఇంకా గట్టి వైఖరి అనుసరించి ఉండేదన్నారు.

పశ్చిమ ఇరియన్ స్వాతంత్ర్యం కావాలనీ, స్వయంనిర్ణయాధికారం వుండాలనీ హాలెండ్ కోరుతుందన్నారు

మూడు మాసాలలో రివర్ బోర్డుల స్థాపన

న్యూఢిల్లీ, జనవరి 8

అంతర్రాష్ట్రీయ నదులను,నదీలోయలను అభివృద్ధి పరచి సక్రమంగా నిర్వహించడంకోసం భారతప్రభుత్వం వచ్చే మూడుమాసాలలో రివర్ బోర్డులను ఏర్పాటు చేయనున్నది

ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు వ్రాసిందనీ, రాష్ట్రాలనుండి సమాధానాలు రావడంతోటే యీ బోర్డులను గురించి నిర్ణయిస్తారనీ అంటున్నారు.

టెండరు నోటీసు

కేసరపల్లి పంచాయతీ

కృష్ణా జిల్లా, గన్నవరము తాలూకా కేసరపల్లి పంచాయతీ ఏరియాలోని యీ దిగువ పనులు చేయుటకు గాను 20-1-1962 తేదీ సాయంత్రం 4 గం. వరకు కేసరపల్లి పంచాయతీ ఆఫీసు వద్ద దిగువ సంతకము చేసిన వారిచే సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం 4-30 గం లకు హాజరైన కంట్రాక్టరుల సమక్షమున టెండర్లు తెరువబడును. సకాలమునకు రాని టెండర్లు, ధరావతు లేని టెండర్లు అంగీకరించబడవు కండిషనులు,యితర వివరములు ఆఫీసుపనిచేయు కాలములో తెలుసుకొన వచ్చును.

పని వివరం

1. జి. యస్ టి రోడ్డునుండి రామాలయము వరకు గల బజారుకు యిరువైపుల రివైనింగు వాలు కట్టుట, మరియు రబ్బిషు రోడ్డు వేయుట. ఎస్టిమేటు మొత్తం రు. 4800/-, ధరావతు రు. 240/-.

2 జి యస్. టి. రోడ్డు నుండి చెన్నూరి శేషావతారం యింటివరకు గల బజారుకు యిరువైపుల రివైనింగు వాలు కట్టుట మరియు రబ్బిషు రోడ్డు వేయుట ఎస్టిమేటు మొత్తం రు 3450/-, ధరావతు రు. 173/-.

3 చెన్నూరి శేషావతారం యింటి నుండి బండారు కిష్టయ్య యింటివరకు గల బజారుకు యిరువైపుల రివైనింగు వాలు కట్టుట మరియు రబ్బిషు రోడ్డు వేయుట ఎస్టిమేటు. రు 2270/-ధరావతు రు 114/-

4. శాస్త్రి వెంకటనరసయ్య యింటి నుండి పాలుప్పారు శ్రీరాములు యింటి వరకు గల బజారుకు యిరువైపుల రివైనింగువాలు కట్టుట మరియురబ్బిషు రోడ్డు వేయుట ఎస్టిమేటు రు2650/- ధరావతు రు 133/-

ప్రెసిడెంటు,
కేసరపల్లి పంచాయతీ.

రేడియో

గురువారం, జనవరి 11
శక 1883 పుష్య 21

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 [illegible], 6-35 భక్తిరంజని. లక్ష్మీ నరసింహ స్తోత్రం, 6-55 ప్రసారతరంగిణి, 7-0 తె. వా, 7-15 సంగీత శిక్షణ; 7-30 కాళహస్తి బాలసుబ్రహ్మణ్యం నాదస్వరం, 8-0 ఆం వా, 8-15 హిం వా, 8-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం. 10-25 క్రికెట్ కామెంటరీ, 11-40 స్కూ॥ పాఠాలు; 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికులకు (హై. కే); 1-0 నాదస్వరం 1-30 యూనివర్సిటీలకు. ప్రసంగం, 1-50 తె. వా; 2-0 విరామ సంగీతం, 2-10 క్రికెట్ కామెంటరీ, 5-25 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 గ్రామీ. వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 ప్రసంగం (హై. కే), 7-40 విరామ సంగీతం; 7-45 రాగం, తానం, పల్లవి (మ. కే); 8-30 రేడియో న్యూస్ రీల్ [ఢి కే], 8-40 లలిత సంగీతం, 9-0 ఆం. వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం (హై కే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్ - ఎ

405.4 మీ. (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని (వి కే), 6-55 కార్యక్రమ వివరణ; 7-0 తె. వా; 7-15 సంగీతశిక్షణ; 7-30 విజయవాడ కేం; 8-0 ఆం వా; 8-15 హిం. వా, 8-30 సంగీత పరిచయ కార్యక్రమం; 8-45 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 10-25 క్రికెట్ కామెంటరీ, 11-40 స్కూ॥ పాఠాలు (వి. కే), 12-10 స్కూ॥ పాఠాలు (ఉర్దూ); 12-30 కార్మికులకు - విద్యుత్ పరిశ్రమ ప్రసంగం; 1-0 బచ్చోం కేలియే, 1-30 రేడియో కళాశాల - (వి కే), 1-50 తె. వా, 2-0 హై బి. కలె, 2-10 ఉ వా; 2-20 హై బి కలె; 2-30 క్రికెట్ కామెంటరీ, 3-35 ప్రసార సమాప్తి

3-50 క్రికెట్ కామెంటరీ; 5-25 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 గ్రామీ. వా, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-0 తె. వా, 7-15 ఉర్దూలో కార్యక్రమం, 7-30 ఆధునిక ఆంధ్రలో చిత్రలేఖనము - ప్రసంగం, 7-45 రాగం, తానం, పల్లవి (మ కే), 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢి కే), 8 40 విరామ సంగీతం; 8-45 బడే గులాం అలీఖాన్, 9-0 ఆం. వా, 9-15 ఉ. వా; 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం- మంజరి (తెలుగు), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్ - బి

49 02 మీ (6120 కిలోసై)

ఉదయం: 6-30 హై. ఎ. కలె, 7-45 ప్రసార సమాప్తి.

8-0 హై ఎ. కలె, 8-45 ప్రసార సమాప్తి.

40 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 10-25 హై ఎ కలె; 12-10 [illegible], 12-30 హై. ఎ కలె, 1-0 తె నటరాజ్, 1-30 హై ఎ కలె, 2-0 తె. నటరాజ్, 2-30 హై. ఎ కలె; 4-35 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-0 హై. ఎ. కలె; 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 హై ఎ కలె, 9-0 ఆం వా, 9-15 లలిత సంగీత్, 9 30 హై. ఎ కలె; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
49 30 మీ (6085 కిలోసై)

ఉదయం: 6-45 మ ఎ కలె, 7-0 తె. వా 7-15 సంగీత మంజరి, 7-30 మ. ఎ కలె, 8-0 ఆం. వా, 8-15 ప్రసార సమాప్తి.

41 32 మీ. [7260 కిలోసై]

మధ్యాహ్నం. 10-25 క్రికెట్ కామెంటరీ - 5వ టెస్ట్, 12-30 మ. ఎ. కలె, 1-0 కదంబం, 1-30 ఆం వా, 1-40 గీతమంజరి, 1-50 తె. వా, 2-0 క్రికెట్ కామెంటరీ, 3-30 విరామసంగీతం; 3-45 క్రికెట్ కామెంటరీ, 5-25 ప్రసార సమాప్తి.

60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం. 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6-0 ఆం వా, 6-5 మ ఎ. కలె, 6-15 కార్యక్రమ వివరణ (తమిళం), 6-20 కామాక్షి సుబ్రహ్మణ్యం, 7-0 తె వా, 7-15 క్లారినెట్, పిటి. నిలయవిద్వాంసులు, 7-45 రాగం, తానం, పల్లవి, 8-0 శ్రోతలు కోరిన పాటలు, 9-0 ఆం వా, 9-15 హిందూదేశ చరిత్ర- ప్రసంగం, 9-25 వాద్యసంగీతం, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం- మంజరి[తెలుగు] (హై. కే), 10-30 ప్రసార సమాప్తి

తృతీయ ప్రణాళికలో కూడా చేనేత పరిశ్రమ బాగుపడే నమ్మకంలేదు

చేనేతపరిశ్రమ క్షేమాన్ని కోరే కమ్యూనిస్టుపార్టీని చేనేతప్రజలు ఎన్నికలలో బలపర్చవలెనని విజ్ఞప్తి

శ్రీ అల్లక తాతాచార్యులు
ప్రదేశ్ చేనేతసంఘ కార్యవర్గసభ్యుడు

రెండవ ప్రణాళికలో వచ్చిన అనుభవాలను గుణపాఠాలుగా తీసుకుని, మూడవ ప్రణాళికలో నైనా చేనేత పరిశ్రమను నేటి దుస్థితినుంచి తప్పించేందుకు భారత ప్రభుత్వం పూనుకున్నదా అంటే లేదు. మౌలికమైన మార్పులు లేకుండానే, మూడవ ప్రణాళిక కూడా రెండవ ప్రణాళిక స్వభావాన్నే దాదాపు అనుకరించింది. ఈ ప్రణాళికలో కూడ శ్రామిక ప్రజలపై అదనపు పన్నుల భారమూ, అధికధరల భారమూ, నోట్లముద్రణ భారమూ మోపబడింది. మరో వైపు, సామాన్య ప్రజల ఆదాయాభివృద్ధికి స్పష్టమైన పంథా లేదు. వివిధ రాష్ట్రాలలో ఇంతవరకూ తెచ్చిన అభివృద్ధి నిరోధక భూసంస్కరణల చట్టాలను రద్దుచేసి సక్రమమైన సంస్కరణలను తీసుకొచ్చే సంకల్పం కేంద్ర ప్రభుత్వానికి లేనందునను, ప్రజల వాడకపు వస్తువుల ధరల భారం తగ్గే సూచనలు లేకపోవడం చేతనూ, సాధారణ ప్రజలకు, మధ్య తరగతులకు ప్రస్తుత కొనుగోలుస్థాయి కూడా వుండదనేది స్పష్టం. ఈ విషయాన్ని కాంగ్రెసు ప్రభుత్వం కూడా పరోక్షంగా గుర్తించిందా అన్నట్లు, రెండవ ప్రణాళిక తలసరి వస్త్ర వినిమయ లక్ష్యాన్ని మూడవ ప్రణాళికలో (18½ నుంచి) 17½ గజాలుగా పేర్కొనింది.

నూలు - రంగులు - రసాయనాల ధరలను తగ్గించాలని చిరకాలంగా చేనేత కార్మికులు ఆందోళన చేస్తున్న విషయం ప్రభుత్వందృష్టిలో వున్నప్పటికీ అందుకు తగినచర్యలు మూడవ ప్రణాళికలో సూచించబడలేదు. సరికదా నూలుధరలపై పార్లమెంటులో ప్రతిపక్షం ప్రశ్నిస్తే, వాటి ధరలను మిల్లుయజమానులే ఐచ్ఛికంగా తగ్గించుకుంటారనే ఆత్మవిశ్వాసాన్ని కేంద్ర మంత్రి ప్రకటించారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థికవిధానంలో ధరల పెరుగుదల అనివార్యమని ఆర్థిక మంత్రి సెలవిచ్చారు దీన్నిబట్టి, మూడవప్రణాళికలో ముడిసరుకుల ధరలభారమైనా తగ్గుతుందనే ఆశలు కనుపించడంలేదు

కాబట్టి, కాంగ్రెసు ప్రభుత్వ విధానాలవల్ల జాతీయార్థిక రంగంలో చేనేత పరిశ్రమ సముచిత స్థానాన్ని పొందగలిగే సూచనలు కనుపించడంలేదు. ఈ ప్రభుత్వం కేవలం మిల్లు యజమానుల ప్రతినిధిగా వ్యవహరించి చేనేతపరిశ్రమ పతనాన్ని కోరుతోంది ఇలా చేస్తూనే చేనేతకు ఆర్థిక సహాయం [illegible] చేనేత కార్మికుల [illegible] చూరగొనేందుకు ప్రయత్నిస్తున్నదని మన పాత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. అందుచేత ఈ వ్యూహాన్ని భేదించి విముక్తులు కావడమే చేనేత వారి ఎన్నికల కర్తవ్యంగా వుండాలి కాంగ్రెసును ఓడించడమే ప్రధాన లక్ష్యంగా వుండాలి.

'స్టేట్ ట్రేడ్' విశిష్టత

చేనేతలో ఉత్పత్తికై "స్టేట్ ట్రేడ్" విధానాన్ని ప్రభుత్వం అమలు జరపాలని మనం కోరుతున్నాం. ఈ పద్ధతి అమలు జరిగినట్లయితే, చేనేతరంగంలో నిరుద్యోగం లేకుండా, ఈ పరిశ్రమ ఉత్పత్తిచేసిన బట్టను ప్రభుత్వమే టోకుగా తీసుకుని విడుదల చేస్తుంది ఈ బాధ్యతను నిర్వహించడంవల్ల ప్రభుత్వం కొంతగా వస్త్ర పరిశ్రమ రంగంలో కొన్ని చర్యలు తీసుకోవడం అనివార్యం కాగలదు. ఆ చర్యలు ఏమిటంటే, చేనేతవుత్పత్తిపని చెప్పాలంటే ఉత్పత్తి రంగాల ఉత్పత్తి కోటాలను సక్రమంగా పంచి వాటిని ఖచ్చితంగా అంటే చేనేత పరిశ్రమ ఉత్పత్తిశక్తిని పూర్తిగా వినియోగంలోకి తెచ్చే విధంగా మిల్లు - చేనేత పరిశ్రమలమధ్య ఉత్పత్తి కోటాలను సమన్వయం పర్చవలసియుంటుంది. చేనేత బట్టను ప్రభుత్వం టోకుగా తీసుకోవడంలో, తాను నిర్ణయించే రేటుకూడా, చేనేత కార్మికుల జీవన ప్రమాణానికి అనుగుణమైన ఆదాయాన్నిచ్చేదిగా వుండాలనే ప్రతిపాదన ముందుకు వస్తుంది. ఈ ప్రతిపాదన వల్ల ప్రభుత్వమే అనుకూల మార్కెట్టు పరిస్థితులనూ, చేనేత బట్ట కిట్టింపు రేటులో ప్రస్తుతం ఆక్రమిస్తున్న నూలు రంగులు, రసాయనాల ధరలను అదుపులో వుంచడమూ, ప్రభుత్వ విధులుగా వుండితీరగలవు. బట్ట విడుదలకు అనుకూలమైన మార్కెట్టు పరిస్థితులను కల్పించుకోవాలంటే, ప్రజల బట్టకొనుగోలు శక్తిని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విధంగా జాతీయార్థిక వ్యవస్థలో చేనేత పరిశ్రమనిజమైన భాగస్వామిఅవుతుంది

చేనేత పరిశ్రమ: కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం

పైన వివరించిన విధంగా చేనేత పరిశ్రమాభివృద్ధికి దోహదమిచ్చే కార్యక్రమాన్ని కమ్యూనిస్టుపార్టీ మనముందుంచింది. ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు (రాజమండ్రి) మహాసభ రాజకీయ తీర్మానం ఇలా స్పష్టం చేసింది

"చేనేత కార్మికుల కందరికీ చౌక ధరలకు నూలు సరఫరా చేయాలి. వారు తయారుచేసిన బట్టలు, అమ్ముడుపోని బట్టనూ ప్రభుత్వం కొనే బాధ్యత తను తీసుకోవాలి. చేనేత కార్మికులకు జీవన భృతి కలిగేటట్లు కనీస మజూరీ రేట్లను గ్యారంటీ చేయాలి"

(34 వ పేజీ)

భారత కమ్యూనిస్టుపార్టీ చిరకాలం నుంచీ ప్రజాతంత్ర ఆర్థికవిధానాన్నే కోరుతోంది. దేశంలో ప్రధాన పరిశ్రమగావున్న వ్యవసాయంలో భూమిపై స్వామ్యాన్ని పునర్వ్యవస్థీకరణ గావించడం మిక్కిలి అవసరమని మొదటినుంచీ స్పష్టంచేస్తున్న పార్టీ యిదొక్కటే! అదేవిధంగా కీలకపరిశ్రమలను ప్రభుత్వమే నిర్వహించడం, పెట్టుబడిదారీ పరిశ్రమల గుత్తలాభాలపై ఆజమాయిషీ విధించడం, వినియోగ వస్తువులధరలను అదుపులో వుంచడం, కార్మికుల - తదితరప్రజల ఆదాయాన్ని పెంచడానికిపూనుకోవడంవంటిచర్యలు తప్పనావశ్యకమని అనునిత్యం పోరాడుతోందికూడా ఆపార్టీయే

పై విధంగా ఆపార్టీ యొక్క పారిశ్రామిక విధానం వల్ల మిల్లు - చేనేత పరిశ్రమల మధ్యగల పోటీకూడా అంతరించి పోగలదు. సాంకేతికాభివృద్ధితోనే సోషలిస్టు విజయాలు సాధించబడి వున్నాయనే వాస్తవాన్ని విస్మరించకుండానే, ఈ నాడు ప్రధాన సమస్యగా పరిణమించిన నిరుద్యోగ నిర్మూలనదృష్ట్యా బట్టలమిల్లుల్లో ఆటోమేటిక్ మగ్గాల నిర్మాణాన్ని, చేనేత రంగంలో పవరుమగ్గాల నిర్మాణాన్ని నిరసించింది. మనుష్య సంపద విస్తారంగావున్న ప్రస్తుతదశలో అవి తీవ్ర నిరుద్యోగానికి కారణమవుతాయని హెచ్చరించింది.

అందుచేత, అంతటి మహత్తర ఆశయంతో మనపట్ల వ్యవహరించే కమ్యూనిస్టుపార్టీ విజయానికి ఈ ఎన్నికలలో మనంతీవ్రంగా కృషిచేయాల్సియున్నది

స్వతంత్రపార్టీ-చేనేతపరిశ్రమ

ఈ పార్టీ నాయకులుకూడా చేనేత పరిశ్రమోద్ధరణకు తాము ఎంతగానో కృషిచేస్తామని చెబుతున్నారు కాని, వీరి పంథాపూర్తిగా చేనేత పరిశ్రమకు వినాశకరమైనదని చెప్పక తప్పదు ఎందుకంటే ఒకవైపు అన్ని వర్గాలవారూ స్వేచ్ఛగా సంపాదించుకోవాలనే వీరి లక్ష్యం శ్రామిక ప్రజలకూ, భూస్వామ్య పెట్టుబడిదారీ గుత్తాధిపతులకూ గల వ్యత్యాసాన్ని మరింత పెంచేందుకు దారితీస్తుంది వీరు ధరల కంట్రోలుకే వ్యతిరేకం. వీరివాదనే కనుక చెల్లితే దేశంలో గల కోట్లాది ప్రజానీకం నిత్యదారిద్ర్యంలో వుండవలసిందే

కనుక ఈ విషయాన్ని చేనేత సోదరులు గమనించడం చాల ముఖ్యం.

తిరిగి వుయ్యూరు ప్రజల సత్యాగ్రహ సంకల్పం

జనవరి 25 లోపున నిర్దిష్ట చర్యలు తీసుకోనిచో ప్రారంభించాలని సత్యాగ్రహసమితి నిశ్చయం

ఉయ్యూరు, జనవరి 7

1962 జనవరి 25 తేదీకి ఉయ్యూరులో ప్రయివేట్ పాలిటెక్నిక్ స్థాపన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు తీసుకోకపోతే, సామూహిక నిరాహారదీక్షలరూపంలో సత్యాగ్రహం ప్రారంభించాలని ఈనెల 8 వ తేదీన ఉయ్యూరు పాలిటెక్నిక్ సత్యాగ్రహ కమిటీ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశం కన్వీనరు శ్రీ పూర వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది.

ఉయ్యూరు పరిసర ప్రాంతాలలో విరివిగా బహిరంగ సభలు జరిపి ప్రయివేటు పాలిటెక్నిక్ స్థాపనవిషయంలో ప్రభుత్వంచేసిన వాగ్దాన భంగాన్ని ప్రజలకెరుక పరచి, [illegible] కృషి చేయవలసిందిగా ఈ సమావేశంవారు కోరదలచారు

ఉయ్యూరు నియోజక వర్గంలో పోటీ చేసే కాంగ్రెసు, కమ్యూనిస్టు, స్వతంత్ర, జనసంఘం రాష్ట్ర పార్టీల నాయకులను ఆహ్వానించి బహిరంగ సభలలో తామూగాని, తమ పార్టీలు గాని పాలిటెక్నిక్ విషయంలో జేసిన కృషి,చేయబోయే కార్యక్రమం వివరించ వలసిందిగా కోరాలని తీర్మానించారు

సత్యాగ్రహ కమిటీ అధ్యక్షుడైన డాక్టరు మిక్కిలినేని సాంబశివరావు గారధ్యక్షతను అదే తేదీ ఆఫీసు ముందు గొప్ప బహిరంగసభ జరిగింది.

శ్రీ పూర వెంకటేశ్వరరావు సమావేశాన్ని ప్రారంభించారు

శ్రీ [illegible] సాహెబు, శ్రీ చొప్ప రఘు సుబ్బారావు, శ్రీ పట్టా [illegible] గార్లు ప్రభుత్వచర్యను ఖండిస్తూ మాట్లాడారు.

శ్రీ గొల్లపూడి పూర్ణచంద్రరావు గారు ప్రజలందరూ సత్యాగ్రహులుగా చేరాలనికోరారు. శ్రీ కొల్లి రామకుమార వర్మ ప్రజాప్రతినిధి సముచితపాత్ర నిర్వహిస్తే ప్రభుత్వాన్ని సరిఅయినదారిలో పెట్టడానికి వీలుకలుగుతుందన్నారు.

శ్రీ మర్రెడ్డి రామకోటిరెడ్డిగారు సత్యాగ్రహం జయప్రదం కావడానికి కావలసిన పరిస్థితులను వివరించారు

సత్యాగ్రహంలో చేరడానికి 200 మంది సభ్యులు తమ పేర్లు ఇచ్చినట్లు తెలుస్తున్నది.

వివిధ శాఖల మధ్యవున్న సంబంధాలను మానవాభ్యుదయానికి వినియోగించాలని కేరళ ఉప ముఖ్యమంత్రి శ్రీ శంకర్ అన్నారు.

పర్చూరు హైస్కూలు నూతన భవనారంభం

పర్చూరు, జనవరి 6

కారంచేడు వాస్తవ్యులు శ్రీ యార్లగడ్డ రంగనాయకులు నాయుడుగారి భూరి విరాళంతో పర్చూరులో 1946 లో స్థాపింపబడిన శ్రీ యార్లగడ్డ [illegible] ఉన్నత పాఠశాల నూతన భవన ప్రవేశ మహోత్సవం ఇటీవల జరిగింది

ఈ సందర్భంలో కీర్తిశేషులు శ్రీ యార్లగడ్డ రామనాథబాబుగారి చిత్రమును 600 మంది విద్యార్థులతో, అధ్యాపకులతో నూతన భవనమువరకు ఊరేగింపుతో తెచ్చారు.

శ్రీ యార్లగడ్డ రామకృష్ణప్రసాద్ గారు నూతనభవనానికి ప్రారంభోత్సవం చేశారు.

అనంతరం పాఠశాల ప్రస్తుత పాలకవర్గాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి శివరామప్రసాద్ గారి పరిచయ వాక్యాలతో సభ ప్రారంభమైంది.

పాఠశాలవిద్యార్థినీ,విద్యార్థిబృందం స్వాగత గీతాగానం చేసింది పాఠశాల సారస్వత సమితిపక్షమున శ్రీ బృందావన రంగాచార్యులుగారు తాము రచించిన "పసిడిబిల్ల"స్వాగతపద్యాల (ముద్రిత గ్రంథము)ను సమర్పించారు

ఒకటిన్నరదశాబ్దపుపాఠశాలచరిత్రను ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎన్. వి రమణగారు సభలో చదివారు

రాత్రికి పాఠశాల నాట్యకళామండలిచే "బంగారు సంకెళ్లు", "నయనదాత" నాటికలు ప్రదర్శింపబడినవి.

బెస్తరపల్లిలో

బెస్తరపల్లి, జనవరి 8

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గము తాలూకా బెస్తరపల్లిలో క్రొత్తగా స్థాపించబడిన "శ్రీమతి పరప్పగారి కరణమ్మ జిల్లా పరిషత్ మాధ్యమిక పాఠశాల"ను డిసెంబరు 28 వ తేదీన జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ఎల్ చిన్నపరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు

ఉదయం కంబదూరు సమితి బి డి. ఓ. జాతీయ జండాను ఎగురవేశారు సమితి అధ్యక్షులు శ్రీ బి. ఓబయ్య గారు పాఠశాల నిర్మాణానికి రు 5000లు విరాళమిచ్చిన శ్రీమతి కరణమ్మగారికి ధన్యవాదాలు అర్పించారు.

ఆ ఉదయం శ్రీ బి సదాశివన్ ఎం. ఎల్ సి. గారు 'శ్రీమతి పరప్ప గారి కరణమ్మ ప్రసూతి కేంద్ర' నూతన భవనానికి శంకుస్థాపన చేశారు.

మధ్యాహ్నం శ్రీ ఎస్. నాగభూషణంగారి అధ్యక్షతను జరిగిన పాతవిద్యార్థుల సమావేశాన్ని సమితి ఉపాధ్యక్షులు శ్రీ పి. ఆర్. హనుమన్నారెడ్డిగారు ప్రారంభించారు

ప్రారంభోత్సవ సభకు శ్రీ జి నరసింహారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ పి ఎస్. శర్మ, ఆర్ హనుమంతప్ప, శ్రీ పన్నూరురెడ్డి తదితరులు ఉపన్యసించారు బెస్తరపల్లి పంచాయతీ శ్రీ టి ఆర్. చన్నారెడ్డి గారు పాఠశాల కమిటీ రిపోర్టును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సంజీవరావుగారు పాఠశాల రిపోర్టును చదివారు

ఆ రాత్రి శ్రీ పి ఎస్. శర్మగారి అధ్యక్షతన దాతలకు సన్మానం జరిగింది ఈ సన్మానసభను కళ్యాణదుర్గం పంచాయతీ అధ్యక్షులు శ్రీ బి. ఎర్రిస్వామిగారు ప్రారంభించి దాతలను ప్రశంసించారు

కదపటం పాఠశాల బాలబాలికలచే కరుణామయి, 'అనే నాటిక ప్రదర్శింపబడింది.

జనసంఘం అభ్యర్థులు

గుంటూరు, జనవరి 4

జనసంఘం తరఫున వివిధ నియోజక వర్గాలలో ఈ క్రింది అభ్యర్థులు పోటీ చేస్తారని ప్రాంతీయ కార్యాలయం వారు ప్రకటిస్తున్నారు.

గుంటూరు జిల్లా బాపట్ల- శ్రీ సి హెచ్ అంజనేయులు, మంగళగిరి - శ్రీ ఎం. నాగభూషణం

నెల్లూరు జిల్లా. కావలి (రి.) శ్రీ పి. కోటయ్య నెల్లూరు- శ్రీ సి. మాధవ రావు

చిత్తూరుజిల్లా. వడమాలపేట- శ్రీ సి. మాధవనారాయణ, తిరుపతి - శ్రీ వి. వి. నారాయణశెట్టి.

కర్నూలుజిల్లా ఎర్రగొండపాలెం- శ్రీ వి చేరశెట్టి

ఖమ్మంజిల్లా. వేంసూరు- శ్రీ జి సుబ్బారెడ్డి

శ్రీకాకుళం జిల్లా. షేర్ మహమ్మద్ పురం- శ్రీ పరవస్తు సింహాద్రి అప్పలాచార్యులు; చింతపల్లి - శ్రీ కె కృష్ణం నాయుడు

విశాఖపట్నంజిల్లా, విజయనగరం - శ్రీ కొవ్విలిశెట్టి రామారావు, పాయకరావుపేట - శ్రీ బీరా నాగభూషణం

తూర్పు గోదావరిజిల్లా ఎల్లవరం- శ్రీ కోసూరి అప్పారావు

పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు - శ్రీ తాడి వెంకటేశ్వరరావు; భీమవరం- శ్రీ ఉద్దరాజు అచ్యుతరామారావు

శ్రీ పానుగంటి వారి 21 వ వర్ధంతి

కాకినాడ, జనవరి 6

ప్రసిద్ధ నాటకకర్త, ప్రముఖ వ్యాఖ్యాత, 'సాక్షి' రచయిత అయిన కీ॥ శే॥ పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారి 21 వ వర్ధంతి సభ కాకినాడ ఆంధ్ర కళాపరిషత్తు వారి అధ్వర్యాన స్థానిక ఆంధ్ర మహాభారత ప్రచారక సంఘ కార్యాలయం ముందు జనవరి 1వ తేదీ సాయంకాలం జరిగి ది 'విమర్శకాగ్రేసర' శ్రీ బండారు తమ్మయ్యగారు సభకధ్యక్షత వహించారు

పంతులుగారి నాటక రచనలోని వివిధ విషయాలపై పి ఆర్ గవర్నమెంటు కాలేజి ఆంధ్ర భాషోపన్యాసకులు శ్రీమాన్ శ్రీభాష్యం తిరుమల రామానుజాచార్యులు, శ్రీ కంభంపాటి రామశాస్త్రి ([illegible]), హాస్య నట చక్రవర్తి శ్రీ గంటికోట జోగినాథం, విద్వాన్ పాలెపు వెంకటరత్నంగార్లు మాట్లాడారు. వారి కవితను [illegible] ప్రశంసించారు.

అధ్యక్షపీఠంనుండి శ్రీ బండారు తమ్మయ్యగారు ఇట్టి సుప్రసిద్ధుని యంతలోనే విస్మరించుట ఆంధ్రావనికే తీరని అపచారమనీ, పానుగంటి వర్ధంతులను, జయంతులను ఆంధ్ర దేశంలో [illegible] జరపాల్సి వుందనీ అన్నారు

1965 ఫిబ్రవరిలో రానైయున్న శ్రీ పానుగంటి శతవార్షిక జయంతిని వచ్చే ఫిబ్రవరినుండి శతజయంతివరకూ, [illegible] భారీయెత్తున నిర్వహించడానికి పరిషత్తు ప్రధాన కార్యదర్శి 'కళాదర్శి' రమణశ్రీ కన్వీనరుగా 12 గురు సభ్యులతో ఆంధ్రకళాపరిషత్తు ఒక కమిటీని ఎన్నుకొన్నది.

గుడివాడ రూరల్ ప్రాథమికోపాధ్యాయసంఘం ప్రథమ వార్షికోత్సవం గుడివాడ ఇ. ఎఫ్ జి. ఎం. భవనంలో డిసెంబరు 30 న గుడివాడ బ్లాక్ ప్రెసిడెంటు శ్రీ క. కృష్ణారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది.

విజయవాడ విశేషాలు

శ్రీ శ్రీనివాసరావుగారికి వీడ్కోలు

విజయవాడ, జనవరి 6

శ్రీ బి శ్రీనివాసరావుగారు ఇక్కడ ప్రిన్సిపల్ సబ్ జడ్జిగా పనిచేసి నెల్లూరు అడిషనల్ డిస్ట్రిక్టు అండ్ సెషన్సు జడ్జిగా వెళ్తున్న సందర్భంలో నేటి సాయంత్రం స్థానిక న్యాయవాదుల సంఘం, వారికి సన్మానం చేసింది.

ఈ సన్మానసభకు సంఘం అధ్యక్షులు శ్రీ ఎ రామనాథంగారు అధ్యక్షత వహించారు విందుకూడా జరిగింది

కార్యదర్శి శ్రీ ఎ యస్ రామారావుగారు వందన సమర్పణ చేశారు.

(వి. వి)

శ్రీ రాం. కె. వేపాకు వీడ్కోలు

విజయవాడ, జనవరి 5

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ రాం. కె వేపాగారు పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ గా కర్నూలు బదిలీ అయి వెళ్తుండగా నేటి సాయంత్రం స్థానిక రెవెన్యూఉద్యోగులు సన్మానం చేశారు

డిప్యూటీ కలెక్టరు శ్రీ ఆ. యస్ యస్ మూర్తి, శ్రీమతి మూర్తిగార్లు, శ్రీ వేపా, శ్రీమతి వేపా గార్లకు పూల మాలలను వేసి సన్మానించారు.

వయోజన పాఠశాల

విజయవాడ, జనవరి 7

ఆర్.టి సి [illegible] పోర్టర్స్ యూనియన్ (కృష్ణాడివిజన్) ఆధ్వర్యాన విజయవాడ డిపో పోర్టర్లకు ఈనెల 5 వ తేదీ వయోజన విద్యాపాఠశాలను ప్రారంభించారు శ్రీ పేరిని నరసింహులుగారు అధ్యక్షత వహించారు ఈ పాఠశాలను శ్రీ సుంకర సత్యనారాయణగారు ప్రారంభించారు. అందరికీ పలకలు పంచారు పాఠశాలలో 30 మంది కార్మికులు చదువుతున్నారు.

ఆంధ్రరాష్ట్ర ఆర్ టి సి. [illegible] పోర్టర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ శిరంపు అప్పారావు గారు మాట్లాడారు.



లేఖలు

మూడవ పంటు, లంకభూమి సమస్య

ఆర్యా,

నేను 22-6 59న గోదావరి లంక భూముల సమస్యలో 8 కోర్కెలతో ఒక మెమోరాండం రెవెన్యూమంత్రికి పంపించగా, ప్రభుత్వము సమాధానం పంపిస్తూ 7 కోర్కెలను అంగీకరించలేదనీ, మూడవ పంటు లంకభూమిని వేలానికి పెట్టకుండా ఆ భాగాన్ని కూడ కౌల్దు లేబరు సొసైటీలకే ఇవ్వాలి అనే కోర్కెను మాత్రం పరిశీలించడానికి అంగీకరించామని నెం. సి 752/59-9 లెటరులో తెలియజేశారు

1960 లో యీ సమస్యపై ఒక ప్రశ్న వేసి, ఇంకా ఆలోచనలో వుందని రెవెన్యూ మంత్రి శాసనసభలో సమాధానం చెప్పారు. ఇదే సమస్యపై శ్రీ ఎన్. వేమయ్యగారు వేసిన ప్రశ్నకు గత శాసనసభలో మంత్రి యింకా ఆలోచనలోనే వుందని చెప్పారు 100 యకరాలకు మించివున్న గ్రామాల్లో మూడవపంటు లంకభూమిని పశుగ్రాసానికి మినహాయించారు దీనిని పెద్దరైతులు వేలంలో పాడుకుని జీవోకు విరుద్ధంగా వ్యాపార పంటలు పండించుకుంటున్నారు. ఈ విషయంలో ఎంతో ఆందోళన జరుగుతున్నప్పటికీ, 30 మాసాలుగా ఆలోచిస్తున్నప్పటికీ ప్రభుత్వం యింకా ఏమీ తేల్చక పోవడం విచారకరం. అందుచేత ప్రభుత్వము ఇప్పుడైయినా ఈ సమస్యను వెంటనే తేల్చాలని కోరుచున్నాను.

ఇట్లు,
కంచి నాగేశ్వరరావు,
ఎం. ఎల్ ఏ, కడలి

ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతీయ దురభిమానం

ఆర్యా,

గత అక్టోబరు నెలలో హైదరాబాద్ లో ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలల ఆటలపోటీలు నిర్వహించబడినవి. ఖమ్మం కళాశాల విద్యార్థులు కూడా పాల్గొని కబాడీలో ఫైనల్సుకు వచ్చారు. ముఖ్యంగా ఈ ఆటలపోటీలలో సరియైన ఆటగాండ్రను ఎన్నుకొని అంతర్ విశ్వవిద్యాలయ కబాడీ పోటీలకు పంపించడం జరుగుతూంది. సాధారణంగా హైదరాబాద్ లోనిజాం కాలేజి కబాడీలో పూర్వం నుంచి పేరును సంపాదించింది కానీ ఈసంవత్సరం ఖమ్మం కళాశాల జట్టుపై ఓడిపోవడం ముఖ్యంగా గమనించ తగినది. ఇప్పటికే అనేక కాలాల నుంచి పలుగురు విద్యార్థులను అంతర్ విశ్వవిద్యాలయ పోటీకి పంపడానికి ఎన్నిక చేసుకోవడం, పూనాపై ఉస్మానియా ఓడిపోవటం కూడా జరిగింది. ఇప్పటికి హైదరాబాద్ ఆటలపోటీలు జరిగి 3 నెలలు పూర్తికావస్తున్నా తిరిగి ఫైనల్సును ఆడించడం లేదు. దీనినిబట్టి విద్యార్థులు పలురకాలుగా భావిస్తున్నారు ఇప్పటినుండే విద్యార్థులు పరీక్షలకు తయారుకావల్సిన పనిలో వుండడం మొదలవుతోంది మున్ముందు ఆటలు నిర్వర్తించినా ఎవరూ పాల్గొనే అవకాశముండదు కాబట్టి ఇలాంటి కృషి కాలయాపన అనవసరం. దీనిని బట్టి ఉస్మానియా ప్రాంగణమునుండి ఇతరులకు పేరురావడానికి వారికిష్టం లేనట్లుగా భావించబడుతోంది కావున ఇప్పటికైనా త్వరలో ఫైనల్సును ఆడించవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు,
వి. మల్లికార్జునరావు,
ఖమ్మం కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు.

కర్నూలు

ప్రభుత్వ ప్రెస్ కార్మికుల అపరిష్కృత సమస్యలు

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఐదేళ్లు దాటినా రెండు ప్రభుత్వ ప్రెస్ లపని పరిస్థితులతేడాకు ఆందోళన

కర్నూలు, జనవరి 2

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినాకూడా హైదరాబాద్, కర్నూలు ప్రెస్ ల విలీనీకరణ జరగలేదు అన్ని ప్రెస్సులూ ఒకే ప్రభుత్వంక్రింద, ఒకే ఆఫీసరు క్రింద వున్నప్పటికీ వేరు వేరు గ్రేడ్సు, స్కేల్సులో పనిచేయాల్సి వస్తున్నది అనేకమందిని కర్నూలునుండి హైదరాబాదు సెంట్రల్ ప్రెస్ కు మార్చినారు అక్కడ ఒకే ప్రెస్ లో ఒకచోట,ఒకే పనిని చేస్తున్న కార్మికులకు గ్రేడ్సులో, స్కేల్సులో తేడాయున్నవి కర్నూలు నుండి వెళ్ళినవారికి ఈ మధ్య కొంతమందికి ప్రమోషన్లనుయిచ్చి, మళ్ళీ కొద్దిరోజులకే రివర్టుచేసి, వాటిని ఇతరుల కిచ్చారు. కర్నూలులో షిఫ్టు అలవెన్స్ ఇస్తామని చెప్పి 6 నెలలయినా అతీగతీ లేదు. కార్మికులు ఇన్ని సమస్యలతో, చాలీచాలని జీతాలతో సతమతమవుతుండగా, కర్నూలు ప్రెస్ లో జాయింట్ డైరెక్టరుగావున్న శ్రీ అమర్ నాథన్ వంటి ఆఫీసర్లు వారిని మరీ వేధిస్తున్నారు.

కర్నూలు గవర్నమెంటు ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రభుత్వం చేత గుర్తింపబడిన కార్మిక సంఘం కాని కర్నూలు గవర్నమెంటు ప్రెస్ జాయింట్ డైరెక్టరు ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికుల కోర్కెలు అంటే చాలా చిన్నచూపుచూచి నిర్లక్ష్యం చేస్తున్నారు. యూనియన్ ను ఏవిధంగానైనాసరే విచ్ఛిన్నముచేయాలని ప్రయత్నిస్తున్నారు

ప్రస్తుతం జాయింటు డైరెక్టరుగా వున్న శ్రీ జి. ఎ. అమర్ నాథన్ గారు హైదరాబాద్ సెంట్రల్ ప్రెస్ నుండి కర్నూలుకు గత సెప్టెంబరులో వచ్చారు. వచ్చినవెంటనే యూనియన్ ఒక ఇంటర్వ్యూ కోరింది 20 రోజుల వరకు ఇంటర్వ్యూ యివ్వలేదు. ఇచ్చినపుడుకూడా దబాయింపులు, బెదిరింపులతో ముగించారు.

ఈయన కొత్తగా కర్నూలు ప్రెస్ లో పిక్స్ పద్ధతిని ప్రవేశపెట్టినారు యూనియన్ కార్యదర్శినిగాని, వర్కర్స్ కమిటీ సభ్యులుగాని, మరెవ్వరుగాని ప్రెస్ లోపలికి పోరాదని ఆజ్ఞాపించారు.

అయితే తనకు యిష్టులైనవారిని కొందరినిచేరదీసి ఇతర కార్మికులఎదుట వారికి తన దగ్గర చనువు, పలుకుబడిగల దని చూపించుటకు ప్రయత్నిస్తున్నారు వారికి కూడ ఏలాటి రూల్సు అడ్డురావు బీడీలు ఎందుకు త్రాగారనీ, అదెందుకు చేశారనీ, ఇదెందుకుచేశారనీ ప్రతిచిన్న దానికీ మెమోలు యిస్తున్నారు.

ఇంకా చిత్రమైనదేమంటే ఈయన రాండ్సుకు వెళ్ళినపుడు ఒక కార్మికుడు సలాము చేయలేదట. వెంటనే అతనిని పిలిచి సలాము చేయించుకొన్నాడు

ఈయన మద్రాసు గవర్నమెంటు ప్రెస్ నుండి వచ్చారు. 1954 నుండి 57 వరకు కర్నూలు ప్రెస్ లో సూపరింటెండెంటుగా వున్నారు. అప్పుడు వీరిపై అనేక నేరారోపణలు వచ్చినవి దానిమూలంగా దాదాపు 1½ సం॥ సస్పెన్షన్ లో వున్నారు. కాని మంత్రుల దయవల్ల 1959 లో జాయింటు డైరెక్టరుగా హైదరాబాద్ లో గవర్నమెంటు సెంట్రల్ ప్రెస్ లో నియమింపబడ్డ, అక్కడ డైరెక్టరు శ్రీ రసూల్ గారికి, ఈయనకు పడక మళ్ళీ కర్నూలుకు బదిలీ అయ్యారు.

హైదరాబాదులో - గవర్నమెంటు సెంట్రల్ ప్రెస్ లో కాని, తెలుగు ప్రెస్ లో కాని, కర్నూలు ప్రెస్ లో కాని ఇన్నేళ్లుగా నానుతున్న సమస్యలను పరిష్కరించడములో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఈ ప్రెస్సులు కొంతమంది నిరంకుశుల, స్వార్థపరుల, దురాశాపరులైన ఆఫీసర్ల ఆటపట్టులైనవి

ఈ సమస్యల పరిష్కారానికంటూ మద్రాసునుండి రిటైర్ అయిన శ్రీ ఆర్ సిద్ధిక్ ను స్పెషల్ ఆఫీసరుగా నియమించారు వీరు ఇదివరలో రిటైరైన డైరెక్టర్ ఆఫీస్ ప్రింటింగ్ శ్రీ రసూల్ కు బంధువులని వీరి సిఫారసుల వల్లనే ఇతనిని నియమించారని తెలిసింది. కాని సమస్యలుమాత్రం పరిష్కారము కాలేదు.

ఈమధ్యనే డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ గానియమించబడిన శ్రీ లక్ష్మారెడ్డిగారు ఓపికతో ఈ సమస్యలను పరిశీలించి పరిష్కారము చేయడానికి ప్రయత్నించుతారని యిక్కడ ఆశాభావం వ్యాపించింది (వి వి)

మండపేట, ఆలమూరు ప్రెస్ కార్మికసభ

మండపేట, జనవరి 8

శ్రీ నీలం నాగేశ్వరరావుగారి అధ్యక్షతను మండపేట, ఆలమూరు ప్రెస్ వర్కర్సు యూనియన్ 6 వ వార్షికోత్సవం డిసెంబరు 31 న మండపేటలో జరిగింది.

రాజమండ్రి బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులైన శ్రీనీలంనాగేశ్వరరావు, శ్రీ లంక పెద అప్పారావుగార్లు యీ సమావేశమునకు అధ్యక్ష ప్రారంభకులుగా ఆహ్వానింపబడ్డారు.

శ్రీ అప్పారావుగారు గుంటూరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ 26 వ మహాసభ విశేషాలను వివరించారు.

కార్యదర్శులు శ్రీ ఓబిలి సీని వీర్రాజు, శ్రీ కొల్లూరి రామకృష్ణగార్లు కార్యదర్శి నివేదిక నిచ్చారు

మండపేట, ఆలమూరు ప్రెస్ వర్కర్సు యూనియన్ కార్యవర్గ సభ్యులు శ్రీ ఒంటిపల్లి వెంకన్నగారికి సమావేశం తొలుత తన జోహార్లు తెలిపింది

యూనియన్ సభ్యత్వం నెల 1 కి 0-4-0 గా నిర్ణయించారు.

ప్రెస్ కార్మికులకు కనీస వేతనాల కమిటీనినియమించాలనికూడాతీర్మానం చేశారు.

సంఖ్యతో నిమిత్తంలేకుండా అన్ని ప్రెస్ లకు ప్రావిడెంటుఫండు చట్టం వర్తించేలా సవరించాలని కేంద్రాన్ని కోరారు.

తర్వాత ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

అధ్యక్షులు శ్రీ ఓబిలి సీని వీర్రాజు, ఉపాధ్యక్షులు శ్రీ వింజమూరి వెంకట రత్న శర్మ, కార్యదర్శి శ్రీ గాది వెంకట్రావు, సహాయకార్యదర్శి శ్రీ యాదగిరి శేషగిరిరావు, సభ్యులు: శ్రీయుతులు నానపల్లి సుబ్బారావు, [illegible] నిజాంసాహెబు, గుజ్జ సత్యనారాయణ, త్రిపురారి శ్రీరామమూర్తి, జిడ్డు [illegible].

బ్రిడ్జిపైనుండి పడి ఒక స్త్రీ మరణం

కవపర్తి, జనవరి 6

కవపర్తి తాలూకా రంగాపురం కృష్ణా బ్రిడ్జివద్ద కూలిపని చేస్తున్న వారి జన పెంటమ్మ కుమార్తె బాలమ్మ ఈ నెల 3 వ తేదీ సెంట్రింగ్ పైనుండి జారిపడి అక్కడికక్కడే మరణించినది, బాలమ్మ గ్రామం బానంపేట

సభలు-సమావేశాలు

నెల్లూరు తాలూకా సర్వేపల్లి నియోజకవర్గ కమ్యూనిస్టు కమిటీ సమావేశం జనవరి 12 న ఉదయం 8 గంటలనుండి జరుగుతుంది

* * *

సంతినూతలపాడు నియోజక వర్గంలోని దొడ్డవరం గ్రామంలో 12-1-62 రాత్రి 8 గంటలకు జరిగే బహిరంగసభలో శ్రీ వేములపల్లి శ్రీకృష్ణగారు ఉపన్యసిస్తారు.

* * *

కాకినాడ ఫ్రెండ్స్ ఫోరమ్ ఆధ్వర్యాన జనవరి 26, 27, 28 తేదీలలో గణతంత్ర దినోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంలో వ్యాసరచన, లలిత సంగీతం, వక్తృత్వపు పోటీలు ఉంటాయి.

వెండి బంగారు ధరలు

విజయవాడ, జనవరి 6
(మధ్యాహ్నం 1 వరకు)

బంగారం

కొలిమి పొట్లా 10 గ్రాములు	121 00
మూసు ,,	120 50
సవరను 8 గ్రాములు	100 50
వెండి 1 కిలోగ్రాం	208 00
10 గ్రాములు	2 20



తూర్పుగోదావరిజిల్లా మోటారువర్కర్సు యూనియన్ నాల్గవ మహాసభ 1961 డిసెంబరు 30, 31 తేదీలలో కాకినాడలో జరిగింది.

మోటారుకార్మికులకుచట్టరీత్యా కల్పించవలసిన సౌకర్యాలు

వెంటనే అమలుజరుపబడాలని తూ.గో.జిల్లా మోటారు కార్మికమహాసభ తీర్మానం

కాకినాడ, జనవరి 8

సెలవులు, బత్తాలు, యూనిఫారాలను నిర్దేశించే త్రైపాక్షిక కమిటీ నిర్ణయాలు, 1951 ఆగస్టు 31 నుండి యివ్వవలసియున్న కనీస వేతనాలు, ఐదుగురు పనిచేసే ప్రతి కంపెనీలోనూ ప్రావిడెంట్‌ఫండ్ స్కీము, జనవరినుండి రెండుమాసాల జీతం బోనసులు వెంటనే అమలు జరుపబడాలని తూర్పుగోదావరిజిల్లా నాల్గవ మోటారువర్కర్సుయూనియన్ మహాసభ తీర్మానించింది

మహాసభ ప్రారంభములో సుప్రసిద్ధ బెంగాలు స్వాతంత్ర్య యోధుడు, ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ బంకిం ముఖర్జీ, స్థానిక కార్మిక నాయకుడు శ్రీ జె బి యస్. రామచంద్రరావు, ఎలక్ట్రిక్ యూనియన్ మరణించిన శ్రీ కోమలి వాటశివరావు గార్ల అకాలమరణానికి చింతిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు

డిసెంబరు 30,31వ తేదీల్లో ఇచ్చట తూర్పుగోదావరిజిల్లా మోటారుట్రాన్స్‌పోర్టువర్కర్సు యూనియన్ నాల్గవ మహాసభ శ్రీ జెవిశెట్టి వీర్రాజుగారి అధ్యక్షతను జరిగింది జిల్లా నలుమూలల నుండి 280 మంది ప్రతినిధులు హాజరు అయ్యారు

ఈ సందర్భంగా కాకినాడ బస్సు స్టాండు, ప్రముఖ వీధులు నినాదాలతో ఎలెక్ట్రిక్ ఫిటింగులతో గేట్లను అమర్చారు. గత మహాసభలకన్నా యీ మహాసభలో టెక్నికల్ నైపుణ్యం కల్గిన బస్సు షాపుల కార్మిక ప్రతినిధులు హెచ్చుగా హాజరై తమ సమస్యలను చర్చించారు

80 న ఉదయం సుమారు 500 మంది కార్మికులు బస్సుస్టాండుకు ఊరేగింపుతో వెళ్ళారు అక్కడ జిల్లా కార్మిక సంఘ నిర్మాతలలో ఒకరైన శ్రీ రెడ్డి సత్తిరాజుగారు యూనియన్ పతాకాన్ని ఎగురవేశారు

ఆ మధ్యాహ్నం [illegible] సత్రంలో ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ యం. యల్. అంజయ్యగారు మహాసభను ప్రారంభించారు

ప్రభుత్వం తీసుకున్న 1000 బస్సులలో పనిచేయు కార్మికులు ఇటీవల జరిగిన ఎగ్రిమెంటుద్వారా పొందిన సౌకర్యాలను తెలియజేశారు; జాతీయమైన బస్సురూట్లలో ప్రయాణీకులు కార్మికులు అవస్థలకు లోనౌతున్నారని జరుగుతున్న ప్రచారం సత్యదూరమన్నారు 1960-61 లో ప్రభుత్వ కార్పొరేషన్ 58 లక్షల ఆదాయం పొందిందని తెలియజేశారు 28 లక్షలు లాభం పొందినదని, [illegible] 1 లక్ష ఖర్చుపెట్టి బస్సుషాపు కట్టబోతున్నారని అన్నారు. ప్రయివేటు యజమానుల నిర్వహణలోని అవకతవకలుండవని 'ప్రమోషను ప్రణాళిక'ను కార్పొరేషన్ అంగీకరించి యూనియన్‌ను గుర్తించిందని, కార్మికులు కూడా బాధ్యతతో తమ విధులను నిర్వహిస్తున్నారని, యూనియన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు, అప్పుల సొసైటీ, మ్యూచువల్ బెనిఫిట్ స్కీము ను, గృహనిర్మాణ సొసైటీని నిర్వహిస్తున్నదని తెలియజేశారు తూర్పుగోదావరిజిల్లా మోటారుట్రాన్సుపోర్టువర్కర్సు యూనియన్‌కు సర్వదా తమ అండదండలు చేకూర్చగలమని హామీ నిచ్చారు

ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ యం. కె విశ్వనాధంగారు ఆహ్వానిస్తూ, ప్రతినిధులకు స్వాగతం తెలిపారు. ఆయన తన ప్రసంగంలో జిల్లా మోటారు కార్మికోద్యమం ప్రగతిని వివరించారు ఉద్యమ నిర్మాణంలో కాకినాడ రామదాసు మోటారు సిండికేటు కార్మికుల పోరాట, కృషిని ప్రశంసించారు.

వివిధ కార్మికసంఘాల సౌహార్ద ప్రతినిధులు తమ సందేశాన్నిచ్చారు

కార్యదర్శి నివేదిక

ప్రధాన కార్యదర్శి శ్రీ కోసాల వెంకటరెడ్డిగారు వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు, గత మహాసభలో 500 సభ్యత్వమున్న యూనియన్ యీ సంవత్సరములో రెండువేలకు పెరిగిందన్నారు ప్రభుత్వ జి ఓ లను, చట్టాలను పెద్ద కంపెనీలుకూడా [illegible] కంపెనీలు అమలు జరపటంలేదనీ, ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు కూడా అమలు జరపటంలేదనీ, కార్మిక శాఖ దీనికై పూనుకోవాలనీ కోరారు. జీవనవ్యయ ప్రమాణం "ఏటూరు వ్యయసూచిక" 578 కు పెరిగి బ్రతుకే దుర్భరమయ్యే పరిస్థితులు కల్పించబడుతున్నాయని, చీటికిమాటికి కార్మికులను తొలగించడం, చట్టసమ్మతంగా వున్న సౌకర్యాలు కల్గించకపోయినా కల్గించబడుతున్నట్లు యజమానులు రెకార్డులు సృష్టించి సంతకాలు చేయించుకోవడంకూడా కొన్నిచోట్ల జరుగుతున్నాయన్నారు. అక్రమంగా తొలగించిన కార్మికులను తిరిగి పనిలో పెట్టుకొనుటకు లేబరు కన్సీలియేషన్ విధానంలో వున్న లోపాల వలన విపరీత జాప్యం అవుతున్నదన్నారు

ఈ నివేదికలో గత సంవత్సరపు ఆదాయవ్యయాలను మహాసభ కొన్ని సవరణలతో ఏకగ్రీవంగా ఆమోదించింది

డాక్టరు యం కె విశ్వనాథంగారు ప్రవేశపెట్టిన నిబంధనావళిలో సవరణలను చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు.

మహాసభలో జిల్లా మోటారు కార్మిక నాయకులు శ్రీ జె యస్. బాలాజీదాస్ మాట్లాడుతూ మన దేశంలో రైల్వేల తరువాత రోడ్ రవాణా చాల ప్రముఖ స్థానం అలంకరిస్తున్నదనీ, రైల్వేలు అభివృద్ధిచెందని ఆంధ్రప్రదేశ్‌లో మోటారు రవాణా ఒక్కటేనా అనగా ప్రజల నిత్యజీవితం [illegible] స్థితికి వచ్చిందన్నారు. ప్రభుత్వం దేశ పునర్నిర్మాణంలో కీలక స్థానం వహిస్తున్న యీ పరిశ్రమాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసికోవాలని కోరారు

డాక్టర్ చెలికాని రామారావుగారు మాట్లాడుతూ మోటారు కార్మిక చట్టం ఎట్టకేలకు అమలు జరుగనున్నందుకు తమ అభినందనలు తెలియజేశారు.

శ్రీ సి వి. కె రావుగారు మాట్లాడుతూ కార్మికులు తమ కోర్కెలతో పాటు రోజు రోజుకి క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితులకు మూలకారణం ఏమో తెలిసికొనుటకు సాంఘిక, రాజకీయచైతన్యం అలవరచుకోవాలన్నారు.

తర్వాత శ్రీ పొన్నమండ రామచంద్రరావు, శ్రీ ఎం కె విశ్వనాథంగార్లు కూడా మాట్లాడారు.

శ్రీ జోస్యభట్ల సత్యనారాయణగారు ఐదవ ప్రపంచ కార్మిక సమాఖ్య మహాసభ విశేషాలను, రష్యా, బల్గేరియాలలో రవాణాపరిశ్రమ, కార్మికుల పరిస్థితులను వివరించారు

తీర్మానాలు

మహాసభలో క్రింది తీర్మానాలు చేశారు.

చిరకాలంగా మోటారు పరిశ్రమలోని కార్మికులు కోరుతూ వచ్చిన మోటారు కార్మికులచట్టం ఫిబ్రవరి ప్రారంభంనుండి అమలు జరుపాలని ఆదేశమిచ్చిన కేంద్రప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోటారు పరిశ్రమలో పనిచేయు సిబ్బందికి రక్షణ కల్పించే శాసనాలు, ఆర్డర్లు జారీచేస్తూ వాటిఅమలుకు పూనుకోకపోవడముపట్ల తమ నిరసనను తెలియజేశారు.

కాకినాడ, రాజమండ్రి కేంద్రాల్లో 8 మాసాలక్రితం ఫస్టుఎయిడ్ పరీక్షలలో వందమందిపైగా కార్మికులు ఉత్తీర్ణులయినా యింతవరకు సెంటు జాన్ అంబులెన్సు (ఢిల్లీ, సికింద్రాబాద్) వారు సర్టిఫికేట్లు పంపకపోవడంపట్ల నిరసన తెలిపి, వెంటనే పంపాలని కోరారు.

జిల్లాలో వివిధ రూట్లలో కొత్త బస్సులకు అవకాశంఇవ్వకుండా, వున్న బస్సులకే ట్రిప్పులను పెంచి కార్మికులు పొందే కనీస విశ్రాంతికూడా లేకుండా చేయడంపట్ల అసంతృప్తి ప్రకటిస్తూ, ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు వారు వెంటనే ట్రిప్పులను తగ్గింప చేయాలని కోరారు.

మోటారు బండ్లకు ఇన్సూరెన్సు చేస్తున్నారేగాని, వాటి కార్మికులకు జీవితభీమా చేయించకపోవడం శోచనీయమనీ, అందువలన ప్రతి యజమాని బండ్లతో పాటు కార్మికులకు కూడా ఇన్సూరెన్సు సౌకర్యాలను కల్గించాలని కోరారు.

శ్రీ రామదాసు ట్రాన్సుపోర్టు, శ్రీ రామకృష్ణా, శ్రీ సీతారామాంజనేయ మోటారు కంపెనీలు గత ఆరు నెలలనుండి కనీస వేతనాలు అమలు జరిపినందులకు అభినందించారు అలాగే వర్కుషాపు కార్మికులకు, ప్రొడక్షన్ సెక్షన్‌లో టెక్నీషియన్లకు, పార్సిలు సెక్షన్‌లో గుమాస్తాలకుకూడా తక్కిన కార్మికులతోబాటు [illegible] జీతాలతో జనవరి నుండి వీటిని అమలు జరపాలని తీర్మానించారు

అలమూరు వంతెనను సత్వరముగా పూర్తిచేయాలనీ, మూడవ పంచవర్ష ప్రణాళికలో గోదావరి నదిపై రెండవ రైల్వేలైను వేయాలనివున్న ప్రతిపాదనతో బాటు గోదావరి రోడ్ [illegible] నిర్మాణానికి పూనుకోవాలనీ, ఇందుకై ప్రజా సంస్థలు ఆందోళన చేయాలనీ కోరారు.

మోటారు పరిశ్రమలో పని చేయు కార్మికులకు సాంకేతిక విద్య కల్గించుటకు, చట్టాలను తెలుగులో అందించుటకు ప్రభుత్వము, యజమానులు పూనుకోవాలని కోరారు.

రవాణా సలహాసంఘాల్లోనూ, ఆర్. టి ఏలు, సి ఆర్ టి. బి లో నూ కార్మిక ప్రతినిధులకు స్థానం యివ్వాలనీ, నేటి పరిస్థితులకు వర్తించేటట్లుగా మోటారు వెహికల్సు చట్టాన్ని సవరించాలనీ, ఆంధ్ర ప్రభుత్వం "రోడ్ ట్రాఫిక్ కోడ్"ను నూతన పరిస్థితులకు వర్తించేలాగున వెంటనే తయారు చేయాలనీ కోరారు.

మోటారు పరిశ్రమలో పనిచేయు కార్మికులు తమ హక్కుల సాధనతో బాటు, బాధ్యతలను, ప్రజల యెడల వినయవిధేయతలను హెచ్చుగా అలవరచుకోవాలనీ హెచ్చరించారు మరికొన్ని తీర్మానాలనుకూడా ఆమోదించారు.

నూతన కార్యవర్గం

తర్వాత క్రింది నూతనకార్యవర్గాన్ని ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు

అధ్యక్షులు : శ్రీ జె యస్ బాలాజీదాస్, ఉపాధ్యక్షులు : శ్రీయుతులు కోసాల వెంకటరెడ్డి (రాజమండ్రి), జెవిశెట్టి వీర్రాజు, డాక్టర్ యం కె. విశ్వనాథం (కాకినాడ), జగతా సుబ్బారాయుడు (పాశర్లపూడి), ప్రధాన కార్యదర్శి శ్రీ రెడ్డి సత్తిరాజు, కార్యదర్శులు : శ్రీముళ్ళపూడి సూర్యనారాయణ (అమలాపురం), శ్రీ టి జోగిరాజు (కాకినాడ), శ్రీ జి వీరభద్రరావు (అమలాపురం), శ్రీ డి వి సుబ్బారావు (రాజమండ్రి), కోశాధికారి శ్రీ కారెల్ల కృష్ణమూర్తి (రాజమండ్రి) వీరుగాక 51 మంది సభ్యులు.

మహాసభ అనంతరం అలంకరించబడిన లారీపై కార్మిక నాయకులను ఊరేగించారు

బాలమూర్తి పార్కువద్ద రాత్రి 7 గంటలకు శ్రీ జె యస్ బాలాజీదాస్‌గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

సభలో డాక్టర్ యం. కె. విశ్వనాధం, రాష్ట్ర కార్మిక నాయకులు శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ, ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం ఎల్ అంజయ్య, మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ చెలికాని రామారావు, కార్మిక నాయకులు శ్రీ సి వి కె రావుగారు ఉపన్యసించారు తదుపరి అల్లూరి సీతారామరాజు బుర్రకథ శ్రీ వేపకాయల వెంకట్రావు దళంచే చెప్పబడింది.

ఎస్. యం. ఆర్. కార్మికులకూలిరేటు రూపాయి ముప్పావలాకు పెంచాలని విజ్ఞప్తి

తాడేపల్లి, జనవరి 6

ఎస్.యం.ఆర్. కార్మికులకు కనీసం రోజుకు 1-12-0 అయినా కూలి ఇవ్వాలని కోరుతూ, ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి కార్మిక సంఘం, తాడేపల్లి సబ్‌డివిజన్ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం జనవరి 4 వ తేదీన జరిగింది సమావేశానికి యూనియన్ అధ్యక్షులు శ్రీ కె ఎల్ నరసింహం (ఎం పి)గారు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ జాతీయ విద్యుచ్ఛక్తి కార్మిక సంఘంద్వారా విద్యుత్కార్మికులలో చీలికలు తెచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ శ్రీ కె ఎల్ నరసింహంగారు మాట్లాడారు

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ చలపతిరావు విద్యుచ్ఛక్తిబోర్డులోని ఎస్ ఎం ఆర్ పనివారు అనుభవిస్తున్న దుర్భరపరిస్థితులను, ఇతర కార్మికుల సర్వీస్ పరిస్థితులను వివరించారు

ఉపాధ్యక్షులు శ్రీ బి వెంకటేశ్వరరావు విద్యుత్కార్మికులు కొందరు అధికారుల దుశ్చర్యలకు ఎలా లోనవుతున్నదీ,దానినిఎలా ఎదుర్కోవలసిందీ తెలిపారు.

ఉపాధ్యక్షులు శ్రీ ఎ వై శర్మ విద్యుత్కార్మికుల జీతాల స్కేల్సు, కన్‌స్ట్రక్షన్ సర్కిల్‌లో జరుగుతున్న అన్యాయాలు, కార్మికుల [illegible] విషయాలపై మాట్లాడారు

వయస్సు పరిమితి దాటిందనే కారణంతోనూ, చదువురాదనే కారణంతోనూ ప్రమోషన్లు ఇవ్వని ఎస్ ఎం. ఆర్ కార్మికుల కేసులు పరిశీలించాలని సమావేశంలో తీర్మానించారు

ప్రావిడెంట్ ఫండు చట్టాన్ని వెంటనే అమలుజరపాలని కోరారు

శ్రీ ఎం భావనారాయణ అధ్యక్షుడుగా, శ్రీ మహమ్మద్ ఇబ్రహీం కార్యదర్శిగా, మరో ఏడుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు

శ్రీ పి వి. జి. కుమార్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

రైల్వే ఇ. ఎల్. ఆర్. కార్మికుల సమస్య

చీరాల, జనవరి 5

రైల్వే ఇ ఎల్. ఆర్ అదనపు కార్మికులకు సీనియారిటీ ప్రకారం ఎం ఎల్ సి. జాబితాలు తయారుచేయాలని దక్షిణరైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి హెచ్ శివరామకృష్ణగారు బాపట్ల సెక్షన్ ఇ ఎల్ ఆర్. కార్మిక మహాసభలో రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఈ మహాసభ చీరాలలో డిసెంబరు 30న జరిగింది 200 మంది హాజరైనారు.

బాపట్ల సెక్షన్ కమిటీ కార్యదర్శి శ్రీ పి అంజయ్యగారు సభను ప్రారంభించారు.

ప్రతి ఇ. ఎల్. ఆర్. కార్మికునకు దినకూలి రు. 1-75 నయాపైసలు ఇవ్వాలని ఇ. ఎల్ ఆర్ కార్మికులు 6 నెలలు పూర్తిపనిచేసినయెడల సి. పి సి స్కేలు ఇవ్వాలని తీర్మానించారు.

నెల్లిమర్ల

నెల్లిమర్ల యువజన సంఘం సభ్యులు శ్రీ యస్. నారాయణరావు అధ్యక్షతన సమావేశమై శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అధ్యక్షుడుగా, శ్రీ కారుకొండ సుబ్బారావు ఉపాధ్యక్షుడుగా, శ్రీ కోరాడ అచ్చన్న కార్యదర్శిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

నియోజక వర్గాలలో ఎనికల ప్రచార సభలు

కనిగిరి, జనవరి 6

నెల్లూరు జిల్లా కనిగిరి నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన కొండారెడ్డిపల్లె, నేలటూరిపల్లె మిట్టపాలెం, బద్దిరుల్లాపురం, దొడ్డవెంకటపల్లె, దూబగుంట్ల, నరసమాంబాపురం గ్రామాలలో బహిరంగ సభలు జరిగాయి.

నేలటూరి గొల్లపల్లె, కొండారెడ్డిపల్లె గ్రామాల బహిరంగ సభల్లో శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి, శ్రీ షేక్ మస్తాన్ గార్లు ప్రసంగించారు మిగిలిన గ్రామాలలో శ్రీ షేక్ మస్తాన్‌గారు ప్రసంగించారు

అన్ని బహిరంగ సభల అనంతరం దొడ్డచింతల తిరుమల రెడ్డి సుబ్బయ్య బృందంచే "కష్టజీవి" బుర్రకథ చెప్పబడింది.

వోట్లిస్తామని ప్రజలచేత ప్రమాణాలు
కాంగ్రెస్‌వారి మోసపు ఎత్తుగడలు

ములుగు, జనవరి 6

వరంగల్ జిల్లా ములుగు తాలూకా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యం. కృష్ణ తన నియోజకవర్గంలో [illegible], ప్రమాణపత్రాలు వ్రాసి ప్రజలచేత బలవంతంగా సంతకాలు చేయించుకుంటున్నారు. "మేము మా ప్రమాణ పూర్తిగా కాంగ్రెసుకు తప్పనిసరిగా వోట్లువేసి గెలిపించుకోగలము" అని అందులో వ్రాసి వుందట

దొమ్మాట నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారారంభం

సిద్దిపేట, జనవరి 6

మెదక్‌జిల్లా దొమ్మాట నియోజకవర్గంలోని రాజగోపాలపేటలో ఎన్నికల ప్రచారానికి 1 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది ఈ సమావేశానికి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎం. కె మొయినొద్దీన్‌గారు అధ్యక్షత వహించారు. సభకు 1200 మంది ప్రజలు వచ్చారు. మెదక్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎ గురువారెడ్డిగారు కూడా సభలో పాల్గొన్నారు

నియోజకవర్గ అభ్యర్థి శ్రీ యం కె మొయినొద్దీన్‌గారు ఉపన్యసించుతూ, ఈ నియోజకవర్గంలో గత ఎన్నికలలోకూడా కమ్యూనిస్టు అభ్యర్థే గెలుపొందారనీ, ఈ అయిదేండ్లకాలంలో కమ్యూనిస్టుపార్టీ మాత్రమే ప్రజలకు అండగా నిలిచి బంచరాయి భూములు, [illegible] సమస్యలపై పోరాడిందని వివరించారు.

మర్పడగ గ్రామంలోకూడా కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన బహిరంగ సభ జరిగింది 8 వేల మంది హాజరైనారు. ప్రక్కగ్రామాలనుండి ప్రజలు ఊరేగింపుల రూపంలో వచ్చి సభలో పాల్గొన్నారు. సభకు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యం కె. మొయినొద్దీన్‌గారధ్యక్షత వహించారు సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఏ గురువారెడ్డిగారు ఉపన్యసించారు.

అనంతరం రెండు సభల్లోనూ పద్దకొండ బుర్రకథ దళంవారు కేనిగుంట రాంరెడ్డి బుర్రకథ చెప్పారు

దెందుకూరు కమ్యూనిస్టు సమావేశం
శ్రీ శంకరయ్యగారిని గెల్పించడానికి కృషి

మధిర, జనవరి 5

మధిర తాలూకాలోని దెందుకూరు గ్రామ కమ్యూనిస్టుశాఖ సానుభూతిపరుల సమావేశం డిసెంబరు 28 వ తారీఖున శ్రీ చుండూరు రామకోటయ్యగారి అధ్యక్షతన జరిగింది. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ బోడపుడి వెంకటేశ్వరరావు, మధిర బ్లాకు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి కోటేశ్వరరావుగార్లు హాజరైనారు.

మధిర నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి శ్రీ రావిళ్ళ శంకరయ్యగారిని, పార్లమెంటు నియోజకవర్గంలో కార్మిక నాయకుడు శ్రీ టి బి. విఠల్‌రావు గారిని గెలిపించవలసిందిగా కోరారు.

మధిర బ్లాకు పంచాయతీ సమితిలో పెద్దగ్రామాల అధ్యక్షులు తమ ప్రత్యర్థి పార్టీలకు చెందిన వారయినప్పటికే స్థాయీ సంఘాలలోకూడా సభ్యులుగా తీసుకోనటువంటి పక్షపాతం వహించిన సమితి అధ్యక్షుని (ప్రస్తుత శాసనసభ కాంగ్రెసు అభ్యర్థి) ఈ నియోజకవర్గంలో ఓడించాలని బ్లాకు కమిటీ కార్యదర్శి మనవి చేశారు శ్రీ చుండూరు వాసుదేవయ్యగారు కన్వీనరుగా 25 మందితో ఎన్నికల కమిటీ ఎన్నుకోబడింది

ఇల్లూరు గ్రామ కమ్యూనిస్టు శాఖ, సానుభూతిపరుల సమావేశం డిసెంబరు 80 న శ్రీ పుత్తేపురపు రాఘవయ్యగారి అధ్యక్షతన జరిగింది బ్లాకు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి కోటేశ్వరరావుగారు హాజరైనారు. అన్ని వర్గాలకు చెందిన ముఖ్యులు కూడా పాల్గొన్నారు

గ్రామ పంచాయతీలో ఓడించినట్టే శాసనసభ నియోజకవర్గంలో కూడ శ్రీ దుగ్గినేని వెంకయ్యను ఓడించాలని నిర్ణయించి, స్వతంత్ర అభ్యర్థి శ్రీ రావిళ్ళ శంకరయ్యగారిని గెలిపించాలని నిర్ణయించారు శ్రీ పఠీకల రాఘవులుగారు కన్వీనరుగా 9 మందితో ఎన్నికలకమిటీ ఏర్పడింది

వరంగల్లుజిల్లాలో ఎన్నికల సంరంభం

వర్ధన్నపేట, జనవరి 6

వరంగల్లుజిల్లా వర్ధన్నపేట, ఘనపుర నియోజకవర్గ గ్రామాలలో ఇటీవల కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన ఎన్నికల బహిరంగసభలు జరిగాయి.

సుద్యాలలో జరిగిన సభకు శ్రీ గొట్టము రామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు పార్లమెంటు అభ్యర్థి శ్రీ యస్ రామనాథం, అసెంబ్లీ అభ్యర్థి శ్రీ ఎస్ మోహనరావు, శ్రీ పెండ్యాల రాఘవరావు, శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ టూక్యా, శ్రీ గాండ్ల మల్లయ్యగార్లు ఉపన్యసించారు

అయినవోలులో జరిగిన సభకు శ్రీ చెన్న మల్లు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్ రామనాథం, శ్రీ మోహనరావు, శ్రీ ఇస్మాయిల్‌గార్లు ఉపన్యసించారు.

కూనారంలో జరిగిన సభకు శ్రీ కె అయిలయ్యగారు అధ్యక్షత వహించారు శ్రీ ఎస్ మోహనరావు, శ్రీ ఇస్మాయిల్, శ్రీ టూక్యాగార్లు ప్రసంగించారు

శ్రీగారంలో జరిగిన సభకు శ్రీ కె బలరాములుగారు అధ్యక్షత వహించారు శ్రీ ఎస్ మోహనరావు, శ్రీ ఇస్మాయిల్, తదితరులు మాట్లాడారు. అన్ని సభలలోను తమ్మడపల్లి దళం వారు బుర్రకథ చెప్పారు

తోట్లవల్లూరు ప్రాంత కమ్యూనిస్టు సమావేశం

తోట్లవల్లూరు, జనవరి 7

తోట్లవల్లూరు పంచాయతీ ప్రాంత కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం ఈ నెల 6 వ తేదీ పార్టీ యెన్నికల కార్యాలయంలో శ్రీ అబ్దుల్ సయ్యద్ సాహెబ్ గారి అధ్యక్షతన జరిగింది వివిధపేటలనుండి 100 మంది హాజరైనారు. కంకిపాడు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మైనేని లక్ష్మణస్వామిగారు ఎన్నికల ముందు కాంగ్రెసువారు చేసుకున్న వాగ్దానాలతర్వాత ఎలా బుట్టదాఖలు చేయబడుతున్నవో, కాంగ్రెసుపాలనలో పేదలజీవితం ఎంత నికృష్టంగా తయారైందో వివరించారు.

పిదప నియోజకవర్గ పరిస్థితులను గూర్చి కార్యదర్శి శ్రీ మండేపూడి నాగభూషణరెడ్డిగారు తెలియజేశారు.

శ్రీ కొల్లా వెంకటేశ్వరరావు అధ్యక్షులుగాను, శ్రీ మాకినేని రాజగోపాలరావు గారు కార్యదర్శిగాను 25 మందితో గ్రామ ఎన్నికల కమిటీ ఎన్నుకోబడింది.

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో సభలు

బెల్లంపల్లి, జనవరి 5

ఆసిఫాబాద్ నియోజకవర్గం ఉట్నూరు తాలూకా బీరుసాయిపేట, బోటుపేట, నాగాపురం, పాతఉట్నూరు గ్రామాలలో ఇటీవల అరుణ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలలో జిల్లా రైతు నాయకుడు శ్రీ పి నర్సయ్యగారు ఉపన్యసించారు

సిరిపురంలో జరిగిన ఎన్నికల సభకు 12 గ్రామాలనుండి గోండు రైతులు వందలాదిమంది డప్పులవాయిద్యాలతో బాజా భజంత్రీలతో వచ్చారు. పట్వారీల లంచగొండితనం గురించి ప్రజలుసభలో తెలియజేశారు

కొంతపాకలో సభ

వరంగల్, జనవరి 6

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో కొంతపాక గ్రామంలో 8 వ తేదీన 500 మంది ప్రజలతో వూరేగింపు, రాత్రి 2000 మంది ప్రజలతో బహిరంగసభ జరిగినవి శ్రీ మల్లయ్యగారు అధ్యక్షత వహించారు.

సభలో పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి శ్రీయస్ రామనాథం, వర్ధన్నపేట శాసనసభ అభ్యర్థి శ్రీ పెండ్యాల రాఘవరావు, సంగెం బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎ టూక్యా, మడికొండ బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ తోకల రంజరెడ్డిగార్లు వుపన్యసించారు.

సభను మధ్యలో ఆటంక పరచడానికి, స్థానిక పెత్తందార్లు భూస్వాములు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె ప్రతాపరెడ్డిగారి ప్రోత్సాహంతో విఫలయత్నం చేశారు

తమ్మడపల్లి దళంవారు బుర్రకథ చెప్పారు.

మెదక్ జిల్లాలో ఎన్నికల సభలు

మెదక్, జనవరి 6

మెదక్‌జిల్లా బూతిపురంలో ఇటీవల కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన ఎన్నికల బహిరంగసభ జరిగింది సభలో 1200 మంది పాల్గొన్నారు శ్రీ కె రామకృష్ణారావుగారు అధ్యక్షత వహించారు శ్రీ శివశంకర్, శ్రీ బీంలా (తాలూకా కమిటీ సభ్యులు) గార్లు మాట్లాడారు. జోడుగులదళంవారు కేవల్ కిషన్ బుర్రకథచెప్పారు వివిధవేషాలు ప్రదర్శించారు. పాతూరు, కస్తూరపురం, రాంపురాలలో కూడా బహిరంగసభలు జరిగాయి.

మెదక్ పట్టణ కమ్యూనిస్టు సమావేశం

మెదక్, జనవరి 6

మెదక్ నగర కమ్యూనిస్టుసమితి సమావేశం శ్రీ ఎస్ ఆలీగారధ్యక్షతను పార్టీ ఆఫీసులో 25 వ తేదీన జరిగింది కార్యదర్శులు శ్రీ కె. రాంకిషన్‌రావు, శ్రీ వి శ్రీరాంరెడ్డి గారలు, మున్సిపల్ ఎన్నికల తర్వాత జరిగిన పనిని సమీక్షించారు తర్వాత శ్రీ జి ఈశ్వరయ్య, శ్రీ దస్తగిర (తాలూకా కమిటీ కార్యదర్శి) గార్లు తాలూకా పని రిపోర్టు నిచ్చారు. సమావేశంలో మెదక్ నియోజకవర్గం అభ్యర్థిని శ్రీమతి ఆనంద కేవల్ కిషన్ కూడా మాట్లాడారు

వ్యవసాయ మంత్రి అనుచరుని దౌర్జన్యం

మానుకోట, జనవరి 6

ముంగ్లి అప్పయ్య అను బలపాల గ్రామ విద్యార్థి మానుకోట స్వతంత్ర అభ్యర్థి కార్యాలయానికి వెళ్ళి అచ్చటి వారితో మాట్లాడి వచ్చినాడనే కక్షతో ఈ నెల 8 వ తేదీ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అనుచరుడు దేవులపల్లి నర్సయ్య, హైస్కూలులో ఉన్న అతని సైకిలును లాక్కొన్నాడు తన సైకిలును పంచాయతీ ఆఫీసుకు వారు తీసుకవెళ్ళారని తెలిసి, అడుగుటకు వెళ్ళగా అతనిని జుట్టు పట్టుకొని చావమోదినారు అప్పయ్య తండ్రిని నానాబూతులు తిట్టారు. వీరి యింట్లో ఎవరూ జీతం వుండకూడదని, చాకలి, మంగలివారు పనిచేయకూడదని ఆజ్ఞాపించాడు వీరి పశువులు స్వంత చేనులో మేస్తుండగా బందెల దొడ్డిలో వేయించాడు

కాంగ్రెస్ వారి వింత ప్రచారాలు

మధిర, జనవరి 6

మధిర బ్లాకు పంచాయతీ సమితి అధ్యక్షులు, ప్రస్తుతం మధిర శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి (కాంగ్రెసు) తన ప్రచారం కొరకు సమితి జీపును, డ్రైవరుగా జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శీలం సిద్దారెడ్డిగారిని వుపయోగించుకుంటున్నారు. వీరు ఒక గ్రామానికి వెళ్ళి అక్కడ కమ్యూనిస్టుపార్టీ ముఖ్యుని ఇంటికి పోయి, ఈ పూట మేము మీ ఇంట్లోనే భోజనం చేస్తామని చెప్పి, వారింట భోజనం చేసి, ప్రక్క గ్రామానికివెళ్ళి ఆ గ్రామంలో వారంతా కాంగ్రెసుగా మారారని, రాజీనామాలు ఇస్తున్నారని ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుడు మార్గాన పెట్టజూస్తున్నారు. కాబట్టి, మధిర నియోజకవర్గ వోటర్లు ఇట్టి అసత్య ప్రచారాలకు మోసపోవద్దని, కమ్యూనిస్టుపార్టీ బలపరచే స్వతంత్ర అభ్యర్థి శ్రీ రావిళ్ళ శంకరయ్యగారిని గెలిపించాలని మధిర బ్లాకు కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

నలాకపురం కమ్యూనిస్టు సమావేశం

నర్సంపేట, జనవరి 5

వరంగల్లుజిల్లా నర్సంపేటబ్లాకు నలాకపురంలో ఇటీవల కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం జరిగింది సమావేశానికి శ్రీ కె. నారాయణరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ సి భూపాల్‌రెడ్డిగారు రాజకీయ నివేదిక ఇచ్చారు

తర్వాత నర్సంపేట బ్లాకు కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ కె మల్లారెడ్డిగారు ఎన్నికల నిర్మాణం గురించి మాట్లాడారు. శ్రీ బి సిద్దారెడ్డిగారు కన్వీనరుగా పదమూడుగురితో ఎన్నికల కమిటీని ఎన్నుకున్నారు

చీమకుర్తి కమ్యూనిస్టు ఎన్నికల కార్యాలయం

చీమకుర్తి, జనవరి 6

ఒంగోలు తాలూకా చీమకుర్తిలో జనవరి 4వ తేదీ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యాలయం తెరువబడింది. సంతనూతలపాడు బ్లాకు కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు శ్రీ పరిశెట్టి రామలింగంగారు జెండా ప్రతిష్టాపన జరిపించారు.

వీరవల్లి ఉపాధ్యాయ, విద్యార్థిబృందంఆదర్శం

వీరవల్లి, జనవరి 5

కృష్ణాజిల్లా గన్నవరంలో ఈ సంవత్సరం జరుగనున్న ప్రాంతీయ ఆటల పోటీలలో బాలికల "త్రోబాల్"లో గెలుపొందినవారికి కృష్ణాజిల్లా వీరవల్లి పరిషత్ హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థి బృందం కలసి రు. 150 ల విలువగల రోలింగ్ షీల్డు కప్పును బహూకరించుటకు నిర్ణయించారు.

కమ్యూనిస్టుపార్టీ నిధికి శ్రమదానం

కంభంపాడు, జనవరి 7

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా గొల్లమంద గ్రామవాసులు నాలుగు ఎకరముల వరికోత కోయగా వచ్చిన ధాన్యం 80 మానికెలు కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల నిధికి యిచ్చారు. అదే గ్రామయాదవులు ఒక యకరం వరికోత కోసి వచ్చిన 20 మానికెల వడ్లు కమ్యూనిస్టుపార్టీ యెన్నికలనిధికి యిచ్చారు.

దరఖాస్తుదార్లకు కాకుండా కొత్తవారికి బంజర్లు కేటాయింపు

తేలప్రోలు, జనవరి 4

గన్నవరం తాలూకా తేలప్రోలు గ్రామస్థులు బంజరు భూములకు దరఖాస్తులు పెట్టారు వాటిని ఎంక్వయిరీ చేసి భూములు వీరికి బంజరుగా చేయవచ్చునని రెవెన్యూ ఇన్‌స్పెక్టరు, గ్రామాధికార్లు సిఫార్సు చేశారు. అయితే వెళ్ళిన దరఖాస్తులను కాదని, క్రొత్తవారికి బంజరు చేస్తున్నట్లు పుకారుగా వున్నది. దీనివల్ల దరఖాస్తుదార్లు ఆందోళన పడుతున్నారు.

ఆఫీసు గుమస్తాలు తమ పేరుతో కొంత భూమిని బంజారు చేయించుకున్నట్లు పుకారుగా వున్నది సర్వే నెంబరు 1177/2 లో వవుటపల్లి పిచ్చమ్మ 4 యకరాలకు దరఖాస్తు పెట్టింది ఆమె భర్త లోగడ మిలటరీకి వెళ్ళి తరువాత గన్నవరం, బెజవాడ, నూజివీడు తాలూకాల్లో ప్యూన్‌గా పనిచేసి చనిపోయాడు. ఆమె యీ భూమిని రెండేళ్ళు 6 సంవత్సరాలనుండి సాగు చేసుకుంటున్నది దీనిని మార్చుతున్నట్లు తెలుస్తున్నది. అందువల్ల ఆమె కలెక్టరుకు, ముఖ్యమంత్రికి, [illegible] రిపోర్టు చేసుకొన్నది.

రాజాంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ప్రారంభం

రాజాం, జనవరి 4

శ్రీకాకుళం జిల్లా రాజాంలో శ్రీ బొబ్బిలి కుమార్ రాజా (చీపురుపల్లి పార్లమెంటు కాంగ్రెసు అభ్యర్థి) గారిచే టెలిఫోన్ ఎక్స్చేంజి ప్రారంభోత్సవం చేయబడింది సభకు శ్రీ పైడి నరసింహ అప్పారావుగారు అధ్యక్షత వహించారు

సభాధ్యక్షుడూ, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ తెండి సూర్యన్నగారు సభను ఎన్నికలవేదికగా ఉపయోగించుకొన్నారు కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించమని కోరారు.

సమాచార శాఖోద్యోగికి వీడ్కోలు - సన్మానం

అనంతపురం, జనవరి 2

అనంతపురంలో పౌరసంబంధ సమాచారోద్యోగి శ్రీ పి వి [illegible] నరసింహారావుగారు విశాఖపట్నంలో వున్నత పదవిలో ప్రవేశించుటకు పోతున్న సందర్భంలో రెండవ తేదీన వారికి పత్రికా విలేకరులు తేనీటివిందుచేసి వీడ్కోలిచ్చారు. సాధన పత్రికా సంపాదకులు శ్రీ పప్పూరు రామాచార్యులు అధ్యక్షత క్రింద జరిగిన సమావేశములో శ్రీ పరిగి భానుమంతరావు, శ్రీ హెచ్. యస్ రావుగార్లు విశేషములతో వారి సన్నిహితత్వాన్ని, సమాచారాన్ని ప్రశంసించారు (వి వి)

గ్రెయిన్ అలవెన్సుకై ఢిల్లీ లేబర్ కోర్టులో గని కార్మికుల అర్జీ

గూడూరు, జనవరి 4

మద్రాసు రీజనల్ లేబర్ కమిషనర్ ఇచ్చిన సలహాపై నాలుగు మైకా గనులలో పనిచేసే 870 మంది కార్మికులు తమకు రు. 14918-60 లను గ్రెయిన్ అలవెన్సుగా యిప్పించాలని ఢిల్లీలోనున్న సెంట్రల్ లేబరు కోర్టులో దరఖాస్తులు పెట్టారు ఖర్చులను కూడా గని యజమానివద్ద ఇప్పించమని కోరారు.

నెల్లూరుజిల్లా మైకాగని కార్మికులకు కేంద్ర ప్రభుత్వపు 1952 నాటి అవార్డు ప్రకారం ఇవ్వవలసిన గ్రెయిన్ అలవెన్సు రోజుకి 0-2-0 లు [illegible] కళ్యాణరామా, సీతారామా, కందలి సాయిరామా, తూర్పువూండ్ల శ్రీనివాసా, కర్నల్ మైకాగని యజమానులు ఇవ్వడం మానివేశారు

19-5-60 నుండి 11-6-61 వరకు ప్రతి కార్మికునికి రు. 89 - 96 ల చొప్పున గని యజమానులు కార్మికులకు చెల్లించవలసియున్నది. (వి. వి.)

కైకలూరు సమితి ఉపాధ్యక్షుని ఎన్నిక

కైకలూరు, జనవరి 5

కైకలూరు పంచాయతీ సమితి ప్రత్యేక సమావేశములో దొడ్డిపట్ల పంచాయతీ అధ్యక్షుడు శ్రీ చంద్రింగి వెంకటనర్సింగరావు కైకలూరు పంచాయతీ సమితి ఉపాధ్యక్షులుగా డిసెంబరు 27 న ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు.

కిళ్లీలకు, తాంబూలములకు
రూచి
సుగంధ ద్రవ్యసముదాయము.
కిళ్ళీకొట్లలో వాడబడుచున్నది
నానా కాస్మెటిక్సు విజయవాడ-2

డాక్టరుగావుండండి
ఇంటిదగ్గర కూర్చుని పోస్టల్ ట్యూషన్ ద్వారా గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజి నుండి డిప్లొమా పొందవచ్చును ఉచిత ప్రాస్పెక్టసు కొరకు వ్రాయండి
Indian Homeopathic College, (Vav), Jullunder City

ఊపిరి తిరగనీయకుండా బాధించే పొడి
దగ్గుకు
త్వరితమైన, నిశ్చయమైన
గృహస్థ నివారిణి
Alembic
గ్లైకోడిన్
టెర్ప్ వసాకా

Pompia PIGMENTS
Asfa Agency,
45, Jangikar Street,
Bombay-3

మా యొక్క
పాంపియా పిగ్‌మెంట్లు
ఉపయోగకరమైనవి,
మరియు
తినుటకురుచికరమైనవనికూడ
ఆరోగ్యశాఖ వారిచే
సర్టిఫై చేయబడినవి

14
విడుదల
శ్రీకృష్ణ బాలాజీ ప్రొడక్షన్స్ వారి
ఆదర్శవీరులు
మాటలు, పాటలు అనిసెట్టి * సంగీతం M రంగారావు
M. గిరిబాబు

నాగార్జున సాగర్ ఆనకట్ట నిర్మాణంలో ప్రతిష్టంభన

5,000 కార్మికులను పనిలోకి రాకుండా కంట్రాక్టర్లు ఆపివేసిన ఫలితం

విజయపురి, జనవరి 7

పనికి ఆలస్యంగా వచ్చారనే నెపంతో నాగార్జున సాగర్ కుడిప్రాంతంలో సుమారు అయిదువేల మంది కార్మికులను కంట్రాక్టర్లు మొన్న పనినుండి త్రిప్పి పంపారు మరునాడు కార్మికులు పనికిపోతే, పనికి రాకుండా అపుచేశారు

కంట్రాక్టర్లు ఎలాంటి పరిష్కార మార్గానికి రాకుండా బిర్రబిగుసుకు కూర్చున్నందువల్ల నేటినుంచి ఆనకట్ట ఎడమ ప్రాంతంలో పని చేస్తున్న సుమారు అయిదువేలమంది కార్మికులు కూడా, సానుభూతిగా పనినుంచి తిరిగి పోయారు. ఆనకట్ట మొత్తంపని అంతా స్తంభించి పోయింది.

వివాద పరిష్కారం కొరకు, ఎంప్లాయీస్ అండ్ లేబర్ యూనియన్ ప్రయత్నిస్తుండగా యూనియన్‌తో సంప్రతింపులకు కంట్రాక్టర్లు నిరాకరిస్తున్నారు.

పరిష్కారానికి కార్మికులు సూచించిన మార్గం ఇది. రోజుకు 8 గంటల పని సక్రమంగా చేయించుకోవడం, కార్మికులు పనికి వచ్చిపోయేందుకు ఆనకట్ట ప్రాంతంలో సైరన్ పెట్టడం, చేసిన పనిరోజులకు కోతలేకుండా సక్రమంగా వారాంతంలో బట్వాడా చేయడం

ఈ కోర్కెలు ఏవీ ఇంతవరకూ సక్రమంగా అమలు జరగడంలేదు

నాగార్జునసాగర్ నిర్మించే తీరు

శ్రీ మందపాటి నాగిరెడ్డిగారి విమర్శ

దాచేపల్లి, జనవరి 7

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టేతీరు చూస్తే 1964 లో నీరు వదిలే సూచనలు కనపడటంలేదని కమ్యూనిస్టుపార్టీ శాసన సభ్యుడు శ్రీ మందపాటి నాగిరెడ్డిగారు ఇక్కడ జరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో అన్నారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారి రాక సందర్భంలో ఈ బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. సభకు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కోలా సుబ్బారెడ్డి గారు అధ్యక్షత వహించారు.

ప్రాజెక్టు వస్తుందని, నీరు దొరుకుతుందని ఆశతో ఎదురుచూస్తున్న రైతులు ఆ నీరు ఉపయోగించుకొంటే ఎకరానికి 60-70 రూపాయలు చెల్లించమని అడగటానికి ప్రభుత్వం అప్పుడే బిల్లులు ప్యాసుచేసివుంచిందని, దీనిని రైతులు గమనించి, మరిపోటు చేయాలని శ్రీ నాగిరెడ్డి హెచ్చరించారు

"ప్రజలు ఆందోళన చేయగా చేయగా ప్రభుత్వం దిగివచ్చి నాగార్జున సాగర్ ప్రాజెక్టు మంజూరుచేసింది 59 8 అడుగులఎత్తు(ఎఫ్ టి ఎల్)ప్రాజెక్టుకు రు. 120 కోట్లు అవుతాయని ఆనాడు అంచనావేసింది"

"కాని ఈనాటి పథకాల పెరుగుదల మూలంగా, తదితర కారణాలవల్ల అది 150 కోట్ల రూపాయలకు పెరిగింది.

ఇప్పటికి మన ప్రభుత్వం ఖర్చు చేసింది 48 కోట్లు. ఈ 48 కోట్లుకూడా ప్రతి సంవత్సరం కేంద్రంతో కుస్తీ పట్లు పడితేగాని రాలేదు ఈ లెక్కన మన ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుంది? ఎప్పుడు నీళ్ళు వస్తాయి?

"అంచనాల ప్రకారం కుడికాల్వ 160 మైళ్ళు త్రవ్వాలి. కాని ఇప్పటికి సుమారు 40 మైళ్ళవరకు త్రవ్వకం సాగివుంటుంది. ఈ 40 మైళ్ళలో కూడా మాచెర్లవద్ద, కారెంపూడివద్ద అక్విడెక్టులు కట్టాలి. అనేకచోట్లవంతెనలు నిర్మించాలి సొరంగాలు త్రవ్వాలి. దీనికికూడా 7 సంవత్సరాలు పట్టింది. 40 మైళ్ళకు 7 సంవత్సరాలు పట్టితే 160 మైళ్ళ కాల్వ ఎప్పుడు అవుతుందో ఆలోచించండి ఈ నీరు ప్రవహిస్తుందని ఎదురుచూసే కరువు ప్రాంతాలకు ఏనాడు విముక్తి కలుగుతుంది?

"నీళ్ళు వచ్చాయే అనుకొందాం. ఇల్లలుకగానే పండుగకాదు. ఈ ప్రాజెక్టు క్రింద నీరు సరఫరా చేయటం వల్ల భూములు బాగుపడుతున్నాయని వాటి విలువ హెచ్చుతుందనే నెపంతో సంవత్సరానికి 40-50 రూపాయల చొప్పున 20 సంవత్సరాల వరకూ అభివృద్ధిపన్ను చెల్లించాలి అంతేకాదు, రెండుకార్లు పంట అయితే ఎకరానికి 22½ రూపాయలు, ఒక్కకారుపంట అయితే 12½ రూపాయలు శిస్తు చెల్లించాలి ఇదికాక ఇంకా సెస్సులు, సర్‌ఛార్జీలు అన్నీ కలుపుకొంటే ఎకరానికి 60-70 రూపాయలు చెల్లించాలి.

"సరే, చెల్లించారే అనుకొందాం. నీరు వస్తుంది. కాని నీరు ప్రవహించటానికి మీ భూములు యెత్తు పల్లాలు సరిచేసుకొనేసరికి ఎకరానికి 200 రూపాయల వరకూ అవుతుంది

"ఈ అధికపన్నుల భారాన్ని గురించి మీకు చెప్పకుండా 'మేము ప్రాజెక్టు కట్టాం, మాకు ఓటివ్వండి' అని చేస్తున్న ప్రచారాన్ని గమనించాలి.

"పోనీ, ఈ భారాన్నంతా భరించి, ఎన్ని సంవత్సరాలయినా ఆగి, మనం కాకపోతే మన బిడ్డలయినా అనుభవిస్తారనుకొంటే, ఇపుడు అసలు నీళ్ళకే మోసం వచ్చింది

గుల్హాటీ కమిషన్ నియమించి రెండవ దశకు ఎగనామం పెట్టే ఆలోచనలు జరుగుతున్నాయి ఈ నీటి తగాదాకు సంబంధించిన అన్ని రాష్ట్రాల్లోను, కేంద్రంలోను కాంగ్రెస్సే పరిపాలిస్తోంది అయినా వాళ్ళూవాళ్ళూ కాట్లాడుకొంటున్నారు.

"మనరాష్ట్రంలో కాంగ్రెసు నాయకులు పదవులకోసం కాట్లాడుకొంటూ, నదీజలాలపై మన హక్కుల రక్షణ విషయంలో అలక్ష్యం చేయటం మూలంగా ఈ ప్రమాదం మరింత ఎక్కువైంది.

"మనం ఎన్నో సంవత్సరాలుపోరాడి సాధించుకొన్న ప్రాజెక్టునుంచి వచ్చే సత్ఫలితాలను మనం సత్వరం అనుభవించాలంటే, యీ అభివృద్ధి పన్ను భారం మనమీద పడకుండా వుండాలంటే మనం ఒక పెద్దఉద్యమాన్ని నిర్మించాలి.

"కాంగ్రెస్ ప్రభుత్వంయొక్క ఈ విధానాలను నిరోధించాలంటే కమ్యూనిస్టు సభ్యులను అధికసంఖ్యలో గెలిపించాలని, ఈ నియోజకవర్గంలోంచి పోటీచేస్తున్న కమ్యూనిస్టు అభ్యర్థి కోలా సుబ్బారెడ్డిని గెలిపించాల"ని విజ్ఞప్తి చేశారు.

కుడికాల్వమీద పనులు చురుకుగా సాగకపోవటానికి ప్రభుత్వం గిట్టుబాటు అయ్యేరేట్లు ఇవ్వకపోవటంవల్ల కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవటమే కారణమని, ఇందువల్లమంజూరైనడబ్బు కూడా ఖర్చుకాని పరిస్థితి ఏర్పడి, వెంటనే అవసరమున్నా, లేకపోయినా సుమారు 80 లక్షల రూపాయల విలువగల యంత్రాలకు ఆర్డర్లిచ్చినారని ఇక్కడ తెలుస్తోంది

4 లక్షల టన్నుల బర్మా బియ్యం

ఇండొనీషియా కొనటానికి ఒప్పందం

రంగూన్, జనవరి 9

బర్మానుండి 4 లక్షల టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేయుటానికి ఇండొనీషియా అంగీకరించింది ఈ ఒప్పందంపైన రంగూన్‌లో ఉభయ దేశాల ప్రతినిధులు నేడు సంతకాలు చేశారు.

మాలొటావ్‌చే వియన్నాలో తిరిగి పదవీస్వీకారం

మాస్కో, జనవరి 8

"అణుశక్తి అంతర్జాతీయ సంస్థ"లో సోవియట్ శాశ్వత ప్రతినిధిగా తన బాధ్యతలను తిరిగి స్వీకరించేందుకు మాలొటావ్ మాస్కోనుండి వియన్నా వెళ్ళారని సోవియట్ అధికారవర్గాల వారు నేడు తెలిపారు ఈ అంతర్జాతీయ ప్రధాన కార్యాలయం ఆస్ట్రియా రాజధాని వియన్నాలో ఉంది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభలో మాలొటావ్ మొదలైన కొందరిపై తీవ్రమయిన విమర్శలు జరగడమూ, ఆసందర్భంలో మాలొటావ్ మాస్కో వెళ్లడమూ పాఠకులకు తెలిసినదే.

బజారు ధరలు

విజయవాడ, జనవరి 9

(విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నుండి)
వ్యవసాయ పంటల టోకుధరలు (ఒక క్వింటాల్ ధరలు)
(ఒక క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 220½ పౌన్లు)

1 ధాన్యము	మొదటి రకము	రెండవ రకము		
విజయవాడలో సంబర్లు	రు. 48-25	అక్కుళ్ళు	రు 38-75	
గుంటూరులో సన్నాలు	41-88	మసూరి	38-00	
తెనాలిలో 19 నెంబరుసన్నాలు	40 19	తెనాలిలో మసూరి	38-18	
నెల్లూరులో మొలకొలుకులు	48-50	ఎర్రకేసర్లు	37-00	
చిత్తూరులో సెంబర్లు	—	సాంబారకము	—	
తాడేపల్లిగూడెంలో సన్నక్రిష్ణ కాటుకలు	48-75	అక్కుళ్ళు	39-48	
సామర్లకోటలో ఫారం అక్కుళ్ళు	42-20	అక్కుళ్ళు	40-86	
కాకినాడలో సంబర్లు	——	అక్కుళ్ళు	41-58	
ఆముదాలవలసలో సన్నాలు	—	అక్కుళ్ళు	32-00	
పార్వతీపురంలో సన్నాలు	31-30	అక్కుళ్ళు	31-48	
గుడివాడలో సంబర్లు	37-67	అక్కుళ్ళు	38-67	
పాలకొల్లులో సన్న క్రిష్ణకాటుకలు	36-00	అక్కుళ్ళు	(పాతవి) 40.00	
ఏలూరులో కిచ్చిడి	47-05	అక్కుళ్ళు	40-09	
2 మిల్లు బియ్యము, మొదటి రకము		రెండవరకము		
విజయవాడలో సెంబర్లు	రు. 76-50	అక్కుళ్ళు	రు. 61-50	
గుంటూరులో సన్నాలు	రు 62-19	మసూరి	రు 56-75	
తెనాలిలో 19 వ నెంబరు సన్నాలు	62-96	మసూరి	60-60	
నెల్లూరులో మొలకొలుకులు	74-00	ఎఱ్ఱ కేసర్లు	58-00	
చిత్తూరులో సెంబర్లు	—	సాంబారకము	—	
తాడేపల్లి గూడెములో సన్నక్రిష్ణ కాటుకలు	66-40	అక్కుళ్ళు	60-87	
సామర్లకోట ఫారం అక్కుళ్ళు	66-98	అక్కుళ్ళు	62-96	
కాకినాడలో సెంబర్లు	71-67	అక్కుళ్ళు	62-29	
పార్వతీపురములో సన్నాలు	49-25	అక్కుళ్ళు	48-25	
ఆముదాల వలసలో సన్నాలు	—	అక్కుళ్ళు	—	
గుడివాడలో సంబర్లు	62-84	అక్కుళ్ళు	60-81	
పాలకొల్లులో సన్నక్రిష్ణకాటుకలు	65-88	అక్కుళ్ళు	61-88	
ఏలూరులో కిచ్చిడి	75-12	అక్కుళ్ళు	61-71	
3 నార	మొదటిరకము	రెండవరకము	మూడవరకము	
విజయనగరము	రు 57-61	రు. 58-59	రు 52-27	
కలకత్తా (అస్సాంరకము)	రు 80-88	—	—	
4. వేరుశనగ	కాయలు	పప్పు	నూనె	
విజయవాడలో	రు. 78-50	రు. 97-75	రు. 186-00	
గుంటూరులో	రు. 62-00	—	రు. 185-00	
4. వేరుశనగ	కాయలు	పప్పు	నూనె	
నంద్యాలలో	65- 62	87-50	175-00	
ఆదోనిలో	65-62	—	—	
కడపలో	—	—	—	
చిత్తూరులో	—	—	—	
అనంతపురంలో	—	—	—	
విజయనగరంలో	60-96	87-12	182-91	
ఆముదాల వలసలో	—	—	—	
జగ్గయ్యపేటలో	—	—	—	
5 అపరాలు	కందులు	మినుములు	పెసలు	శనగలు
విజయవాడలో	38-50	67-00	48-00	46-00
గుంటూరులో	36-00	68-00	48-00	51-08
రాజమండ్రిలో	గుడివాడ రకము	దేశవాళిరకము		పంజాబు రకము
	44.00	58-00	48-00	47-00
విశాఖపట్నంలో	—	58-88	50-00	50-00
		దేశవాళి రకము		పంజాబు రకము
విజయనగరంలో	—	58-78	45-20	49-00
ఆముదాల వలసలో	—	—	—	—
పార్వతీపురములో	34-84	50-44	47-85	46-15
6 జీడిపప్పు			బద్దలు	ముక్కలు
	గుండ్లు అమెరికన్‌రకం రు. 490-97			
వేటపాలెంలో	ఇండియన్ రకము	రు 445-45	409-90	309-99
7 పసుపు	కొమ్ములు	దుంపలు	కాన్పూరురకము	కేకూర్పేట
దుగ్గిరాలలో	—	—	—	—
కడపలో	—	—	—	—
8 బెల్లము	మొదటిరకము	రెండవరకము	మూడవరకము	
అనకాపల్లిలో	—	—	—	
హిందూపురంలో	—	—	—	
చిత్తూరులో	—	—	—	
9 పుగాకు	నాటురకము			
	విజయవాడలో రు. 285/-	గుంటూరులో రు. —		
10 నెయ్యి	గుంటూరులో రూ 480/-			
11 ఉల్లిపాయలు	బళ్లారిరకము	నాటురకము		
తాడేపల్లి గూడెంలో	20-90	27-50		
హిందూపురంలో	—	—		
కడపలో	—	—		
12 జొన్నలు	తెల్లరకము అనంతపురంలో రు —	నంద్యాలలో రు —		
	పచ్చరకము ,, —	,, 31-75		
13 మిర్చి	దేశవాళిరకము	జి 2 రకం	చర్లరకము	
గుంటూరులో	210-00	170-00	180-00	
కడపలో	—	—	—	
14 కొబ్బరికాయలు వెయ్యింటిధరలు		పాతవి	కొత్తవి	
రాజమండ్రిలో		రు 275-00	215-00	
పాలకొల్లులో		270-00	205-00	
15 ప్రత్తి	గుంటూరులో రు 182-89	ఆదోనిలో రు —		

గిజెంగాపట్ల కాంగో పార్లమెంటు తీవ్రవైఖరి

ఆయన వెంటనే హాజరుకావాలని డిమాండ్

లియోపోల్డ్ విల్లీ, జనవరి 8

ప్రభుత్వపునోటీసు అందిన 48 గంటల్లోగా, పార్లమెంటులో హాజరయి, తనపైవచ్చిన అభియోగాలకు సంజాయిషీ చెప్పుకోవలసిందిగా, కేంద్ర ప్రభుత్వ ఉపప్రధానిఅయిన గిజెంగాను కోరుతూ కాంగో పార్లమెంటు ప్రతినిధులసభ నేడొక తీర్మానంచేసింది.

తీర్మానానికి అనుకూలంగా 66, వ్యతిరేకంగా పది, తటస్థంగా ఏడు వోట్లు పడ్డాయి

"ఆఫ్రికన్ సంఘీభావపార్టీ" ఉపాధ్యక్షుడయిన కమిటే ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ పార్టీ అధ్యక్షుడు గిజెంగా.

ఉపప్రధానిగా తన బాధ్యతలను స్వీకరించవలసిందని గత మూడు మాసాలుగా పంపుతున్న అర్జీలను నిరాకరిస్తూ, తన ఓరియంటేల్ రాష్ట్రంలో వేర్పాటు చర్యలు సాగిస్తున్నారని గిజెంగాపై ఆరోపణలు చేశారు.

ఓరియంటేల్ రాష్ట్ర ప్రతినిధులలో ఒకరయిన చార్లస్ చాడ్లా కూడా గిజెంగాను విమర్శిస్తూ ప్రసంగించారు.

ప్రభుత్వపు నోటీసు అందిన 48 గంటల్లోగా హాజరుకాకపోతే, అతనికిచ్చిన అధికారాన్ని తొలగించివేయాలని ఆయన అన్నారు. మంత్రివర్గసభ్యుడుగాని, పార్లమెంటు సభ్యుడుగాని, సార్వభౌమాధికారాలుగల పార్లమెంటు నిర్ణయాలను శిరసావహించకపోతే, అతను తిరుగుబాటుదారుని కిందే లెక్క అనీ, అటువంటి వారిని తమ విచ్ఛిన్నకర కార్యకలాపాలు సాగించడానికి వీలులేని స్థితిలో ఉంచాలనీకూడా ఆయన అన్నారు.

కేంద్రప్రభుత్వ ప్రధాని సిరిల్ అడోలా ప్రసంగిస్తూ, లియోపోల్డ్‌విల్లీ రావలసిందిగా ఇటీవల కూడా తాను గిజెంగాకు తెలిపాననీ, ఇప్పుడు గిజెంగా విషయంలో పార్లమెంటు సభ్యులు తీసుకుంటున్న చొరవలో తాను జోక్యం కల్పించుకో దలచలేదనీ అన్నారు

ఒకప్రతినిధి ప్రసంగిస్తూ, లుముంబా చాల గొప్పవ్యక్తి అయినప్పటికీ, ఆయన అనుచరులు, ఆయన పేరుచెప్పుకొని అక్రమ ప్రవర్తనకు పూనుకోకూడదన్నారు.

ఓరియంటేల్ రాష్ట్రప్రతినిధులలో కొందరు, గిజెంగా పార్లమెంటుకు తిరిగి రావాలనీ, పార్లమెంటు ఆయనను అభిశంసించాలనీ ప్రతిపాదించిన తీర్మానంపై ఈ చర్చ ప్రారంభమయింది.

అంతరంగిక వ్యవహారాల కమిటీ, ఈ ముసాయిదాలో అభిశంసనకు సంబంధించిన భాగాన్ని నిరాకరించింది. ఓరియంటేల్ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరిస్తుందో లేదో దర్యాప్తు చేసేందుకు ఒక ప్రత్యేక కమిషన్‌ని పంపాలన్న సూచనను కూడా ఈ సంఘం నిరాకరించింది.

గిజెంగా తిరిగి పార్లమెంటు సమావేశానికి హాజరు కావాలన్న భాగాన్ని మాత్రమే ఆమోదించి, పార్లమెంటు ఎదుట పెట్టింది.

షోంబే తరఫున కిరాయి సైనికుల సమీకరణ

లియోపోల్డ్‌విల్లీ, జనవరి 8

షోంబే తరఫున యుద్ధం చేయుటానికి కుదిరిన 85 మంది ఫ్రెంచిభాషమాట్లాడే కిరాయి సైనికులు ఈవేళ ఫ్రెంచి కాంగో రాజధాని బ్రజవిల్లీ వచ్చి, అక్కడ నుండి ఒక ప్రత్యేక విమానంలో రొడీషియాలోని ఎండోలా వెళ్ళారని, ఇక్కడి ఐరాస అధికారి ఒకరు తెలిపారు.

ఈ కిరాయి సైనికులు పారిస్ నుండి ఒక విమానంలో వచ్చారని తెలిపారు. ఆ విమానంలో ప్రయాణంచేసిన కొంతమంది ఐరాస సివిలియన్ ఉద్యోగులు వారితో మాట్లాడగా, షోంబే తరఫున యుద్ధం చేయుటానికి తమకు డబ్బు ఇచ్చారని వారు ఒప్పుకున్నారని కూడా తెలిపారు

ఈ విషయం తెలియగానే లియోపోల్డ్‌విల్లీలోని ఐరాస సైనికోద్యోగులు కొందరు, కాంగోనది అవతలి గట్టునఉన్న బ్రజవిల్లీకి వెళ్లి, ఆ కిరాయి సైనికులనుచూచి, ఇది నిజమే అని ధ్రువపరచుకొని వచ్చారు.

కటంగాలో ఐరాస సేనలపై షోంబే తరఫున పోరాడి, డబ్బు సంపాదించదలచుకున్నవారంతా దరఖాస్తులు పెట్టుకోవలసిందిగా ఫ్రాన్స్‌లోని మార్సెల్స్‌లో ఇటీవల ఒక పత్రికలో అడ్వర్టైజ్‌మెంటు పడిందని ఇక్కడి ఫ్రెంచి వర్గాలవారు తెలిపారు.

కాలికట్‌లో రెండోసారి కొద్ది మోతాదులో భూకంపం జనవరి 9 వ తేదీన వచ్చింది.

'హిందూ' పత్రిక హైద్రాబాద్ ప్రతినిధి మృతి

హైద్రాబాద్, జనవరి 8

హైద్రాబాద్‌లోని 'హిందూ'పత్రిక వ్యాపార ప్రతినిధి శ్రీ టి. వి. కృష్ణారావు నేడుదయం హృద్రోగంతో మరణించారు. ఆయన వయస్సు 50 సంవత్సరాలు.

చందాదారులుగాచేరి చదవండి!
సోవియట్ భూమి
ఇంగ్లీషు, తెలుగు, కన్నడం, ఒరియా, హిందీ, తమిళం, మరాఠీ, బెంగాలీ, మలయాళం, గుజరాతీ, అస్సామీ, పంజాబీ మరియు నేపాలీ భాషలలో ప్రచురించబడుచున్నది.
తగ్గింపుధరలు (1962 31 జనవరి వరకు మాత్రమే)

	1 సం॥	2 సం॥	3 సం॥
భారతీయ, నేపాలీ భాషలు	రు 4/-	రు 7/-	రు. 10/-
ఇంగ్లీషు	రు 5/	రు 9/-	రు 13/-

చందాదారులకు బహుమతులు
చందాదారులకు ఏడు పేజీల క్యాలెండర్. సోవియట్ అంతరిక్ష పరిశోధనల గురించిన గ్రంథం బహుమతులుగా లభించును. కోరికమీద రష్యన్ భాషలో పాఠములు లభ్యము కాగలవు
మీ చందాలను స్థానిక ఏజంట్లకుగాని లేక నేరుగా ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయపు సమాచారశాఖ, 23, బారాఖంబారోడ్ న్యూఢిల్లీ-1 కు గాని పంపించండి.

ప్రశస్తమైనవాటినే కొనండి! అందమైనవాటినే కొనండి!
"హైకో - ఫాబ్రిక్స్"
[తెలంగాణాలోని పేరుగాంచిన నిపుణులైన చేనేత పనివారిచే ఉత్పత్తిచేయబడిన మేలైన వస్త్రములు]
* అనేకములైన సుందర రంగులు * ఇంపైన నమూనాలలో
తక్కువ మరియు ఆదాయగు ధరలలో
ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు వరుసంతటనూ మరియు బొంబే, ఢిల్లీ, కలకత్తా మొదలగు మా అరపై విక్రయశాలలలో లభించును.
మా సిటీ ఎంపోరియం: నారాయణగూడ, సుల్తాన్‌బజార్, పత్తర్‌గట్టి, నాంపల్లి & సికింద్రాబాద్
మా ఇతర రాష్ట్ర డిపోలు: (1) 213-C న్యూచార్నీరోడ్, బొంబాయి-4
(2) G-34, కన్నాట్ సర్కస్, న్యూఢిల్లీ
(3) 124, గ్రేస్ట్రీట్, కలకత్తా-5
మా వస్త్ర గిడ్డంగులు (1) 2-4-49, మహాత్మాగాంధిరోడ్, సికింద్రాబాద్
(2) స్టేషన్‌రోడ్, వరంగల్
7 జనవరి నుంచి 14 జనవరి వరకు
ఒకరూపాయకు 10 న.పై.లు కమీషన్ యివ్వబడును.
ది హైద్రాబాద్ హేండ్‌లూమ్‌వీవర్సు సెంట్రల్‌కో-ఆపరేటివ్‌అసోసియేషన్ లి., నారాయణగూడ, హైద్రాబాద్ (ఆం ప్ర) వారిచే జారీ చేయబడినది

12 వ టి. బి. సీల్ల విక్రయోద్యమము
భారతదేశంలో క్షయవ్యాధి ఒక పెద్ద సమస్య. 50 లక్షలపైగా ప్రజలు యీ వ్యాధిని కలిగి యున్నారని తేల్చబడమైనది. ఇది అంటువ్యాధి. మరియు త్వరగా వదల్చలేనిదికూడా. ఇది సాంఘిక వ్యాధికూడా. ఈ సమస్యను అన్ని విధాలా ఎదుర్కొనేందుకు సంసిద్ధులమైయుండాలి. క్షయవ్యాధివ్యాపించకుండా అరికట్టుట, ఆవ్యాధి కలిగియున్నవారికి చికిత్స చేయుట, చికిత్సచేయబడుతూ వ్యాధి తగ్గుముఖం పట్టేవారిని యథాస్థితికి తీసుకురావటం మనముఖ్యకర్తవ్యమై యున్నది. సుఖజీవితం గడుపుటకు వ్యాధిని అరికట్టే వైద్య సాహిత్యం చదివి బి. సి. జి. టీకాలు వేయించుకోండి.
ఈ సమస్యను జయప్రదంగా జయించుటకు టి. బి. సీలు విక్రయోద్యమం చాల ఉపయోగ కారిగా ఉండును. ప్రజలు ఎక్కువ మొత్తంలో టి. బి. సీళ్ళుకొని వారి రాష్ట్ర టి. బి. అసోసియేషన్‌లకు సహాయపడండి.



ఒక టి. బి. సీలు 10 నయాపైసలు మాత్రమే
సీళ్ళు దొరకుచోటు:
ది ట్యూబర్ కులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బరకత్‌పురా, హైద్రాబాదు మరియు దాని ఇతరఏజెన్సీలలో
డిజైన్లు కావలెను:
పదమూడవ టి. బి. సీళ్ళ విక్రయోద్యమమునకు టి బి సీలునకుగాను క్లుప్తమైన, అందమైన డిజైన్లు కావలెను మంచి సీలు డిజైనుకు రు 500/- లు బహుమతి ఇవ్వబడును
వివరాలకు: సెక్రటరీ, ట్యూబర్ కులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 3, రెడ్‌క్రాస్‌రోడ్, న్యూఢిల్లీ-2
12 వ టి. బి. సీళ్ళ విక్రయోద్యమము
దిట్యూబర్ కులోసిస్‌అసోసియేషన్ ఆఫ్‌ఇండియా, న్యూఢిల్లీవారిచే ప్రచురితం
స్థలదాతలు: విశాలాంధ్ర

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కాట్రగడ్డ రాజగోపాలరావు ఏటుకూరు బలరామమూర్తి, విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్. ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర అచ్చు(ప్రింటర్స్), విజయవాడ 2